సాహితీ
నేటి సాహిత్యంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 192 పేజీలు: 12 వెల: 6.50

ప్రధాని ఎస్పీజిలో మహిళా అధికారి 5లో

కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

# వాట్సప్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు



సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

## 15 నుంచి అందుబాటులోకి..

నియోజకవర్గాల సమస్యలపై శాస్త్రీయ విశ్లేషణ జరగాలి

ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని వినియోగించాలి

ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చుని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన >>2



సోమవారం సచివాలయంలో సినిమా నిర్మాతలతో సమావేశమైన మంత్రి కందుల దుర్గేష్

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

ఈ యేడాది నంది అవార్డులు ఇస్తాం

నిర్మాతలతో భేటీలో మంత్రి దుర్గేష్ వెల్లడి

వచ్చే నెల సిఎంతో సమావేశం

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం వెలగపూడి సెక్రటేరియట్‌లోని రెండవ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్‌తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్‌ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్‌కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్‌ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్‌లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండోవారంలో సిఎం, డిప్యూటీ సిఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తర >>2




ఢిల్లీలో విపక్ష ఎంపీల భారీ ర్యాలీ

# రాహుల్ అరెస్టు

అఖిలేష్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు


ఇసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదని రాహుల్ ఆరోపణ

పార్లమెంటు వద్ద తీవ్ర ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బీహార్‌లోప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు చేపట్టిన పార్లమెంట్ టు ఇసి ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనితోప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేసారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలందరినీ ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. బీహార్‌లో ఓట్ల సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ఎంపిలు ఈర్యాలీచేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీజరిగిందంటూ ఎంపిలు నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ,ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ ఎంపి అఖిలేష్‌యాదవ్ సహా >>2

# మెగా డిఎస్సీ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీ ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి.ఈ ఫలికాలను అధికారిక మెగా డిఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు.అభ్యర్ధులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అభ్యర్ధులు తొలుత క్యాండిడేట్ లాగిన్‌లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్ టికేట్ నంబర్,పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే సర్వీసెస్ అని వస్తుంది. అక్కడ ఎపి డిఎస్సీ ఫలితాలను ఎంపిక చేసుకోవాలి. స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్ధులు రాసిన పేపర్లు.సాధించిన మార్కులు,టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి.అభ్యర్ధుల నుంచి వచ్చిన అభ్యంతరాలను లోతుగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా డిఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు డిఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు.అభ్యర్ధులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్ నంబరు ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చామన్నారు.ఈ అవకాశం రెండు రోజులు అంటే ఆగస్టు 13 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరించారు. >>2



# జిల్లాలు 32కు పెంపు!

అమరావతి పేరుతో కొత్త జిల్లా

కొన్ని జిల్లాల పరిధులు మారే అవకాశం

అద్దంకి, కందుకూరు మళ్లీ ప్రకాశంలోకి?

ప్రజలనుంచి సూచనలకు ఆహ్వానం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజావసరాలకు అనుగుణంగా జిల్లాల సరిహద్దుల మార్పుకు సంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కొన్ని జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేస్తుండగా, అవి స్వరూపం మార్చుకోనున్నాయి జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం ఉంది.. కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు.. గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశం జిల్లాలోకి మారనున్నట్లు సమాచారం. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు అవకాశం ఉండగా, అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం.. పాలనా సౌలభ్యం సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఉన్న జిల్లాల నుంచి కొత్త జిల్లాలోకి పలు నియోజక వర్గాలు మారనున్నాయి. త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమై.. తాజా పరిస్థితులకు అనుగుణంగా కొత్త జిల్లాలు.. సరిహద్దు మార్పులపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రతిపాదిత

**జిల్లాలు ఏర్పడితే వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు**

పలాసజిల్లాలో ఇచ్ఛాపురం,పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు వస్తాయి శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం. మన్యం పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి.. విశాఖపట్నం జిల్లాలో భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి. అల్లూరి సీతారామరాజు అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని.కాకినాడజిల్లాలో కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం జిల్లాలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట. పశ్చిమ గోదావరి నరసాపురం జిల్లాలో తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం.ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం. కృష్ణా మచిలీపట్నం జిల్లాలో కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు.. ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలో విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం. అమరావతి జిల్లాలో పెదకూర >>2

విశాఖలో ఘోరం

# ప్లాట్‌ఫాంపైకి దూసుకెళ్లిన బస్సు

మహిళ మృతి

**విశాఖ క్రైమ్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఘోర ప్రమాదం జరిగింది. ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి బస్సు అదుపుతప్పి దూసుకెళ్లింది. ప్లాట్‌ఫామ్ మీదకు దూసుకెళ్లిన బస్సు.. అక్కడ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎస్. కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) చనిపోయింది. మరొకరికి గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే బ్రేకులు ఫెయిల్ కావటం >>2

పోక్సో కేసులో

# నిందితునికి యావజ్జీవం

రూ. 10వేల జరిమానా విధించిన కోర్టు

సాక్ష్యాలు తారుమారు చేయడానికి ప్రయత్నించినందుకు మరో ఐదేళ్లు శిక్ష

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ 8ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10000ల జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు >>2

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి



సోమవారం విజయవాడలో పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్

జాతీయ పతాక రూపకర్త తెలుగువారు కావడం గర్వకారణం

భారత్‌ది డెడ్ ఎకానమీకాదు, గుడ్ ఎకానమీ


ప్రతి ఇల్లు, ఆఫీసుపై జాతీయ జెండా ఎగరాలి

'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాత్రి నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానన్నారు. కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా అని అన్నారు.

**పింగళి తెలుగువారు కావడం గర్వంగా ఉంది..**

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రంకాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే >>2



భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి దృశ్యం

# మరో 3 రోజులు భారీ వర్షసూచన

పిడుగులు పడే ప్రమాదం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కోస్తాంధ్రపై ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం, బుధవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలుపడే అవకాశం >>2

జడ్పీటీసి ఉప ఎన్నికలకు

# పోలింగ్ నేడే

పులివెందుల, ఒంటిమిట్టలో హోరాహోరీ, 14న కౌంటింగ్

**కడప, ఆగస్టు 11, ప్రభాతవార్త బ్యూరో:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలకు నేడు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా జరిగేందుకు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉప ఎన్నికలకు తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పులివెందుల జడ్పిటిసి స్థానానికి టిడిపి తరఫున మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి సతీమణి లతారెడ్డి పోటీచేయనుండగా, వైసిపి తరఫున తుమ్మకూరు హేమంత్‌రెడ్డిలు బరిలో దిగారు. మొత్తం 11మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఒంటిమిట్ట స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి, వైఎస్సార్సీ తరఫున మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలు పోటీపడుతున్నారు. పులివెందులలో 10500 ఓటర్లు ఉండగా, ఒంటిమిట్టలో 24600 ఓట్లు ఉన్నాయి. పోలింగ్ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. పోలింగ్‌కు బ్యాలెట్ పేపరు వినియోగిస్తున్నారు. ఈ నెల 14న కౌంటింగ్ జరగనుంది. సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో అందరి దృష్టి పులివెందులపైనే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలు డబ్బులు ఖర్చు చేస్తున్నాయి. పులివెందులలో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. ఎలాగైనా ఈఎన్నికల్లో గెలిచి పట్టు నిలుపుకోవాలని వైఎస్సార్సీ ప్రయత్నిస్తుండగా, ఏలాగైనా విజయం సాధించి తెలుగుదేశం జెండా ఎగురవేయాలని అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. తమ అభ్యర్థులను గెలుపించుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారంచేశారు. రాజంపేట పార్లమెంటు సభ్యులు ఒంటిమిట్టలో కూడా ఇరుపార్టీల అభ్యర్థులమధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా ఉంది. రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీ పార్టీలకు పెట్టని కోటలా ఉన్న ఒంటిమిట్ట కోటను బద్దలుకొట్టాలని మంత్రి ప్రయత్నిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడే మకాం పెట్టి రాత్రింబవల్లు ప్రచారం చేశారు. పార్టీలో నేతల మధ్య నెలకొన్న విబేధాలను పరిష్కరించి నేతలందరిని ఒకేతాటిపైకి తీసుకొచ్చారు. దీంతో ఆ పార్టీకి విజయావకాశాలు మెరుగుపడ్డాయని చెప్పుకోవచ్చు. మండిపల్లి మంత్రదండం ఫలిస్తే ఆశించిన ఫలితం అధికార పార్టీకి లభిస్తుంది. జడ్పిటిసి ఉప పోరులో ఏ పార్టీది పై చేయి అవుతుందో వేచి చూడాలి.



ఎంపిల కోసం న్యూఢిల్లీలో కొత్తగా నిర్మించిన కార్వర్టర్ వద్ద శ్రమ జీవులతో మాట్లాడుతున్న ప్రధాని మోడి

# భారీ వర్షసూచన

>> ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం .. బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.



సోమవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమి నేతలు నిరసన ప్రదర్శనలు జరిపిన దృశ్యం

# జిల్లాలు 32కు పెంపు!

>> పాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ. గుంటూరు జిల్లాలో గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు. బాపట్ల జిల్లాలో బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు. పల్నాడు నరసరావుపేట జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ. మార్కాపురం జిల్లాలో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి. ఒంగోలు జిల్లాలో ఒంగోలు, అద్దంకి, సంతనూతల పాడు, కొండెపి, కందుకూరు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావాలి, కోవూరు, ఉదయగిరి. గూడూరు జిల్లాలో గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట. శ్రీ బాలాజీ తిరుపతి జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం. మదనపల్లి జిల్లాలో మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి. శ్రీసత్యసాయి హిందూ పురం జిల్లాలో హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర. అనంతపురం జిల్లాలో అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపర్తి. ఆదోని జిల్లాలో ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం. కర్నూలు జిల్లాలో కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు నంద్యాల జిల్లాలో నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం.. వైఎస్సార్ కడప జిల్లాలో కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల. అన్నమయ్య రాజంపేట జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాలుంటాయి.

**జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈనెల 13వ తేదీన జిఒఎం భేటి**

జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశం వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమోతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లాల పున:వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు. దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగా జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరు గురితో మంత్రుల బృందాన్ని(జీవోఎం) ఏర్పాటు చేసింది.

# 700 ప్రభుత్వ సేవలు

>> వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సిసి కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాన్ల వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సిఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. దీనిపైన సిఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

**డేటా లేక్‌తో సత్ఫలితాలు**

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈక్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, డిప్యూటీ సిఇఒ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని కలిసిన
# టిడిపి కేంద్రమంత్రులు, ఎంపీలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు సమావేశాలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పిఎం ఛాంబర్‌కు వెళ్లి ప్రధాని మోడీని కలిశారు. ఈ సందర్భంగా మోడీ విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమానికి హాజరవడంతో అది విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగించాలని, మరింత సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే ఆక్వా, మత్స ఉత్పత్తులు, మిర్చి, ఇతర ఆహార ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టి సారించామని చెప్పారు. పలు మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజక వర్గంలో ఎలా విజయవంతం చేశారో తెలియచేసే పుస్తకాలను టిడిపి ఎంపీ లావు కృష్ణదేవయాలు ప్రధానికి అందించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విజయనగరం ఎంపీ అప్పలనాయుడని ప్రధాని మోడీకి పరిచయం చేశారు. అప్పలనాయుడు కొత్తకొత్త విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోడీ కితాబిచ్చారు.

# మువ్వన్నెల జెండా ఓ స్ఫూర్తి

>> మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీగుళ్లకు గుండెచూపించిన టంగుటూరి, గొట్టి పాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతులచ్చన్న, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపైపుట్టడం మన అదృష్టం అన్నారు.

**భారత్‌ది గుడ్ ఎకానమీ..**

ప్రధాని మోడీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోడీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపి నంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనది గుడ్ ఎకానమీ అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బాధ్యత కల్గిన మనం భావితరాలకు తెలిసేలా మూడు రంగుల జెండాను ప్రాముఖ్యతను మన పిల్లలకు తెలియజేసేలా అందించాలన్నారు. 140 కోట్ల ప్రజల ఆత్మ గౌరం మువ్వన్నెల జెండా రూప శిల్పి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

ఏపి సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటినికి పురిటిగడ్డ మన విజయవాడ అని అన్నారు. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి మన సత్తాను తెలియజేశామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పోరాటాల ఫలితమే భారత దేశ స్వాతంత్రం అని అన్నారు.. తరతరాల పోరాటాల ఫలితమే ఆగస్టు 15న మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరువేస్తున్నామన్నారు. త్యాగధనుల కలలను సాకారం చేసే దిశగా భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్యానికి చేరువ అవుతున్న వేళ వికసిత్ భారత్ లక్ష్యానికి చేరువ కావాలని అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 సాకారం కావాలన్నారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ద్వారా రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పరాయి పాలనలో మగ్గుతున్న దేశ స్వాతంత్ర్య కోసం ప్రయత్నించిన ఎంతో మంది మహానుభావులను గౌరవించే బృహత్తర కార్యక్రమం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అన్నారు. భారత దేశంలో జాతీయ భావాన్ని మన గుండెల్లో నెలకొల్పేలా చేసింది మన మువ్వన్నెల జెండా అని కొనియాడారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన గద్దె సత్యన్నారాయణ సతీమణి గద్దె సుశీల, రామపిళ్ల నరసాయమ్మ కుమార్డు జయప్రకాష్, సదరుబోయిన నాగరాజు సతీమణి మంగాదేవి లను ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, మెమొంటో అందించారు.

మువ్వన్నెల జెండా కథ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి కి భాషా సాంస్కృతిక శాఖ సిఇఒ వేగుళ్ల మల్లిఖార్జునరావు గీసిన జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య చిత్ర పటాన్ని ముఖ్యమంత్రి కి బహుకరించారు..కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, తదితరలు పాల్గొన్నారు.

# ఫలితాలు విడుదల

>> ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువు తీరినతర్వాత.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నియామకానికి మెగా డిఎస్సీ నిర్వహించింది. ఈపరీక్షకోసం మొత్తం 3,36, 307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2వ తేదీ వరకు.. అంటే 23రోజుల పాటు ఈ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, ఒడిశాల్లో సైతం ఈ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**రెండు రోజుల వరకే గడువు..**

ఇక ఈ ఫలితాలు విడుదల చేసిన అనంతరం మెగా డిఎస్సీ పరీక్ష కన్వీనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొంద వచ్చని సూచించారు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్ సైట్‌లో హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోనే అవకాశమిచ్చామన్నారు. ఈ అవకాశం ఆగస్ట్ 13వతేదీ వరకు అందు బాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# దూసుకెళ్లిన బస్సు

>> తోనే ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ప్లాట్ ఫామ్ మీదకు దూసుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఈఘటనపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. బ్రేక్ ఫెయిల్ వలనే ప్రమాదం జరిగిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు. ఎస్.కోటకు చెందిన గేదెల ముత్యాలమ్మ (45) మనవడి బారసాలకోసం కూతురు ఇంటికి వచ్చింది. ఫంక్షన్ అయిపోవడంతో తిరిగి ఎస్.కోట వెళ్లడానికి ద్వారక ఆర్టీసి కాంప్లెక్స్‌లోని 25వ నెంబర్ ప్లాట్‌ఫారంవద్ద బస్ కోసం వేచి ఉండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై విశాఖనుండి శ్రీకా కుళం వెళ్తున్న శ్రీకాకుళం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు దూసుకొచ్చింది. ఈ సంఘటనలో ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారంఅందుకున్న స్థానిక పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

## వారం - వర్జ్యం

12-08-2025, మంగళవారం (సంకట చతుర్థి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ ఉ.8.41
పూర్వాభాద్ర ఉ.11.52
వర్జ్యం : సా.5.11 - 7.06
దు.ఉ.8.25-9.16, రా.11.41-12.32
శుభసమయం:ఉ.6.30-7.15, సా.6.45-7.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** :ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం** : నూతన వ్యాపారాలు పురోభివృద్ధి ఉంటాయి. పరిశ్రమలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మిథునం:** ఆప్తుల సలహాలతో నూతన కార్యక్రమాలను చేపడతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య** : సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ప్రయాణాలు.

**తుల** : ఉద్యోగాలలో ఆకస్మికమైన మార్పులు చోటుచేసుకుంటాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం లభిస్తుంది.

**మకరం:** అరుదైన అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వాటిని సద్విని యోగం చేసుకొంటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

**మీనం** : దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో కొత్త ఫిల్మ్ పాలసీ

>> ఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో సిఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# ఆకట్టుకున్న రేగుళ్ల మల్లిఖార్జునరావు చిత్రం
## జెండా పట్టిన వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర సంగ్రామం



పింగళి వెంకయ్య నేపథ్యంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రీకరించి రేగుళ్ళ చిత్రం

**విజయవాడ, ఆగస్టు11, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్రకారుడు సామాజిక స్పృహ, చారిత్రక అవగాహన కలిగి ఉంటే చారిత్రక నేపథ్యాన్ని సజీవంగా ప్రదర్శిస్తారు, జాతీయోద్యమంలో మువ్వెన్నల జెండా మహోజ్వల దేశభక్తి జ్వాలను రగిలించింది. ఆపతాక నిర్మాత పింగళి వెంకయ్య గత శతాబ్దంలో త్రివర్ణపతాకం చేపట్టి వందేమాతరం అంటూ మహాత్ముని బాటలో వేసిన మూకుమ్మడిగా వేసిన అడుగులు బ్రిటిష్ వారి సామ్రాజ్యాన్ని బీటలు చేసాయి. ఈ పోరును అంతటిని తన చిత్రంలో రూపొందించారు.

ప్రఖ్యాత చిత్రకారులు ఎపి భాషా సంస్కృతి, సృజనాత్మశాఖ కీలక బాధ్యులు రేగుళ్ల మల్లిఖార్జునరావు. ఆయన మన జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యచేత పతాకం పట్టించి, నేపథ్యంగా నాటి సంగ్రామాన్ని ఎంతో ఆలోచింపచేసే రీతిలోచిత్రీకరించారు. ఈ చిత్రాన్ని ఆయన సోమవారం మహా ఘర్‌తిరంగ్ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుకు అందజేసారు.

## వీరయ్య చౌదరి హత్య కేసు..
# ప్రధాన నిందితునికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంగోలులో టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసు నిందితునికి ముందస్తు బెయిలు మంజూరు చేసేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రధాన నిందితుడు సురేష్‌బాబు దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఈ కేసులో ఇప్పటికే 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సురేష్‌బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు వెల్లడించారు. ఈనేపథ్యంలో ముందస్తు బెయిలుకు అతడికి అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. కేసులో డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ సహా తగినన్న ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని పిటీషనర్ తరపు న్యాయవాది చెప్పగా...కింది కోర్టులో తెచ్చుకోవాలని ధర్మాసనం సూచించింది.

# రాహుల్ అరెస్టు

>> సుమారు 300 మంది లోక్‌సభ రాజ్యసభ విపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ఎలాటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మొహరించారు. ఈ రహదారిని బ్లాక్‌చేసి బారికేడ్లుపెట్టారు. దీనితోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేష్‌యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఎంపిలుఅక్కడే బైఠాయించి నిరసనలు తెలిపారు. దీనితో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడినుంచి తరలించారు. బీహార్ సమగ్రసవరణ బీహార్‌సర్ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్ ఈసీకి లేఖరాసారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం విపక్షాలతో భేటీకి అంగీకరించింది. అయితే 30 మంది విపక్ష ఎంపిలు మాత్రమే సమావేశానికి రావాలని చెపుతూ సోమవారం మధ్యాహ్నం అపాయింట్‌మెంట్ ఇచ్చింది. దీనితోనే విపక్ష ఎంపిలందరూ ఎన్నికల సంఘానికి ర్యాలీ తీయడంతో అనుమతులు లేవని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# నిందితునికి యావజ్జీవం

>> జైలు శిక్ష రూ.10,000ల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చినబాబు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఎస్పీ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నంబర్: 172/2024 అండర్ సెక్షన్ 103,238,65 (2) 66 బిఎన్ఎస్ యాక్ట్ క్రింద, సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 యాక్ట్ ఆఫ్ హిందూపురం రూరల్ పిఎస్ వైట్ సెక్షన్ నెంబర్ 92/2024 గల ఈకేసులో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి డిఎస్పీ ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సిఐ ఆంజనేయులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు, నిందితుడి గంగాధర్ కి సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష, 10,000 జరిమానాతో పాటు సాక్ష్యాన్నితారుమారు చేసే ప్రయత్నం చేసినందుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీలు కంజక్షన్, కెవి మహేష్, సి ఐ శ్రీనివాసులు, అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఎపిపి ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీ నారాయణ , కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు లిఐసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేరస్తుడికి శిక్షపడేందుకు ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో నేరస్తుడికి సోమవారం యావజ్జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని ప్రశంసించారు.

# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

- పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట వేస్తున్నాం
- కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాం
- ఇఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి: మంత్రి సుభాష్

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి** :కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కోనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు.ఫ్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మా ప్రమాదాలు చోటు చేసు కున్నాయని, వాటి నివా రణకు పలు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ది రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ఫ్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.

ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూఅనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.

ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్నషిప్‌కు అవకాశం కల్పిస్తామన్నారు.

## వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలకాదేశాలు జారీ చేసారు.అవగాహనా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తేవాలన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో ర్యాంగింగ్ అంశంపై జరిగిన సమావేశంలో ర్యాంగింగ్ అంశంపై మంత్రి అధికారులతో పలు అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేసారు.వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావాలన్నారు.. కొత్తగా జాయినైన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకు రావాలన్నారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలన్నారు.విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు,సహచరులతో అమానుషంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకు నేందుకు వెనుకాడమన్నారు.ాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహించాలి.



## ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయానికి ఇతర ఎంపీలతో కలిసి ఎంపీ వేమిరెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని ప్రధాని నరేంద్ర మోడీ ఆప్యాయంగా పలకరించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ సైనిక పరాక్రమాలను ప్రదర్శించారని ప్రధానమంత్రిని కొనియాడారు. నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం మరింత పురోగమిస్తుందని ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మృతి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి (93) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. శ్రీకాళహస్తినియోజకవర్గంలో అలుపెరగని రాజకీయ నాయకుడుగా ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన చివరి దశలో వైకాపా మద్దతుదారుడుగా నిలిచారు. 1970 నుంచి న్యాయ వృత్తిలో రాణించిన ఆయన 1976-77లో జనతా పార్టీలో చేరటంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.ఐదు సార్లు శాసనసభ్యుడుగా పోటీ చేసిన ఆయన 1988లో ఉప ఎన్నికల్లో సుమారు 4500 ఓట్లతో గెలిచారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డారు. తాను,తనను నమ్ముకున్న వారికి న్యాయం చేయటంలో రెండవ అభిప్రాయం లేకుండా పని చేసే ఆయన కాంగ్రెస్ పార్టీలో రాణించారు. 1988 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి తరఫున సాక్షాత్తు ఎన్‌టిరామారావు మూడు రోజుల పాటు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో ప్రచారం చేసినా ప్రయోజనం లేక పోయింది. 2019 తరువాత ఆయన వైకాపా పార్టీకి మద్దతుదారుడుగా నిలిచారు.

## అదుపు తప్పి బోల్తాకొట్టిన కారు.. ఒకరి మృతి

### - పలువురికి గాయాలు

**దగదరి (నెల్లూరు), ఆగస్టు 11, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన సున్నబట్టి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు.. బెంగుళూరులోని యలహంక నందు నివాసముంటున్న పినపాటి రత్నరాజు(83) తన కుటుంబ సభ్యులతో కలిసి బెంగుళూరు నుంచి తెనాలికి కారులో వెళ్తా ఉండగా సోమవారం ఉదయం సుమారు 6.30గంటల ప్రాంతంలో నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలోని జాతీయ రహదారి 16పై నెల్లూరు నుంచి కావలికి వెళ్తు రోడ్డు నందు సున్నబట్టికి సుమారు 2 కిలోమీటర్ల ముందు రత్నరాజు ప్రయాణిస్తున్న కారుని నడుపుతున్న రత్నరాజు అల్లుడు వంశీ సదరు కారుని అతి వేగంగా అజాగ్రత్తగా నడపటం వలన కారు అదుపు తప్పి

రోడ్డు పక్కన తిరగబడగా.. అందులో ప్రయాణిస్తున్న రత్నరాజు అక్కడికక్కడే మృతి చెందగా రత్నరాజు భార్య విజయకుమారికి ఎడమ చెయ్యికి గాయం అయింది.

# శ్రీవారి దర్శనంలో 'శ్రీవాణి'కి డిమాండ్



అదనంగా మరో 400 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీకి యోచన!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు ...30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో ప్రవేశం...20వేల మంది వరకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు...మరో 25వేల వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు....మరో ఐదారువేల వరకు ఆర్జితసేవలటిక్కెట్ కలిగిన భక్తులు, విఐపి బ్రేక్ దర్శనాలు ఇలా పలు రకాలుగా తిరుమలకు వస్తున్నారు. అయినా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో బంగారువాకిలిలో కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉన్న "శ్రీవాణి బ్రేక్"(10,500 రూపాయలు టిక్కెట్)దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ భక్తుల నుండి కనిపిస్తోంది. రోజువారీగా ఆన్‌లైన్‌లో మూడునెలల ముందే వెయ్యిటిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. అదేగాక ఆఫ్‌లైన్‌లో తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలో ప్రత్యేక కౌంటర్‌లో 800 టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు ఉదయం వేళ జారీఅవుతున్నాయి. తిరుమలలో ఉదయం 10గంటలకు జారీచేసే ఈ టిక్కెట్ల కోసం ఉదయం 6గంటలనుండే భక్తులు బారులుతీరి నిలబడుతున్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరీ ప్రమేయం అవసరం లేకుండా నేరుగా క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందు అన్న విధంగా టిక్కెట్లు జారీ చేస్తారు. 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం వెయ్యిమంది సుమారు 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 400 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేసేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఇలా వెయ్యిమంది భక్తులు దర్శనానికి సుమారుగా రెండుగంటల సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శనం లిస్ట్ -1 ఆలయంలోపల స్వామివారి దగ్గరగా వెళ్ళి మరీ వివిఐపిల్లా ఆశీస్సులందుకునే భాగ్యం కలుగుతుంది. దీనికోసం సామాన్యభక్తులు ,ధనవంతులు భక్తులు శ్రీవాణిదర్శనాలకు సుముఖత చూపుతున్నారు. కలియుగప్రత్యక్ష దైవం వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని ఆలయంలోపల మరింత దగ్గరగా దర్శనం చేసుకునే సదుపాయం ఉన్న శ్రీవాణి దర్శనాల టిక్కెట్ కోసం భక్తులు భారీగా డిమాండ్ ఉంది. దీంతో టిక్కెట్లు జారీని మరింత సౌలభ్యం చేయడానికి వీలుగా భక్తులకు ముందుగానే టోకెన్ విధానం అమలుచేస్తున్నారు. ఉదయం 7గంటలకు క్యూలైన్‌లో నిలబడిన భక్తులకు టోకెన్ అందులో భక్తుని పేరు, వరుస సంఖ్య, చరవాణి నంబర్ వేస్తున్నారు. ఈ టోకెన్లు తీసుకున్న భక్తులు మధ్యాహ్నం 1గంట లోపు కౌంటర్‌వద్దకు చేరుకుని టిక్కెట్ పొందవచ్చు. దీనివల్ల ఎన్ని టిక్కెట్లు జారీ అయ్యాయి,ఎన్ని ఉన్నాయి అనే సమాచారం ముందుగానే భక్తులు తెలుసుకునే వీలుకలిగింది. ఉదయం నుండి గంటల తరబడి క్యూలో నిలబడే అవకాశం ఉండదు. ఈ క్యూలైన్ నిర్వహణ, టిక్కెట్ల జారీ విషయాన్ని స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. టోకెన్ జారీ వల్ల ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన టిక్కెట్లు అందుకునే వెసలుబాటు కలిగింది. ఇంకా రానున్న రోజుల్లో ఈ శ్రీవాణి దర్శనాల భక్తులకు వారివారి చరవాణిలకు (మొబైల్‌నంబర్లకు)టిక్కెట్ మెసేజ్ పంపితే టిక్కెట్లు పొందే సులభవిధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకల్పిస్తున్నారు.

## రొయ్యల సాగుకు సాంకేతిక రుణ సౌకర్యం

### - నాబార్డ్, ఎపిజిబి, ఆక్వా ఎక్ఛేంజ్ ఒప్పందం


నాబార్డ్ ఏపీజీబీ ఆక్వా ఎక్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన కార్యక్రమంలో రూ.1.25కోట్లు రుణ మంజూరు పత్రాలను రొయ్యి సాగుదారులకు అందిస్తున్న దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్.,రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్).ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్‌ప్రాంతీయ కార్యాలయచీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅలాగే ఆక్వా ఎక్స్ఛేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజుపాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన ఆక్వాకల్చర్ ఫైనాన్సింగ్ నమూనాగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూ.1.25 కోట్లు విలువైన రుణ మంజూరు పత్రాలను ఐదుగురు రొయ్యల సాగుదారులకు అందజేయగా, ఐఓటీ పరికరాలను కూడా పంపిణీ చేశారు గ్రామీణాభివృద్ధికి తన అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తూ, నాబార్డ్ ఎలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, పోలవరం మండలాల 10 గ్రామాల్లో గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు కోసం 346.27 లక్షల గ్రాంట్ మంజూరు చేసింది.

## పులివెందుల ఎన్నికల్లో జోక్యానికి హైకోర్టు తిరస్కృతి

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు,

బ్యాలెట్ పేపర్లుతోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.20లక్షలు విరాళం




**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ఎన్‌విఎల్ నరసింహరాజు దాత ఎస్వీ అన్నప్రసాదంకు 10లక్షలు,ఎస్వీ ప్రాణదానట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళం ఇచ్చాడు. 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను సోమవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు.

## 16న కృష్ణాష్టమి - 17న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిధిన ఈ పర్వదినం జరుగుతుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో కృష్ణాష్టమిని అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఈనెల 16వతేదీ శనివారం ఉదయం కృష్ణాష్టమి ఆస్థానం జరుగుతుంది. బంగారువాకిలిలోని ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు కృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం జరిపిస్తారు,. ఆ తరువాత 17వతేదీ ఆదివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయ మర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేస్తారు. ప్రసాద నివేదిన జరుగుతుంది. స్థానిక యువకులు ఉట్టి కొట్టడం పరిపాటి. తిరుమల స్థానికులు అన్నదానం చేస్తారు.

ఆ తరువాత శ్రీదేవి భూదేవి సమేతుడై మలయప్పస్వామి ఆలయం ముందుకు వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన ఉట్లోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఉట్లను యువత ఉత్సా హంగా కొట్టడాన్ని స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారు. ఈ సందర్భంగా 17వతేదీ ఆలయంలో జరిగే పలు సేవలు రద్దయ్యాయి.

## జోరువానలతో మాల్వాడిగుండం జలాశయం పరవశం



**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడనం ప్రభావంతో గత ఐదురోజులుగా తిరుమల,తిరుపతిలో కురుస్తున్న బలమైన వర్షాలకు తిరుమల కొండల్లోంచి జల పాతాల హోయలు ప్రవాహం మారాయి. శేషాచలంఅడవిలోని సప్తగిరులపైనుండి ఎన్నో రకాల ఔషధమూలికలతో కూడిన వాననీరు కొండపై నుండి అవ్వాచారికోన, మాల్వాడి గుండం,కపిలతీర్థం జలాశయం దుముకుతున్నాయి. సోమవారం ఉదయం నుండి జలపాతాలు ప్రవహిస్తున్నాయి. ఈ తెల్లటిపాలనీటిపొంగు భక్తులను పరవశుల్ని చేస్తున్నాయి. తిరుమల నుండి దిగే మొదటిఘాట్‌లో చివరమలుపు దాటాక మల్వాడిగుండం ప్రవాహం వస్తోంది. దీన్ని చూడటానికి భక్తులు ఆసక్తిచూపుతున్నారు. అంతేగాక కొందరు వాహనదారులు సెల్ఫీలుతీసుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అక్కడ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా భద్రత సిబ్బంది ఉన్నారు.

## వైసిపి రవీంధ్రనాథ్‌రెడ్డి పై కేసు నమోదు

**తిరుమల,ఆగస్ట్ 11ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం తిరుమలలో రాజకీయవ్యాఖ్యలు చేయ రాదని నిషేధం ఉన్నా, నిబంధనలు ఉల్లం ఘించి రాజకీయవ్యాఖ్యలు చేసిన మాజీ సిఎం వైఎస్ జగన్ మేనమామ కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు రవీంధ్రనాథ్‌రెడ్డిపై టిటిడి విజిలెన్స్ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆలయం ముందు ఆదివారం ఉదయం ఆయన కూటమి ప్రభుత్వంపై రాజకీయంగా విమర్శలు చేయడం దుమారం రేపింది. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుపై తిరుమల పోలీసులు న్యాయాధికారుల అభిప్రాయం మేరకు కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది.

## పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం

### - మామిడి రైతుకు ప్రత్యామ్నాయ వెసులుబాటు - రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. చిత్తూరు పర్యటన నిమిత్తం వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ సోమవారం చిత్తూరు చాయ్ పే చర్చ, తిరంగా ర్యాలీ, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సాగు, తాగు నీటితో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. అలాగే హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు పూర్తి అయితే జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల ఆయుకట్టుకు సాగు నీరు అందుతుందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయలసీమలో నీటి సమస్యలను పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. 118 బచావత్ ట్రిబ్యూనల్, కృష్ణా బేసిన్ స్థిరీకరణ చేస్తే రాష్ట్రానికి అదనంగా 120 టిఎంసిల నీరు రావాల్సి వుంటుందన్నారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఇక్కడికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాల్సి వుంటుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువైన వాతావరణంను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయ్యిందని, దీనికి తోటు రాయలసీమ జిల్లాల్లో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అవసరమైన నీటిని తీసుకురావడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఈ మామిడి సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి పల్ప్ ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో ఆంక్షలు నెలకొనడంతో దేశం నుండి మామిడి పల్ప్ విదేశాలకు తరలించడానికి వీలు లేకపోవడంతో మామిడి రైతులు ఈ సీజన్‌లో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారన్నారు. భవిష్యత్తులో మామిడి రైతులు నష్టపోకుండా భారతీయ జనతా పార్టీ పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తోందన్నారు. మామిడి రైతులు మామిడిని వారే ప్రాసెసింగ్ చేసుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తోందన్నారు. అలాగే మామిడి రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు వారికి పంట గిట్టుబాటు ధర అధికంగా వుండేలా తాము ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే దేశంలోనే చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరుగా నిలిచిందని, పాలకు సరైన రేటు కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసు కుంటుం దన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జిల్లా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

NIT No. 18/MAU61-USI0HB(OTH)/321/2025-CETT Dt : 11.08.2025

E PROCUREMENT TENDER NOTICE

NAME OF WORK: "Providing of Housekeeping, Sanitation, Pest Control Services, Technical Services and for supply of house keeping material for sanitation etc., for the building of AP High Court i.e., High Court Main Building, Annexe building, Six Temporary Court Halls Building, High Court Digitization Center building & External area at Nelapadu for a period of One year" - Estimate Cost Rs.360.00 Lakhs. The bid can be downloaded on AP e-procurement portal from 14.08.2025 to 29.08.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 29.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.08.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

E PROCUREMENT SHORT TENDER NOTICE

NIT No.71/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS Dt. 08.08.2025

NAME OF WORK: APCRDA-"RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL for the period of 2 years". The bid can be downloaded on AP e-procurement portal from 12.08.2025 to 20.08.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 20.08.2025 up to 15.00 Hrs, Technical bid opening 20.08.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- Commissioner, APCRDA, Vijayawada


## మచిలీపట్టణం సాహితీ మిత్రుల సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీలలో విజేత డి నాగజ్యోతి శేఖం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** డా. వి.వి. శోభ స్మారక రాష్ట్ర స్థాయి కవితల పోటీ ఫలితాలును మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, ప్రోగ్రామ్ కమిటీ ఛైర్మన్ వారణాసి సూర్యకుమారి, భావ తరంగిణి భవిష్య సోమవారం మచిలీపట్నంలో విడుదల చేశారు. ప్రపంచ శాంతి గురించి లేదా దేశభక్తి గురించి "మచిలీపట్నం సాహితీ మిత్రులు" సంస్థ కవితల పోటీ రాష్ట్రవ్యాప్త ఆన్లైన్ పోటీలను నిర్వహించింది. పోటీకి మొత్తం 64 మంది కవులు వచన కవితలు, పద్యాలు, గేయాలు, మినీ కవితలు పంపారు. ఈ పోటీలలో విజేతలుగా శ్రీమతి డి నాగజ్యోతి శేఖర్ "శిథిల స్వప్నాలు" (వచన కవిత) కాకినాడ... ప్రథమ బహుమతి. రూ.2500 డా. సూర్యదేవర రవికుమార్ "ప్రపంచ శాంతి" (పద్యాలు) గుంటూరుకు ద్వితీయ బహుమతి. రూ. 1500 ఎన్ లహరి (వచన కవిత) "శాంతి సౌరభం" హైదరాబాద్‌కు తృతీయ బహుమతిగా రూ. 1000 కోరాడ అప్పలరాజు (వచన కవిత) "అమరత్వం" అనకాపల్లికి ప్రత్యేక బహుమతి. 500 రూ.గండికోట సుధీర్ కుమార్ (వచన కవిత) "ఆనందాల విరి" నెల్లూరుకు ప్రత్యేక బహుమతి.

వార్త

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

- ఐ.జాన్సన్

# 'సర్' కొత్త సవాళ్లు!

దేశంలో 'ఓట్ల చోరీ' జరుగుతోందన్న సరికొత్త ఆరోపణలతో 'కాంగ్రెస్' పార్టీ ఎన్నికల సంఘంతో ఓ చిన్న సైజు యుద్ధమే ప్రకటించింది. బీహార్ ప్రత్యేక ఓటర్ల రివిజన్ కార్యక్రమం మొదలెట్టక ముందు, తర్వాత జరుగుతున్న తతంగాన్ని విపక్షాలు ఏ విధంగానూ అంగీకరించలేకపోతున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ల దొంగతనం' విషయమై తీవ్ర ఆరోపణలకు కొనసాగింపుగా ఇప్పుడు 'ఓటు చోరీ' వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఓటర్ల డిజిటల్ జాబితాలు బయటపెట్టాలని డిమాండ్ చేసిన నేపథ్యంలోనే ఈ వెబ్‌సైట్ రూపకల్పన జరిగింది. 'ఓటు చోరీ' వ్యవహారాన్ని బట్టబయలు చేయడం చాలా కీలకమంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా వీడియోను సమస్త ప్రజానీకానికి అందేలా విడుదల చేశారు. గత పదేళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని కోరుతూ ఆగస్టు 8న బెంగుళూరు ఫ్రీడమ్ హాల్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం బిజెపి కలిసి ఓటు అక్రమాలకు పాల్పడ్డాయని ఢంకా భజాయించి చెప్పారు. అంతకు ముందే కర్ణాటక రాష్ట్రంలోని మహదేవపురం అసెంబ్లీ సెగ్మెంట్ లెక్కలనాసరాగా చేసుకొని రాహుల్ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. తాజాగా కర్ణాటక ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీ ఆరోపణలకు సంబంధించి ఆధారాలను కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఢిల్లీలో పార్లమెంటు నుంచి ఇసి కార్యాలయానికి ర్యాలీ ప్రారంభించింది. రాజధాని నగరం విపక్షాల నినాదాలు, వాగ్వాదాలతో దద్దరిల్లింది. ఇండియా కూటమిలోని 25 పార్టీల ఎంపిలూ ఇందులో పాల్గొన్నారు. బిజెపి ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందన్న విషయంలో నిజనిర్ధారణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తుల ద్వారా జాబితాలను పరిశీలించే కార్యక్రమాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాలు ఇదే కార్యాచరణలోకి మళ్లాయి. ఎన్నికల సంఘంతో భేటీకి అనుమతి ఉంది. కానీ ఎంపీలు ర్యాలీగా వెళ్లేందుకు పోలీసుల సమ్మతి లేదు. దాంతో రాహుల్ గాంధీతోసహా మల్లిఖార్జున ఖార్గే, ప్రియాంక గాంధీ ప్రధాన ప్రతిపక్ష ఎంపీలు, విపక్ష భాగస్వామ్య పార్టీల ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. 'ఓటు చోరీ' అంశానికి కాంగ్రెస్ అనుకున్నంత ప్రచారానికి ఎన్నికల సంఘమే అవకాశమిస్తోంది. ఎన్నికలు దేశం గుండె చప్పుడని, అలాంటి పరిస్థితుల్లో ఒక్క ఓటు దొంగిలించబడినా అది ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని రాహుల్ స్పష్టంగానే విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి నష్టంవాటిల్లుతోంటే కూటమి ఎంపీలు ఊరుకోబోమని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందంటూ ప్రజల్ని చైతన్యపరిచే బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకున్నారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు తొక్కి పడుతున్నారు? నకిలీ ఓట్ల నమోదు సాకుతో అసలు సిసలైన ఓటర్ల ఓట్లను ఎందుకు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.ఇవీ రాహుల్ ప్రశ్నలు. దశాబ్దం కిందట బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు మంది బలంతో రిగ్గింగ్, పోలింగ్ బూత్‌లు ఆక్రమించడం వంటి ఆరోపణలు ఉండేవి. వాటిలో ఏ మాత్రం లోపం జరిగిందని భావించినా ఎన్నికల అధికా రులు రీపోలింగ్‌కు ఆదేశించి, ఎన్నికలు సజావుగా జరిపించామని అనిపిస్తుంటారు. ఎప్పుడైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం వచ్చిందో అప్పటి నుంచి ఎన్నికలపై ఎన్నో సందేహాలు ఉన్నాయి. వాటిని సందేహించడంలో ఎవరూ తక్కువ వారు కాదు. వారెవరికీ మినహాయింపులు లేవు. గెలిచిన వారు ప్రజాస్వామ్యం గెలిచిందని సంబరపడితే, ఓడిన వారు ఇవి ఎంలలో లోపమని ఆరోపణలు చేయడం సర్వసాధారణమే. ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సంద ర్భంలో అన్ని పార్టీల వారూ ఇలాంటి మీమాంసలకు అర్థం తెలుసుకోవాలనుకుంటుంటారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ కార్యక్రమం (ఎస్ఐ ఆర్) ప్రక్రియపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్‌ను సున్నితంగా మందలించింది. దాదాపు 65 లక్షల ఓటర్లు అక్కడ లేరని వారి కార్డులు తీసేయడాన్ని ఇప్పటికీ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. బెంగళూరులో నోరెత్తగానే ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజాయితీ ఉంటే తాను చేసే వాదనలను ధృవీకరించే అధికార ప్రకటనపై రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రూల్స్ 20(బి)ప్రకారం ప్రమాణ పత్రాలపై సంతకం చేయాలని రాహుల్‌కు సవాల్ విసరారు. ఇలాంటి ఆరోపణలపై ఈసి ఈ విధంగా స్పందించడం ఇదే మొదటిసారి కాకపోవచ్చు. కాని మహదేవ్‌పూర్‌లో నకిలీ ఓట్ల, నకిలీ చిరునామాలు, ఒకే చిరునామపై వందలకొద్దీ ఓటర్ల నమోదు వంటి అంశాలపై రాహుల్ గాంధీ పూర్తి ఆధారాలతో ఎన్నికల సంఘానికి వివరాలిచ్చినా సింపుల్‌గా కాదంటూ చాలా పెద్ద మొత్తంలో దొంగ ఓటర్లను తేల్చి చెప్పారు. వీటన్నిటినీ తగు ఆధారాలతో చూపెట్టినా ఎన్నికల సంఘం పెద్దగా పట్టించు కోవడం లేదు. ఇంతేగాక ఇసి విచిత్రమైన వాదనలు చేస్తోంది. గల్లంతైన ఓటర్ల జాబితా ప్రచురించాలనే నిబంధన ఏదీ లేదని ఎన్నికల సంఘం వాదిస్తోంది. తమ ఓట్ల తొలగింపు జరిగినా ఓటరుకు ఎలాంటి హక్కు లు ఉండవన్న రీతిలో ఎన్నికల సంఘం అడ్డగోలుగా వాదిస్తోంది. ఏది సహేతుకమో, ఏది అహేతుకమో తేల్చా ల్సింది సుప్రీంకోర్టులోనే. ఆందోళనలు ఓ హెచ్చరిక మాత్రమే.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయ విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటావు.



మహాత్మా గాంధీ

# జీవ ఇంధన విప్లవంతో దేశానికి కొత్త దిశ!

*జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనా లను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు. ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు.*

డి. జె. మోహన రావు

ప్రపంచం ప్రస్తుతం రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. అవి వాతావరణ మార్పు, ఇంధన భద్రత. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల పెరిగే కర్బన ఉద్గారాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుండగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత ఆర్థిక వ్యవస్థలకు సవాలుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, భారతదేశం జీవ ఇంధనాల వినియోగాన్ని ఒక వ్యూహాత్మక పరిష్కారంగా చూస్తోంది. జీవ ఇంధనాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి బహుళ లక్ష్యాలను సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం దాదాపు 85 ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారాన్ని మోపడంతో పాటు, అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గులకు భారత దేశాన్ని ప్రభావితం చేస్తుంది. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం సాధ్యమవుతుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ఇది భారతదేశ జాతీయ భద్రతకు కూడా చాలా కీలకం. ఎందుకంటేఇంధన సరఫరాలో విఘాతం కలిగినప్పుడు తలెత్తే సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుంది. భారత ప్రభుత్వం జీవ ఇంధన రంగ అభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. 2018లో విడుదల చేసిన జాతీయ జీవ ఇంధన విధానం ఈ రంగంలో ఒక ముఖ్యమైన మలుపు. ఈ విధానం ప్రధాన లక్ష్యాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేసే కార్యక్రమాన్ని 2025 నాటికి 20కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో 2030గా ఉన్న ఈ లక్ష్యాన్ని జీవ ఇంధనాల ప్రాముఖ్యతను గుర్తించి,ప్రభుత్వం ముందుకు జరిపింది. 2014 నాటికి కేవలం 1.5 ఉన్న ఇథనాల్ మిశ్రమం ప్రస్తుతం 12కు పైగా చేరుకుంది. జీవ ఇంధనాల ఉత్పత్తికి ఆహారేతర పంటలు, పాడైపోయిన ఆహార ధాన్యాలు, మిగులు ధాన్యం, చెరకు పిప్పి, ఉపయోగించిన వంట నూనె వంటి వాటిని ఉపయోగించడానికి ఈ విధానం అనుమతినిచ్చింది. ఈ విధానం ఆహార భద్రతకు భంగం కలగకుండా చూస్తుంది. వ్యవసాయ వ్యర్థాలైన వరి గడ్డి, గోధుమ గడ్డి, చెరకు పిప్పి వంటి వాటి నుండి రెండో తరం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారీ పెట్టుబడులు, ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటువ్యవసాయ వ్యర్థాల కాల్చివేత వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని కూడా నివారిస్తుంది. ఉపయోగించిన వంట నూనె నుండి బయో డీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎస్ఎటిఎటి (సరసమైన రవాణా వైపు స్థిరమైన ప్రత్యామ్నాయం) పథకాన్ని ప్రవేశ



పెట్టింది. దీని ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు బయో డీజిల్‌ను సేకరించి రవాణా రంగంలో వినియోగిస్తున్నాయి. భారతదేశం జీవ ఇంధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పురోగతి అనేక సానుకూల ఫలితాలను ఇస్తోంది. పర్యావరణ ప్రయోజనాలను చూస్తే పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం చేయడం ద్వారా కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు తగ్గుతాయి. ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇంకా రైతులకు కొత్త మార్కెట్లు సృష్టించాయి. ఎలా అంటే ఇథనాల్ ఉత్పత్తి కోసం మిగులు చెరకు, మొక్కజొన్న, పాడైపోయిన ధాన్యాలను ఉపయోగించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఇది వ్యవసాయ రంగానికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. అంతేకాక విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇథనాల్ మిశ్రమం ద్వారా సుమారు రూ. 22,600 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయింది. ఇథనాల్ మిశ్రమం పెరిగే కొద్దీ ఈ ఆదా మరింత పెరుగుతుంది. వ్యర్థాల నుంచి సంపద సృష్టి కూడా సాధ్యం అవుతుంది. వ్యవసాయ వ్యర్థాలు, పురపాలక వ్యర్థాలు, పశువుల పేడ నుండి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమస్యకు ఒక సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. జీవ ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లు ఉన్నాయి. వాటిని అధిగమించడం భవిష్యత్తు వృద్ధికి కీలకం. ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాల సరఫరాను స్థిరంగా కొనసాగించడం ఒక సవాలు. ఆహార పంటలకు, ఇంధన పంటలకు మధ్య సమతుల్యతను పాటించడం అవసరం. దీనికి పరిష్కారంగా రెండవ, మూడవ తరం జీవ ఇంధనాల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టాలి. ఈ జీవ ఇంధనాల ఉత్పత్తికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన అభివృద్ధికి భారీ పెట్టుబడులు అవసరం. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగం నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. జీవ ఇంధన పంటలైన చెరకు, మొక్కజొన్న సాగుకు అధిక నీటి వనరులు అవసరం. దేశంలో ఇప్పటికే ఉన్న నీటికొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలపై దృష్టి సారించాలి. జీవ ఇంధనాల రంగంలో భారత దేశం సాధించిన పురోగతి ఆశాజనకంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడంలో జీవ ఇంధనాలు ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వ దృఢమైన విధానాలు, ఇథనాల్ మిశ్రమాన్ని పెంచాలనే లక్ష్యం, వ్యవసాయ వ్యర్థాల వినియోగంపై దృష్టి పెట్టడంవంటి చర్యలు భారతదేశాన్ని ఒక జీవఇంధన కేంద్రంగా మారుస్తున్నాయి. సవాళ్లను అధిగమించడానికి నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు, ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక వ్యూహాలు అవసరం.జీవ ఇంధనాలను కేవలం ఒక ప్రత్యామ్నాయ ఇంధన వనరుగాకాకుండా భారతదేశ స్థిరమైన, పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు పునాదిగా భావించవచ్చు.ఈ విధానాల కొనసాగింపుతో భారతదేశం తన జీవ ఇంధన విప్లవం ద్వారా ప్రపంచానికి ఒక మార్గదర్శిగా నిలబడుతుందనడంలో సందేహం లేదు. ●

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి తలవంపులు

జి. అజయ్ కుమార్

పదవులు కోసం సిద్ధాంతాలను తాకట్టు పెట్టి ప్రజల విశ్వాసాన్ని వంచించే రాజకీయ సంస్కృతి, ప్రజాస్వామ్యంలో కేవలం ఎన్నికల్లో గెలుపు మాత్రమే కాదు గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కూడా చాలా ముఖ్యం. ప్రజాస్వామ్యం అనేది ప్రజల నమ్మకం మీద నిలిచే వ్యవస్థ. ఒక అభ్యర్థి ఏ పార్టీకి చెందినవాడో చూసి, అతని సిద్ధాంతాలను విశ్వసించి ఓటు వేస్తారు. కానీ ఎన్నికల తర్వాత ఆ ఎమ్మెల్యే లేదా ఎంపీ ఒక్కసారిగా మరో పార్టీకి మారిపోతే ఆ ఓటరు విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇటీవల తెలంగాణలో ఈ ఫిరాయింపుల పర్వం పతకాస్థాయికి చేరింది. పార్టీ ఫిరాయింపులు కొత్తవి ఏమి కావు, త్రేతాయుగంలో విభీషణుడు రావణుని విడిచి శ్రీరాముని వద్దకు చేరాడు. ద్వాపరయుగంలో కర్ణుడిని శ్రీకృష్ణుడు పక్షం మార్చమని కోరినా, కర్ణుడు స్నేహబంధం కోసం తిరస్కరించాడు. అలా పురాతన కాలం నుంచే ఈ ఫిరాయింపుల పర్వం కొనసాగుతుంది. ఆధునిక కాలంలో 1967లో హర్యానాలో గయాలాల్ అనే రాజకీయ నాయకుడు ఒకే ఏడాదిలో మూడు సార్లు పార్టీ మార్చడంతో "ఆయా రామ్, గయా రామ్" అనే పదం పుట్టింది. ఇలాంటివి అడ్డుకోవడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకువచ్చింది. ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని విడిచిపెట్టి మరో పార్టీలో చేరితే అనర్హత వేటు తప్పదు. కానీ 2/3 వంతు గుంపుగా మారితే చట్టరీత్యా సరైనదే అనే విషయాన్ని ఈ చట్టం చెబుతుంది.ఇదే కొన్ని రాజకీయ పార్టీలకు బ్రహ్మాస్త్రంగా మారింది. ఈ నిబంధన వలన గుంపుగా ఫిరాయింపులు పెరిగిపోయాయి. ప్రభుత్వాలు అస్థిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు కూడా కొన్ని సార్లు ఏర్పడ్డాయి. అసోసియేషన్



ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ నివేదిక ప్రకారం 2016 నుంచి 2021 సంవత్సరాల మధ్య కాలంలోసుమారు 443 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వీరిలో అధిక శాతం అధికార పార్టీలలో చేరారు. కర్ణాటక, మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఈగణాంకాలు ప్రజాస్వామ్యాన్ని, ఓటరును అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్య ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా వుంది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ మారారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఫిరాయింపులను నిలువరించలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. అలాగే స్పీకర్‌ను 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల విశ్వాసం దెబ్బ తింటుంది. ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు వక్రీకరించబడుతుంది. ప్రజాస్వామ్యం వ్యక్తిగత ప్రయోజనాలకు బానిసఅవుతుంది. అభివృద్ధి మరుగున పడుతుంది. చట్టాన్ని కఠినతరం చేయాలి. పార్టీ మారిన వారిని వెంటనే అనర్హులను చేయాలి. అలాగే తప్పనిసరిగా ఉపఎన్నికలు నిర్వహించి ఫిరాయించిన నేత మళ్లీ ప్రజల తీర్పు పొందేలాచేయాలి. ఓటర్లు ఇలాంటి నేతలకు బలమైన గుణపాఠం చెప్పాలి.వ్యక్తుల కన్నా సిద్ధాంతాలకు విలువ ఇవ్వాలి. అలా అయితే ప్రజాస్వామ్యం బల పడుతుంది మంచి పరిపాలన అందించబడుతుంది. ప్రజాస్వామ్యానికి నిజమైన బలం ఓటు పవిత్రలో ఉంది. ఫిరాయింపులు ఈపవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఓటరును అపహాస్యం చేస్తున్నాయి. అలాంటి వాటిని చట్టపరమైన చర్యలతో పాటు విచక్షణతో కూడిన ఓటరు తీర్పు మాత్రమే ఆపగలదు. స్వార్థంకోసం పార్టీలు మారే రాజకీయ నాయకులను భవిష్యత్‌లో ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటిస్తేనే ఇలాంటి వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. నమ్మకంతో ఓటు వేసిన ప్రజలను వంచించడం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం. ●

# ప్రజావాక్కు



## నియమావళి అతిక్రమిస్తే శిక్షే

భారత ప్రధానమంత్రి మన జాతీయ జెండాకు ప్రాధాన్యత కల్పించటానికి 'హర్‌ఘర్ తిరంగా' నినాదంతో పౌరులను చైతన్య పరచటానికి 2022వ సంవత్సరంలో జాతీయ పతాక నియమావళి నిబంధనలను సరళీకృతం చేసి పౌరులందరూ ఎల్లవేళలా తమ తమ ఇళ్లపై జెండా ఎగరేసుకోవటానికి అవకాశం కల్పించారు. అనేకమంది పతాక నియమావళిని అతిక్రమిస్తున్నారు. నేడు చాలా మందిఇళ్లపై పీలికలు అయిపోయిన,వెలిసిపోయిన, మాసిపోయిన, మట్టికొట్టుకుపోయిన జెండాలు దర్శనం ఇస్తున్నాయి.పౌరులు జాతీయ పతాకానికి ఇవ్వవలసిన గౌరవంఇవ్వక బాధ్యతమరచి ప్రవర్తిస్తున్నారు.జాతీయ పతాక నియమావళి అతిక్రమిస్తే అపరాధ రుసుముతోపాటు మూడేళ్ల కారగార శిక్ష విధించే అవకాశం ఉంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## తారు రోడ్లు వేయాలి

**భారత** ప్రభుత్వం ప్రతి వీధికి, ప్రతి నగరానికి ముఖ్యంగా ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు వేయాలి. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు రోడ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేక డోలిలో ఎంతో చెమటోడ్చి పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నగర వీధుల్లో , గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. కానీ సిమెంటు రోడ్లను మంచినీరు కనెక్షన్‌కోసం పైప్‌లైన్ కోసం సిమెంట్ రోడ్లు తొవ్వుతున్నారు. పైగా సిమెంట్ రోడ్ వేయడానికి ఖర్చు అవుతుంది. కొత్తగా తారు రోడ్ వేయాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

## ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం..

ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారత్‌లోపలు రాష్ట్రాలు భారీ వరదలకు గురవుతున్నాయి. ఇటీవలి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోసంభవించిన ఘోరమైన వరదలు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించాయి. వరదల తీవ్రత, తరచుగా సంభవించే విపత్తులు పెరుగుతున్న నేపథ్యంలో, దేశానికి సమగ్రం, కఠినం,శాస్త్రీయ వరద నిర్వహణ వ్యవస్థ అత్యవసరమైంది. ఇప్పుడు పట్టణప్రాంతాలలో అనియంత్రిత నిర్మాణాలు,నదుల సహజప్రవాహానికి అవరోధాలు, వంటి కారణాలతో వరదలు మరింత విధ్వంసకరంగా మారుతున్నాయి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## రాహుల్ గాంధీ ఆరోపణలు ఆలోచించాల్సిందే?

**లోక్‌సభలో** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం నాటి మీడియా సమావేశంలో, దేశంలో భారీగా ఓటింగ్ మోసం జరుగుతోందని, ఎన్నికలను తప్పుదారి పట్టించడానికి ఎన్నికల సంఘం (ఈసీ)బీజేపీతో చేతులు కలిపిందని సంచలన ఆరోపణలు చేశారు. 'డెమొక్రసీ డిస్ట్రాయ్డ్' అనే శీర్షికతో రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో బూత్ స్థాయిలో ఎన్నికల ఫ్రాడ్ ఎలా జరిగిందో వివరించారు. రాహుల్ వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే కర్ణాటకరాష్ట్రం బెంగుళూరులోని 'మహదేవ్ పుర' నియోజకవర్గంలో జరిగిన వ్యవహారాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓటర్ల జాబితాలో 40,900 బూటకపు చిరునామాలు ఉన్నాయని రాహుల్ రుజువులతో సహా నిరూపించారు. నెలలు తరబడి డేటా అనలైజ్ చేసిన తర్వాతే తాము ఈ ఆధారాలు చూపిస్తున్నామన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## అసెస్మెంట్ బుక్స్ వల్ల ఇబ్బందులున్నాయి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తమ పరీక్షలను అసెస్మెంట్‌బుక్స్‌లో నిర్వహించాలని నిర్ణయించి పుస్తకాలను సిద్ధం చేసి పాఠశాలలకు చేర్చింది. సంవత్సరం పాటు జరిగే పరీక్షలు అన్నీ ఆ పుస్తకాల్లోనే రాయవలసి ఉంటుంది. అయితే అస్సెస్మెంట్ బుక్స్‌లోరాస్తే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ నెల 11వ తేదీ నుండి నిర్వహించే ఫార్మేటివ్ అసెస్మెంట్ 1, తదుపరి పరీక్షలకు సంబంధించి నూతనంగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన అస్సెస్మెంట్ బుక్స్‌లోరాయాల్సి ఉంటుంది. ఒకే బుక్‌లో ఎఫ్.ఏ 1, ఎఫ్.ఏ 2 పరీక్షల ప్రశ్నలకు సంబంధించిన జవాబులుంటాయి. ఇవే ప్రశ్నలు తిరిగి ఎస్.ఏ 1 కి వస్తాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రపంచీకరణలో పలుచబడుతున్న ట్రంప్

**అమెరికా** అధ్యక్షుడు ఒక చపల చిత్తుడు క్షణానికి ఒక మాట మాట్లాడతాడు. విచిత్ర ప్రవర్తన,ఎప్పుడ ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు.ఆయన ఆకారం, చేష్టలు చూస్తుంటే వానరమే నయమనిపిస్తుంటుంది. పటిష్టమైన భారత ఆర్థిక వ్యవస్థను చూసి,అరగంటలోపే ఆపరేషన్‌సిందూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రమూకలను మట్టి కరిపించిన భారత రక్షణశక్తినిచూసి, సర్పం' లా తయారౌతాడు ట్రంపు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బ్లూ ఎకానమీతో దేశ సుస్థిరాభివృద్ధి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి


రెండువేల ముప్పై నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ) దోహదపడాలని భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో గుంటర్ పౌలీ రచించిన ది బ్లూ ఎకానమీ 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్ అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీర ప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్'గా పిలుస్తారు. దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్నినీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి బ్లూ ఎకానమీ దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను సన్‌రైజ్ సెక్టార్‌గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు. చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద



కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏటా సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షలాది మంది మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బ తింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం. భారత ప్రభుత్వం నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్ పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి నీలి కాంతి మిషన్‌ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని నీలి విప్లవం పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏటా గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏటా 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది. సముద్రవనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి.భారత దేశానికి 80శాతం చమురు సముద్రఉపరితల రవాణాద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. లైఫ్ బిలో వాటర్ అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్రతీరాల్లో పవన శక్తిఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి.భారతంలో సముద్ర జలవనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు.పేదరిక నిర్మూలనలో సముద్రవనరులుప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. డీప్ సీమిషన్‌ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. సాగర్మలా ప్రాజెక్ట్ 2015 వేదికగా పోర్టుల టెక్నా లజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి ఓ స్మార్ట్అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను ఇంటిగ్రే టెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ స్థాపించడం జరిగింది. బ్లూగ్రోత్ ఇనిషియేట్వ్‌లో భాగంగానేషనల్ ఫిషరీస్ పాలసీ తేవడం తెలుసు. 2025నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం,ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్రజలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. ●

# కొత్త ఐటి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

## మూజువాణి ఓటుతో చర్చలేకుండానే బిల్లు ఓకే..



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదంతెలిపింది. బైజయంత్ పాండా నేతృత్వంలోని 31 మంది సభ్యులతో కూడిన సెలక్షన్‌కమిటీచేసిన సిఫారసులమేరకు నవీకరించిన బిల్లును ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిల్లుప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటిచర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదం పొందింది. బీహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో దీనిపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు పాస్ అయిన తర్వాత సభ మంగళ వారానికి వాయిదావేసారు. ఆరుదశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఈఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ఆదాయపుపన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలక్ట్‌కమిటీకి పంపించింది. కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకున్న అనంతరం ఆదాయపు పన్ను (నం.2) బిల్లు 2025ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గత శుక్రవారమే పాతబిల్లును ఉపసంహరించారు. సెలక్ట్ కమిటీ సిఫారసులన్నింటినీసుమారుగా ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 1961లో రూపొందించిన ఐటిచట్టానికి 66 బడ్జెట్‌లలో ఎన్నో సవరణలుజరిగాయి. దీనితో సంక్లిష్టంగా తయారయింది. ఈచట్టాన్ని సమీక్షించి సరళీకృతం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లోప్రభుత్వం తెలిపింది. ఆమేరకు కొత్త బిల్లును రూపొందించారు. లోక్‌సభ ఆమోదం తర్వాత ఆబిల్లు రాజ్యసభకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్తచట్టంగా మారుతుంది. 2026 ఏప్రిల్ ఒకటినుంచి అమలులోకి వస్తుంది. పాత ఆదాయపు పన్ను చట్టంలో గత ఏడాది అసెస్‌మెంట్ ఇయర్ అనేపదాలు వాడుకలో ఉన్నాయి. కొత్తబిల్లులో వీటిస్థానంలోపన్ను సంవత్సరం అనేపదంవినియోగంలోకి వస్తుంది. 2025 ఆదాయపు పన్ను బిల్లు కొత్తపన్నులేమీ విధించదు. ప్రస్తుతంఉన్న పన్నుశ్లాబులు రేట్లను మార్చదు. అలాగే ఐటిఆర్ ఫైలింగ్ గడువు తేదీలు ఆదాయపు పన్ను శ్లాబులు మూలధన లాభాల్లో ఎటువంటి మార్పులు ఉండవు. వేతనాలనుంచి డిడక్షన్ల పరంగాచూస్తే ప్రామాణిక తగ్గింపు, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితరాలు వేరువేరుసెక్షన్ల నిబంధనలకింద ఉన్నాయి. వీటిని ఒకేదగ్గరకు తీసుకొచ్చి పట్టిక రూపంలో కనిపించేటట్లుచేసారు.



## కర్ణాటకలో లక్ష నకిలీ ఓట్లున్నా ఇసి మౌనమేనా?

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయన్నారు. ఈనిజం దేశంముందున్నా ఎన్నికల సంఘంమాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపిలు 'పార్లమెంట్ టు ఇసి' ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తంచేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపిలను అదుపులోకి అక్కడి నుంచిబస్సులో తరలించారు. ఇది రాజకీయ పోరాటం కాదు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. 'ఒక మనషి, ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నామన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.



## తుర్కియేలో భూకంపం: రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రత

### యువతి మృతి, 29 మందికి గాయాలు

**అంకారా, ఆగస్టు 11:** తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం ధాటికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. సిందిర్గి పట్టణంలో భూకంప కేంద్రం ఉందని, ఆ పట్టణంలో 16 భవనాలు నేలమట్టమయ్యాయని పేర్కొన్నారు. భవన శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందగా, మరో 29 మందికి గాయాలయ్యాయని అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ బృందాలు కృషి చేస్తున్నాయి. మరోవైపు, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆకాంక్షించారు. భూకంప ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. 2023లో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం తుర్కియోలో మారణహోమాన్ని సృష్టించింది. భూకంప ధాటికి 53వేలకుపైగా ప్రజలు మృతిచెందగా, వందల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రమాద తీవ్రత గురించి టర్కిష్ మంత్రి అలీ యెర్లికాయ విలేకర్లతో మాట్లాడారు. ఇస్తాంబుల్, పర్యటక కేంద్రమైన ఇజ్మీర్‌తో సహా దేశంలో పశ్చిమాన ఉన్న అనేక నగరాల్లో భూకంపం సంభవించిదని పేర్కొన్నారు. ప్రమాద స్థలానికి వెంటనే విపత్తు దళాలు చేరుకొని సహాయ చర్యలు ప్రారంభించాయని చెప్పారు. భూకంప ధాటికి 16 భవనాలు కూలిపోయాయన్నారు. మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో అందులో ఉన్న ఆరుగురు నివాసితులు ఉన్నారని, వారిని రెస్క్యూటీం క్షేమంగా బయటకు తీశారని ఆయన తెలిపారు. అయితే ఓ 80 యేళ్ల వృద్ధుడు శిథిలాల నుంచి వెలికి తీసిన కొద్ది సేపటికే మరణించారని చెప్పారు.

## రాహుల్‌కు నోటీసులివ్వడానికి వాళ్లెవరు?

### ఇసిపై కర్ణాటక డిప్యూటి సిఎం ఫైర్



**బెంగళూరు, ఆగస్టు 11:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తామని డికె శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఇసికి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఇసి నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వి. అన్బుకుమార్ రాహుల్‌కు నోటీసులు జారీ చేశారు. ఈనెల7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు. అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సిఇఒ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఇసిఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.



## ప్రధాని ఎస్పీజీలో మహిళా అధికారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోడీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోడీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా. ఎస్‌పిజిలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీగ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లక్ష చేరిన ఆమె ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్‌పిజిలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హైసెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతా దళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్‌పిజి బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగాను భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నంచేశారు. 1985లో ఎస్‌పిజి ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలుకురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తిక ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

## డాలరుతో బలపడిన రూపాయి

### 87.53వద్ద కరెన్సీ ట్రేడింగ్ ముగింపు



**ముంబయి, ఆగస్టు 11:** అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాల నేపథ్యంలో, అమెరికా సుంకాల విధింపుపై ఆందోళనలు కొనసాగుతున్న ప్పటికీ సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలపడింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు, రూపాయి 13 పైసలు లాభపడి 87.53వద్ద ట్రేడ్ అయింది. శుక్రవారం ముగింపు ధర 87.66గా ఉన్న సంగతి తెలిసిందే. ఈ వారం జరగనున్న అమెరికారష్యా చర్చల పట్ల మార్కెట్లో ఆశావాహ దృక్పథం నెలకొంది. ఈనెల 15న జరగనున్న ఈ చర్చల ఫలితంగా రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగింపుదశకు చేరుకుంటుందన్న అంచనాలు బలపడ్డాయి. ఈ ఆశావాదమే రూపాయి బలపడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు ధరలు తగ్గడం కూడా రూపాయికి కలిసొచ్చింది. సోమవారం ఉదయం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 66.25 డాలర్లకు పడిపో యింది. మరోవైపు అమెరికా నుంచి సుంకాల ముప్పు పొంచి ఉంది.

భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రతిపాదించింది. ఈ కొత్త సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఒకవేళ ఈ సుంకాలు అమలైతే, దేశీయంగా టెక్స్‌టైల్స్, లెదర్, సీఫుడ్ వంటి రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఇది ఎగుమతి రాబడులను తగ్గించి రూపాయిపై ఒత్తిడి పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు న్నందుకుగాను చైనా, టర్కీ వంటి దేశాలతో పోలిస్తే భారత్‌పైనే కఠినమైన సుంకాలను ప్రతిపాదించడాన్ని భారత ప్రభుత్వం అన్యాయం, నిర్హేతుకం" అని విమర్శించింది. ఈ వారంలో దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడను న్నాయి. ఈ నెల 12న దేశీయ సిపిఐ, 14న డబ్ల్యూపిఐ గణాంకాలు విడుదల కాను న్నాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) అమ్మకాలు కొనసాగిస్తుండగా, దేశీయ సంస్థాగత మదుపరులు (డిఐఐ) కొనుగోళ్లతో మార్కెట్‌కు మద్దతు నిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### 1971 యుద్ధ వీరుడు పారుల్కర్ కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1971లో జరిగిన యుద్ధంలో పాక్‌కు బందీగా చిక్కి ఆ దేశంలో చాలాకాలం పాటు కారాగారవాసంలో వుండి తప్పించుకుని ఇండియాకు వచ్చిన యుద్ధ వీరుడు డికె ఫారుల్కర్ (82) ఆదివారంనాడు పూణేలో గుండె పోటుతో కన్ను మూశారు. డికె పారుల్కర్ పూర్తి పేరు దిలీప్ కమలాకర్ పారుల్కర్. అప్పట్లో భారత వాయుసేనలో గ్రూప్ కెప్టెన్‌గా పనిచేసిన పారుల్కర్ వింగ్ కమాండర్‌గా వున్న సమయంలో 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించింది. ఈ సందర్భంగా పాక్ భూభాగంలో ఫైటర్ జెట్ విమానంతో బాంబులు వేసిన ఆయన విమానం కూలిపోగా పాక్ సైనికులకు బందీగా చిక్కారు. ఆ తరువాత ఆయన చాలా కాలం పాటు పాక్ జైల్లో వున్నారు. అయితే తనతో పాటు పాక్ చెరలో వున్న ఇద్దరు భారత సైనికులతో కలిసి జైలు నుంచి పారుల్కర్ సాహోసపేతంగా తప్పించుకున్నారు. పారుల్కర్‌తో పాటు మరో ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న విషయం రెండు రోజుల తరువాత కానీ పాక్‌కు తెలియలేదంటే ఆయన ఎంత పక్కాగా పథకం రచించారో ఊహించుకోవచ్చు.

### భారత్‌కు పాక్ సైన్యాధిపతి అణు బెదిరింపులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ సైన్యాధిపతి అసీం మునీర్ అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది.

### ఇసిని రిగ్గింగ్ యంత్రంగా మార్చిన బిజెపి: స్టాలిన్

**చెన్నై, ఆగస్టు 11:** బిజెపి ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన ఆరోపణలకు తమిళనాడు సిఎం, డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ మద్దతు తెలిపారు. ఎన్నికల సంఘాన్ని బిజెపి 'పోలింగ్ రిగ్గింగ్ యంత్రం'గా మార్చిందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ డిఎంకె కలిసి నిలబడుతుందన్నారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఉండలేం అని వ్యాఖ్యానించారు. ప్రతి రాష్ట్రానికి పూర్తి మెషిన్ రీడబుల్ ఓటరు జాబితా విడుదల చేయాలని ఈ సందర్భంగా స్టాలిన్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని కోరారు. మరోవైపు, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని, స్పష్టమైన ఓటర్ల జాబితాను ఇసి విడుదల చేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలిన విషయాన్ని గుర్తు చేశారు.

### కాల్పుల్లో కొలంబియా సెనెటర్ మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** కొలంబియా సెనేటర్, అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ప్రాణాలు కోల్పోయారు. జూన్‌లో మిగ్యుల్ బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఓ ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా ఓ దుండగుడు ఆయన వెనుక నుంచి తలపై పలుమార్లు కాల్పులు జరిపాడు. వెంటనే అప్రమత్తమై అధికారులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. బొగోటా మేయర్ కార్లోస్ గాలన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అనంతరం 15 ఏళ్ల నిందితుడు సహా ఈ కేసులో అయిదుగురు అనుమానితులను కొలంబియా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనను మిగ్యుల్ పార్టీ కన్జర్వేటివ్ డెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ హత్యాయత్నంలో రాజకీయ కోణం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేసింది. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతను సోమవారం కన్నుమూశారు. కాగా వచ్చే యేడాది కొలంబియాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి మిగ్యుల్ పోటీకి దిగారు.

## ఢిల్లీ వాషింగ్టన్ విమాన సర్వీసులు నిలిపివేత

### ఎయిరిండియా తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** టాటా గ్రూప్ యాజమాన్యం లోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి నేరుగా నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ నిర్ణయం 2025 సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. నిర్వహణా పరమైన కారణాలతోనే ఈ చర్యలు చేపడుతున్నట్లు సంస్థ ఒకప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిర్ ఇండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 7878 విమానాలకు రెట్రోఫిటింగ్ పనులను గతనెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల ఏర్పడే విమానాల కొరత, అలాగే పాకిస్థాన్ గగనతలం ఇంకా మూసివేసి ఉండటంతోసుదూర ప్రయాణాలకు ఎక్కువ సమయం పట్టడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వివరించింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయా ణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తామని ఎయిర్ ఇండియా హామీఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని పేర్కొంది. అయితే, ఈ డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్‌స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది.

## భార్య మృతదేహం బైక్‌కు కట్టి తీసుకు వెళ్లిన భర్త

**నాగ్‌పూర్, ఆగస్టు 11:** నాగ్‌పూర్‌లో మానవత్వాన్ని ప్రశ్నించే అత్యంత విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో కళ్లెదుటే భార్య ప్రాణాలు కోల్పోగా, సహాయం కోసం భర్త చేసిన ఆర్తనాదాలు అరణ్యరోదనలయ్యాయి. గంటల తరబడి వేచి చూసినా ఎవరూ కనీసం స్పందించకపోవడంతో, చివరకు భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు బయలుదేరాడు. ఈ హృదయ విదారక దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాకు చెందిన అమిత్ యాదవ్ (35), గ్యార్సి దంపతులు ఉపాధి కోసం నాగ్‌పూర్‌లోని లోనారా ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈనెల 9న రాఖీ పండుగ సందర్భంగా వీరు బైక్‌పై నాగ్‌పూర్ నుంచి మధ్యప్రదేశ్‌లోని తమ స్వగ్రామం కరన్‌పూర్‌కు బయలుదేరారు. నాగ్‌పూర్ జబల్‌పూర్ జాతీయ రహదారిపై మోర్ఫాటా సమీపంలోకి రాగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్యార్సి కిందపడిపోగా, ట్రక్కు ఆమెపై నుంచి దూసుకెళ్లింది. డ్రైవర్ ట్రక్కును ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.

### సాయం కోసం ఆర్తనాదాలు..

తీవ్ర గాయాలతో గ్యార్సి అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మరణంతో కుప్పకూలిపోయిన అమిత్ యాదవ్, సహాయం కోసం అటుగా వెళ్తున్న వాహనదారులను వేడుకున్నాడు. కానీ, ఎవరూ ఆగలేదు. ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితిలో, భార్య మృతదేహాన్ని తన బైక్‌కు కట్టుకుని సొంతూరుకు తీసుకెళ్లేందుకు సిద్ధపడ్డాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత, పోలీసులకు ఈ విషయం తెలిసింది. వెంటనే వారు వెళ్లి అమిత్ యాదవ్‌ను ఆపారు. అనంతరం మృతదేహాన్ని నాగ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటన మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతపై తీవ్ర చర్చకు దారితీసింది.

## లోయలో పడిపోయిన పికప్ ట్రక్

### ఏడుగురు మహిళలు దుర్మరణం, పలువురికి గాయాలు

**పూణె,ఆగస్టు 11:** మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి.

ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రిచించ్‌వాడ్ డిసిపి శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు. పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## దసరాలో ప్రసాదాల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఆలయ ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా నిర్మితమవుతున్న కట్టడములను పాక్షికంగా ఆగష్టు నెలఖారులోగా వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కాంట్రాక్టర్‌ను ఒప్పించి సిబ్బందిని పెంచి త్వరితంగా భక్తులకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఎండోమెంట్ సూపరిన్‌డెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఈఈ కోటేశ్వరరావు, రాంబాబు తదితరులకు ఆదేశాలు అందచేశారు. దుర్గమ్మవారి సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడ గాంధీనగర్‌కు చెందిన వక్కలగడ్డ విఠల్‌రావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,11,116/-లు విరాళంగా ఆలయ అధికారులకు అందించారు. దాతలకు దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మద్యం కేసు.. కెసిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విచారణ

**విజయవాడ ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ మద్యం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డి బెయిలు పిటీషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటీషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేయగా...న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో సజ్జల శ్రీధర్ రెడ్డి ఎ-6గా ఉన్నారు. మరోవైపు మద్యం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పైనా విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 13కి వాయిదా వేసింది. ఈ కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ-1గా ఉన్నారు. నిందితులిద్దరూ విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## 13న మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**దివంగత మాజీ మంత్రి,గాంధేయవాది మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి ఎపురస్కారాల ప్రధానోత్సవం-2025ను ఈ నెల 13న హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో ఏర్పాటు చేసినట్లు కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ తెలిపారు సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం,మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం అధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరవుతారన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవీ రమణాచారి తదితరులు పాల్గొంటారన్నారు. అమెరికా అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యన్నారాయణ ,సోలాపూర్ తెలుగు భాష అభివృద్ధి మండలి అధ్యక్షుడు కమటం మల్లిఖార్జున్‌లకు పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు బుద్ధప్రసాద్ వెల్లడించారు.

## గ్రామాల్లో హెచ్‌ఐవి, మాదక ద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు

### - ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల12ను ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ గ్రామాన అలాగే స్కూల్లో కాలేజీ లలో హెచ్‌ఐవి.మాదకద్రవ్యాల అలవాటు విరమణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ నీలకంఠారెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. సోషల్ మీడియా మాధ్యమాలు ,కరపత్రాల విడుదలఈ మాడ్యూల్ ను విడుదల చేయడంద్వారామరియు క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్‌ఐవి సోకే ప్రమాద స్థాయి నీ గుర్తించే ప్రశ్న పత్రం యువతకు అందుబాటులో ఉండేలా తద్వారా వారు యొక్క స్థితి వారికి మాత్రమే తెలిసేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ప్రతి వారం హెచ్‌ఐవికి సంబంధించిన ఒక కొత్త థీమ్లో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుంది దీనికి కారణం మన దేశంలో జరిగిన సర్వేలో ఎయిడ్స్ యొక్క అవగాహన సుమారు యువతులలో 24శాతం యువకులలో 35 శాతం మంది మాత్రమే హెచ్‌ఐవిగురించిన అవగాహన కలిగి ఉన్నారు. కనుక దీని పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పజలలో అవగాహన పెంచి హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పిస్తూ హెచ్‌ఐవితో జీవిస్తున్న వారికి ఆరోగ్యంగా జీవించేలా అన్నిగవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా ఎఆర్‌టీ మందును అందుబాటులోకి ఉంచడం జరుగుతుంది. హెచ్‌ఐవి/ఎయిడ్స్ నియంత్రణ చట్టం2017 యాక్ట్ గురించి ప్రజలలో తెలియజేయడం.

## కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్

### సిఎం చంద్రబాబు నాయుడు




**విజయవాడ, ఆగస్టు11,ప్రభాతవార్తప్రతనిధి:** ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులుపోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తరదక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు : మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ "ఎక్స్" వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు.

## రైతులకు గిట్టుబాటు ధరకోసం విప్లవాత్మక సంస్కరణలు

### పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**రాజంపేట, ఆగస్టు11 ప్రభాతవార్త** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.ఎక్కడ రైతు ఇబ్బంది పడుతున్నా తక్షణం స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్ర చరిత్రలోనే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటలలోగా 12,000 కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని రాష్ట్ర పౌరసరఫలాలు శాఖ మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పగడాల వరలక్ష్మి ప్రమాణస్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు రైతుల సంక్షేమం భయంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైల్వే కోడూరు ప్రాంతంలో ఉద్యాన పంటలు అధికంగా పండిస్తున్న రైతుల కోసం ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెల్లి ఏర్పాటు చేస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో 113 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు వంతున అందజేశారని అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో 24 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పవన్ కళ్యాణ్ వద్ద నుండి లక్ష రూపాయల పరిహారం తీసుకునేందుకు వెళ్లకూడదని రైతు కుటుంబాలను బెదిరించిన దుర్మార్గ మైన మనస్తత్వం గత వైసిపి ప్రభుత్వానిధిని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోనీ రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.గత ఖరీఫ్ రవి సీజన్లో కూటమి ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలతో ఖరీఫ్,రబీ లో 63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోగా వారి ఖాతాలకు నగదు జమ చేయడం ద్వారా చరిత్ర సృష్టించామన్నారు. ఇటీవల మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు,

## సంక్షేమపథకాలు కష్టమైనా ఇష్టంతోనే ఇస్తున్నాం : ఆర్థికమంత్రి పయ్యావుల

**గన్నవరం(కృష్ణా), జులై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థికపరిస్థితి దృష్ట్యా సంక్షేమపథకాల అమలు కష్టమైనా ఇష్టంతోనే అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. హైదరాబాద్ స్టార్ వైద్యశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో గ్రామస్తుల కోసం నూతనంగా నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పయ్యావుల ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రూ.10లక్షల కోట్ల అప్పులు, రూ.1.25లక్షలకోట్ల పెండింగ్ బిల్లులను గత వైసిపి ప్రభుత్వం తమకు వారసత్వంగా అప్పగించిందన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజావేదిక: 1500 అర్జీలు




సమావేశంలో కలెక్టర్, ఎంఎల్ఏ,ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 11 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరే కదలి వచ్చారు. సోమవాం పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమస్యల ప్రాధాన్యతను వివరించారు. పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కరించాలని తన రెవెన్యూ సిబ్బందికి సూచించారు.వేదికలో వచ్చే ప్రతి అర్జీకి నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించటం ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్‌కు గల శ్రద్ధకు నిదర్శనమని వచ్చిన ప్రతి అర్జీకి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆదేశించిందని ఇందుకు అనుగుణంగా కలెక్టర్ స్పందించి శ్రీకాళహస్తికి వచ్చి సమావేశం నిర్వహించటం తమ అదృష్టమన్నారు. వచ్చిన అర్జీలన్నీ భూ సమస్యలే. భూములు తమ పేరును మార్చేసిన అర్జీలే ఎక్కువగా వచ్చాయి. మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. తాను గెలిచినప్పటి నుంచి ప్రతి రోజూ వందలాది మంది తమ భూములకు వేరేవారి పట్టాలు ఇచ్చారంటూ అభ్యర్థి స్తున్నారన్నారు.ఈ సమస్యలుకూడా పరిష్కరించలేరా? అంటూ జనం నిలదీస్తున్నారని ఈ నెల 5నజరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కలెక్టర్‌ను అభ్యర్థించిన వెంటనే వారం రోజుల్లో శ్రీకాళహస్తిలోనే ప్రజా వేదిక ఏర్పాటు చేస్తామని చెప్పి రావటం అభినందనీయం అన్నారు.ప్రతి 90 రోజుల కొక మారు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇలాంటి ప్రజా వేదికలను ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ అభ్యర్థనను కలెక్టర్ వెంకటేశ్వరన్ ఆమోదించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక . . .

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కారవేదికలను ఏర్పాటు చేసి ప్రజలతో మమేకమవటం అప్పటి కప్పుడు పరిష్కారం చూపుతూ కాని వాటికి నిర్దేశించిన గడువులోపల పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకోవటం జవాబుదారి తనానికి నిదర్శం అన్నారు. ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రతి అర్జిని ఆన్‌లైన్లో నమోదు చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయటం జరిగిందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు చేయటం రశీదులు అందించటం గమనించదగ్గ విషయం అన్నారు.

## డిజిటల్ పంటల సర్వే, ఇ పంటలో నాణ్యమైన సమాచారం నమోదు చేయాలి

### - వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని జిల్లాల లోని గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రాల సహాయకుల వరకు ఉన్న వ్యవసాయ అధికారులు,ఉద్యాన అధికారులు ,పట్టు శాఖ అధికారులతో ఈ పంట, వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములోని వెబ్లాండ్ లో ఉన్న భూ కమతాల మొత్తం (దేవాలయ భూముల వివరాలు) కాకుండా మిగిలిన సమాచారం అంతా డౌన్ లోడ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు.డిజిటల్ పంటల సర్వే ఈ పంటలో నమోదు అయ్యే పంటల సాగు సమాచారం ,నీటి నిర్వహణ ,భూ కమతాల సాగు పరిస్థితి స్థాయి తదితర విషయాలు అత్యంత కీలకం అని తెలిపారు. రైతుకు ప్రత్యక్షముగా ,పరోక్షంగా పలువిధాల మేలు చేసే రాష్ట్ర ,కేంద్ర వ్యవసాయ ప్రభుత్వ పథకాలకు ఈ పంటడేటా సమాచారం అతి ముఖ్యమైన అంశము కాబట్టి క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత అప్రమత్తతో నాణ్యమైన రైతుల సమాచార డేటాను సేకరించి ప్రభుత్వానికి అందించాలని తెలిపారు .బహువార్షిక ఉద్యాన పంటలను తప్పనిసరిగా ఈ సంవత్సరము నమోదు చెయ్యాలని , ఉద్యాన పంటలలో అంతర పంటలను నమోదు చేసినప్పుడు భూ విస్తీర్ణం తిరిగి నమోదు అవ్వకుండా జాగ్రత్త వహించాలని కోరారు .గట్ల మీద,చేనులో ఉన్న పండ్ల మొక్కలను కూడా నమోదు చెయ్యాలని తెలిపారు .ఉద్యాన పంటల నమోదు విషయములో ఆ పంటల రకాలను కూడా నమోదు చేయాలని డైరెక్టర్ ఉద్యాన శాఖ శ్రీనివాసులు సమావేశంలో తెలిపారు .చిత్తూరు జిల్లాలో మామిడి తోతాపురి రకము విక్రయం లో సరైన సమాచారం లేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.ఢిల్లీ రావు మాట్లాడుతూ అన్ని రకాల సాగుపంటలకు ఇప్పటివరకు 165843 రైతులతో 441627 ఎకరాల విస్తీర్ణంలో ..ఈ పంట.. నమోదు చేయడం జరిగింది అని, వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పంట సాగు వివరాల నమోదులో దిగువున ఉన్న జిల్లాలను ,డివిజన్ లను ,మండలాలను ,రైతు సేవా కేంద్రం స్థాయి వరకు సమీక్ష జరిపారు .ఏపీ ఎయిమ్స్ అందిస్తున్న వివిధ డిజిటల్ అప్లికేషన్ల పై సూక్ష్మ స్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పురుగుల నిఘాయాప్ ను ప్రస్తావిస్తూ జిల్లాలలోని అన్ని తరగతుల వ్యవసాయ అధికారులు వారం లో ఒకరోజు తప్పనిసరిగా పురుగుల/తెగుళ్ల ఉధృతి ఎక్కువ వున్న ప్రాంతాలలో పర్యటించి యాప్‌లో నమోదు చెయ్యాలని తెలిపారు.

## బిసిల సంఖ్యా శాతం తేల్చండి

### - ఛలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించిన దక్షిణాది రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి షణ్ముగం

**చిత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అన్ని కులాలకు కుల గణన జరుగుతోందని, అయితే అధికంగా 56 శాతం వున్న బీసీల కులగణన మాత్రం జరుగడం లేదని దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమసంఘం ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం ధ్వజమెత్తారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో సోమవారం దక్షిణాది రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జీ పి.షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమలతలు ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ చట్టసభలు, ఇతర అన్ని రంగాల్లో అత్యధిక శాతం బిసీలు వున్నారని, అయితే వారికి ఏ రంగంలోను సామాజిక న్యాయం జరుగడం లేదన్నారు. దేశంలో అత్యధికంగా బీసీలు 56 శాతం వున్నారని, అయితే వారి కుల గణ ప్రకారం వారికి రిజర్వేషన్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆరోపించారు. పదుల శాతంలో వున్న కులాలకు కుల గణన చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక శాతం వున్న బిసీల్లో ఎందుకు కుల గణన చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. కుల గణణ చేస్తే దేశ వ్యాప్తంగా బీసీల సత్తా తెలిసిపోతుందని అనేక రాష్ట్రాలు బీసీల కుల గణన చేపట్టడం లేదని ఆరోపించారు.

## రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కార్పొరేట్, పెట్టుబడిదారులకు లబ్ధిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర పూర్వ.ప్రస్తుత సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2013 భూ సేకరణ, పునరావాసం చట్ట ప్రకారం పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బలవంతంపు భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసం బలవంతంగా భూములు లాక్కోవద్దన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 జిల్లాల్లో 1,91,472 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పాలకపక్షాలు తుంగలో తొక్కాయని ఆయన విమర్శించారు. ఇవి కాక మరో లక్ష ఎకరాలకు ప్రభుత్వం నోటీసులిచ్చిందన్నారు. ముఖ్యంగా భోగాపురం ఎయిర్‌పోర్టు, వంశధార, పోలవరం, గండికోట, వాన్‌పిక్, లేపాక్షిహబ్, సోలార్, గ్రీన్‌ఎనర్జీ, పోర్టుల పేరుతో సేకరించారన్నారు. అంతే కాకుండా కారిడార్‌లు, ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్లు, సోలార్, బల్క్‌డ్రగ్, ఎస్‌ఇజడ్‌లు, హైవేలు, అమరావతి రాజధాని పేరుతో లక్షలాది ఎకరాలు భూములు సేకరించారని వివిఎస్ఆర్ పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా, వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూముల్చిన రైతులకు ఉపాధిలేక పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు.పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో గత పదేళ్లలో రాష్ట్రంలో భూ సేకరణ, భూ సమీకరణ ద్వారా సేకరించిన భూములు ఎన్ని ఎకరాలు? కార్పొరేట్లకు కేటాయించిన భూములెన్ని? ఆయా పరిశ్రమల ద్వారా స్థానికులకు దక్కిన ఉద్యోగాలెన్ని? నిర్వాసితులకు పరిహారం, పునరావాసం లెక్కలపై సామాజిక అధ్యయనం చేయిస్తే ప్రభుత్వ డొల్లతనం బయట పడుతుందని అన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాలని, పూర్తినష్టపరిహారం, పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులు కల్పించాలన్నారు.

## చేనేతలకు చేయూత,కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** మనిషికి సంస్కృతిని నేర్పిన చేనేత వృత్తిని కాపాడుకోవడానికి ప్రభుత్వం నిత్యం తపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని చిన్నాపురం గ్రామంలో చేనేత కార్మికులతో కలిసి 100 అడుగు చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అము చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వర్గాలు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించడం సంతోషంగా ఉంది.రాష్ట్రం గత ఐదు సంవత్సరాలు ఎదుర్కొన్న గడ్డు పరిస్థితుల నుండి అభివృద్ధి బాటలో నడిపించుకుంటున్నాం. దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో 94శాతం సీట్లు సాధించుకున్నాం. ప్రజలు నమ్మి అందించిన అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసమే వినియోగిస్తామని భరోసా ఇస్తూముందుకు సాగుతున్నాం.

## లిక్కరు స్కాంలో రెండవ ప్రాథమిక చార్జిషీట్‌ను సిద్ధం చేసిన సిట్, ఎసిబి కోర్టులో దాఖలు

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో సిట్ రెండవ ప్రాథమిక చార్జిషీటును సిద్ధం చేసింది...విజయవాడ ఏసీబీ కోర్టులో రెండో ఛార్జ్ షీట్ దాఖలు సోమవారమే సిట్ దాఖలు చేసింది. రెండవ ఛార్జ్ షీట్‌లో ముగ్గురి పాత్రపై కీలక ఆధారాలను పొందుపరిచినట్లు అధికారులు పేర్కొన్నారు. లిక్కరు స్కామ్‌లో ఇప్పటికే కీలక నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పల కాల్ డేటా రికార్డు, గూగుల్ టేక్ అవుట్, ఇతర ల్యాప్‌టాప్‌లోని వివరాలను ఛార్జ్ షీట్‌లో జోడించినట్లు అధికారులు వెల్లడించారు. 200 పేజీలతో రెండో ఛార్జ్ షీట్‌ను రెడీ చేసినట్లు సిట్ అధికారులు తెలుపుతున్నారు. మద్యం విధానం మార్పు, సిండికేట్ సమావేశాలు, ముడుపుల వ్యవహార విషయంలో కూడా ఈ ముగ్గురి పాత్ర కీలకమని ఉందని సిట్ అధికారులు నిర్ధారించారు. మద్యం ముడుపులను ఎలా సేకరించాలి, ఎక్కడ దాచాలి, బ్లాక్‌ను వైట్‌గా ఎలా మార్చాలి... అనే అంశాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. మద్యం విధానం రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని పేర్కొన్నారు. మద్యం ముడుపులు ఎవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు.. ఎవరెవరికి చేరింది అనే అంశంపై కూడా వివరాలను సేకరించినట్లు తెలిపారు. విజయ్ సాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్‌లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు పలుమార్లు ధనుంజయ్ రెడ్డి హాజరు అయినట్టు గూగుల్ టేక్ అవుట్ సాక్ష్యాలన సిట్ పొందుపరిచినట్లు సమాచారం. ఈ ముడుపులలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలు కూడా కొంతవరకు సొమ్ములు వెనకేసుకున్నారని సిట్ వివరించింది.ఈ మొత్తాన్ని బినామీల పేర్లతో పెట్టుబడులు పెట్టారని.. దానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించినట్లు సిట్ చెప్పుకొచ్చింది. గత నెల జులై 19వ తేదీన 305 పేజీలతో తొలి ఛార్జ్ షీటు దాఖలు చేసినట్లు సిట్ గుర్తు చేసింది. మూడు ట్రంక్ పెట్టెల్లో ఛార్జ్ షీట్‌తో పాటు వివిధ డాక్యూమెంట్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, హార్డ్ డిస్కులను కూడా కోర్టుకు సమర్పించిన సిట్. మొదటి ఛార్జ్ షీట్ లో రాజ్ కేసిరెడ్డి ద్వారా ముడుపులు.



## ప్రజా సేవ ప్రయాణం నయనానందం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వేంద్రియానాం.. నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మిశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్షమీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. తొలి అడుగుగా 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి వారికి విశేష పూజలు..స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిఆలయ క్షేత్రపాలకుడిగా కొలువైయున్న శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణమాసం సోమవారం అశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామీవారిని దర్శించుకున్నారు. ఈశ్వరునికి ఎంతో ప్రీతికరమైన సోమవారం స్వామి అమ్మవార్లను వివిధ సుగంధ పుష్పలతో ఎంతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు కృష్ణ కుమార్ శర్మ మాట్లాడుతూ కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి దర్శనం అనంతరం క్షేత్రపాలకుడిగా ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి వారిని భక్తులు వచ్చి దర్శించుకుంటారు. శ్రావణమాసం సోమవారం కావడంతో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, విశేష పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఏడువారాలు నోము పూర్తి అయిన భక్తులు అష్టోత్తరపూజలు చేసుకుని శ్రీ వెంకటేశ్వరస్వామివారి దర్శనం అనంతరం అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అలాగే విశేశ్వరునికి అభిషేకం చేసుకునే భక్తులు భారీసంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం శివ నామ స్మరణతో మర్మోగింది. స్వామివారి



దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమం లో ఐ, సుబ్రహ్మణ్యం శర్మ,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 'హర్ ఘర్ తిరంగా'..ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి : ఎంపిడిఓ,వెంకట రామన్, తహశిల్దార్, రాజేశ్వరరావు

**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
భారతదేశం యొక్క స్వతంత్రమైన గుర్తింపును ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించడానికి ప్రతి ఇంటిలో జాతీయ జెండా ఎగరాలని ఎంపిడిఓ బి.కె. ఎస్.ఎస్.వెంకట రామన్ తహశిల్దార్, టి.ఆర్.రాజేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం, సోమవారం ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ తహశిల్దార్, టి.ఆర్.రాజేశ్వరరావు ఆధ్వ ర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీలో దేశభక్తిని ప్రేరేపించే లక్ష్యంతో ప్రజలలో జాతీయ పతాకం పట్ల గౌరవం పెంపొందించేందుకు స్లోగన్లు తెలియజేశారు. ఎంపిడిఓ బి.కె.ఎస్. ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగుర



వేయడం, భారతదేశం యొక్క జాతీయ గౌరవం, ఆత్మగౌరవాన్ని ప్రదర్శించడం, దేశభక్తిని, సమాజ బంధాలను పటిష్టం చేయడం అని తెలిపారు. "జాతీయ జెండా ఎగరవేయడం దేశ గౌరవాన్ని చాటడంతో పాటు, దేశభక్తి, సమాజ ఐక్యతకు సంకేతం" అని పేర్కొన్నారు. ఈ ర్యాలీని ఉద్దేశించి తహశిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు మాట్లాడుతూ దీని ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజల్లో దేశభక్తి మరియు ఐక్యతను మరింతగా పెంపొందించడమే లక్ష్యం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, మండల విద్యాశాఖాధికారి, పి.వి. ప్రసాద్ రావు మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఎ.ఎన్.యం.లు తదితరులు పాల్గొన్నారు.

# టఫే మాసే డైనాస్టార్ పోటీ విజేతల ఎంపిక

**కాకినాడ , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీ దారులలో ఒకటి మరియు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఫెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు అయిన ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే) తన మాసే డైనాస్టార్ పోటీ యొక్క రెండవ ఎడిషన్ సీజన్ 2025 ను విజయవంతంగా ముగించినట్టు వెల్లడించింది. టఫే మాసే డైనాస్టార్ పోటీ యొక్క సీజన్ 2 కోసం 26 రాష్ట్రాలు మరియు 5 కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 16 వేల కి పైగా అత్యధిక ఎంట్రీలను అందుకున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇది భారతదేశ వ్యవసాయ హృప్రదేశం యొక్క అద్భుతమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుం దన్నారు. ఈ ఎంట్రీల సమూహం నుండి, అస్సాం, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ అనే 7 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే 12 మంది ఫైనలిస్టులను ఎంపిక చేశామన్నారు. పాల్గొన్న వారిలో రైతులు, గ్రామీణ వ్యవస్థాపకులు మరియు ఉత్సాహభరితమైన వ్యవసాయ విద్యార్థులు ఉ న్నారని, వారు పునాదిస్థాయి ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన సంస్కృతిని ప్రదర్శిర్శించారన్నారు. ఇటీవల జరిగిన గ్రాండ్ ఫినాలేలో, అమ్మకాలు మరియు మార్కెటింగ్, ఆపరేషన్లు మరియు ఉ త్పత్తి నిర్వహణ పరిధుల నుండి పరిశ్రమ అనుభ వజ్ఞులతో కూడిన ప్రతిష్టాత్మక గ్రాండ్ జ్యూరీని కలిగి ఉందన్నారు. ఫైనలిస్టులను ఆవిష్కరణ, సాధ్యాసాధ్యాలు, సమర్థత, ఆదాయ ఉత్పత్తి సామర్థ్యం మరియు సామాజిక ప్రభావశీలతల అధారంగా మూల్యాంకనం చేశామని చెప్పారు. ప్రధాన అవార్డును ఐటీ ఉద్యోగి నుండి రైతుగా మారిన కర్ణాటకలోని బెల్గాం నివాసి అవినాష్ దేశాయ్ అందుకు న్నారని, మాసే ఫెర్గూసన్ డైనాట్రాక్ 241 శక్తితో నడిచే మొబైల్ స్లర్రీ డీవాటరింగ్ మెషిన్ కోసం ఆయన ఒక వినూత్న ఆలోచనను సమర్పించారన్నారు. ఆయనకు



దాదాపు రూ. 8.2 లక్షల విలువైన సరికొత్త ఎం ఎఫ్ 254 డైనా స్మార్ట్ 2 డబ్ల్యూ డీ ట్రాక్టర్ లభించిందన్నారు. రెండవ బహుమతి గా అస్సాంలోని హెూజై నివాసి అయిన ప్రతీక్ అగర్వాల్, మూడవ బహుమతిని పంజాబ్ లోని పాటియాలా నివాసి అయిన అమృత్ జోత్ సింగ్ పొందారని, వీరికి 8 గ్రాముల బంగారు నాణెం లభించిందన్నారు. జ్యూరీ ఛాయిస్ అవార్డును అస్సాంలోని కామ్ రూప్ మెట్రోపాలిటన్ నివాసి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ జయకుమార్ కరుప్పుసామికి లభించిందని,ఆయన బహుళార్థసాధక వ్యవసాయ యంత్రాన్ని ప్రతిపాదించారని, ఆయన 50 గ్రాముల వెండి నాణెం బహుమతిగా అందుకున్నారని చెప్పారు.

# 'ఛలో విజయవాడ'ను ఉద్యోగులు విజయవంతం చెయ్యాలి



**గోపాలపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ ఎంతో అవసరమని గోపాలపురం తహశీల్దార్ కె.అజయ్ బాబు అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని కోరారు. ఓపిఎస్ అమలు చెయ్యాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన చలో విజయవాడకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చలో విజయవాడకు సంబంధించిన గోడ పత్రికలను తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఏపిఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు మాట్లా డుతూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైన సీపీఎస్ గూర్చి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఉ ద్యోగులకి ఉరితాడులా మారిన సీపీఎస్ రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చెయ్యాలని కోరారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విషయంపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హరీష్, ఆర్ఐ నాగనునీత, డిప్యూటీ తహశీల్దార్ సాంబశివరావు, యూనియన్ నాయకులు నల్లరాజు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమలకి రెండు ఎలక్ట్రికల్ వాహనాలు బహుకరణ



**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త )**
ఏడువారాల వెంకన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రావులపాలెం మండలం ఊబలంకకు చెందిన జె ఎస్ ఎన్ రాజు కన్స్ట్రక్షన్స్ రూ.12 లక్షల విలువైన రెండు ఎలక్ట్రికల్ వాహనాలను కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయానికి సోమవారం అందజేసినట్లు డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు తెలి పారు. ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవంన శాసన సభ్యులు బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఈ వాహనాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలు జె ఎస్ ఎన్ రాజు కన్స్ట్రక్షన్స్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సీతానగరం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని రాపాక గ్రామం నుంచి మెట్టగంగాళమ్మ గుడి వరకు 1 కోటి 25 లక్షలతో బిటి రోడ్డు , కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామంలో రూ.95 లక్షలతో సీసీ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉండేదని కూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. 1 కోటి 60 లక్షల రూపాయలు కేటాయించి గుంతల రోడ్లను లేకుండా చేశామని, మరొక రూ.8 కోట్ల విలువైన పనులు మంజూరు దశలో ఉన్నాయన్నారు. తొర్రేడు - చినకొండేపూడి రోడ్డు నిర్మాణ పనులను ఆపడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, కాంట్రాక్టర్ వైసిపి బినామీ అని, రోడ్డు వేయకుండా ఇబ్బందులకు



గురి చేస్తున్నారన్నారు. కోర్టు పరిధిలో ఉన్న పనులను నిలిపివేసి, మిగిలిన రోడ్డును పూర్తి చేస్తున్నామని కానీ కొందరు కావాలనే ఈ విషయంలో రాజకీయం చేస్తు న్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల తెలిపారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా, కారిచర్ల విజయ శంకర్, మట్ట వెంకటేశ్వరరావు, చంద్రు బుజ్జి, కాంద్రు శేఖర్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం పాక్షికంగా ధ్వంసం

**అంబాజీపేట , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామపంచాయతీ పరిధిలోని కాకరవారిపేటలో దేశ తొలి ఉ ప ప్రధాని బాబూ జగ్జీవనరామ్ విగ్రహం స్వల్పంగా ధ్వంసం అయినట్లు స్థానికు లు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహనరావు, పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు,ఎస్ఐ కె.చిరం జీవిలు సంఘటన స్థలాన్ని సోమవారం పరిశీలించారు. విగ్రహం ధ్వంసం ఘటనపై పోలీసులు స్థానికులతో చర్చించారు. సంఘటనపై దర్యాప్తు చేపడతా మని పోలీసులు తెలిపారు. డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌ను సేకరించారు. అనంతరం జగ్జీవన్ రామ్ విగ్రహానికి మరమ్మత్తులు చేపట్టి పాలాభిషేకం చేసి విగ్రహానికి పూలమాలలు వేసినట్లు తెలిసింది.అయితే విషయాన్ని బయటకు వెళ్లకుండా ఇటు స్థానికులు, అటు పోలీసులు గోప్యంగా ఉంచారు.



# భారతీయ కాపు సేన జిల్లా ఉపాధ్యక్షులుగా వీర భద్రరావు నియామకం



**కాకినాడ రూరల్ , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
భారతీయ కాపు సేన కాకినాడ జిల్లా ఉ పాధ్యక్షులుగా మాధవరపు వీరభద్రరావును నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు కాలవ వెంకటేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లా అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ బాబు, ప్రధాన కార్యదర్శి పాతాళ శ్రీనివాస్, కాకినాడ జిల్లా అధ్యక్షుడు పిడక శేషు ఆధ్వర్యంలో కాకినాడ గైగలపాడు విడిదిల్లు గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన భారతీయ కాపు సేన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు కన్నా, రాష్ట్ర అధ్యక్షులుగరగ శ్రీ విజయ భాస్కరరావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం వారిని దుస్సాలువతో పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోరమండల్ కాం ట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో కార్మిక నాయ కుడిగా పనిచేస్తున్న మాధవరపు వీరభద్రరావు ను కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు నియామక పత్రం అందజేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భద్ర రావు మాట్లా డుతూ కాపు జాతి అభ్యున్నతి కోసం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కాపు సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిళా కాపు నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నెహ్రూ కు వినతిపత్రం అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు



**జగ్గంపేట , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాకినాడ జిల్లా తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ సభ్యులందరూ కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ని కలిసి తమ సమస్యల పరిష్కారంకై వినతిపత్రం అందజేశారు. వైద్యారోగ్య శాఖలోని క్షేత్రస్థాయిలో సిబ్బంది , ఏఎన్ఎం లు ఎఫ్ ఆర్ ఎస్ వల్ల పడుతున్న ఇబ్బందులు తెలియజేసి దాని నుంచి తప్పించాలని, సచివాలయం లో ఏఎన్ఎం ల కు వైద్యారోగ్య శాఖ విధులు కాకుండా మిగతా శాఖ ల విధులు నుండి తప్పించాలాన్నారు. అలాగే సెకండ్ ఏఎన్ఎం లు చాలా కాలం నుండి జీతాలు పెంచకుండానే పనిచేస్తున్నారు. కాబట్టి వాళ్లకి జీతాలు పెంచాలని ఎమ్మెల్యేని కోరారు. చాలా మంది ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ (స్టాఫ్ నర్స్) ట్రైనింగ్ అయ్యి ఉన్నారు .వాళ్ళకి స్టాఫ్ నర్సులుగా ప్రమోషన్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు, కే శ్రీనివాస్ , రాజా, ప్రకాష్, వై శ్రీను, ఎస్ కే వి డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాల పరీక్షల్లో ప్రథమ బహుమతి



**అంబాజీపేట , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
శృంగేరి శారదా పీఠంలో జరిగిన భగవద్గీత శ్లోకాల పరీక్షల్లో అంబాజీపేటకు చెందిన దొండపాటి విశాలాక్షి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈనెల 10న ఆల్ ఇండియా లెవెల్ కాంపిటీషన్లో భాగంగా శారదాపీఠంలో ప్రతి వారం నిర్వహించే పోటీలో విశాలాక్షితో పాటు13 మంది ప్రథమ స్థానంలో నిలిచారు. వీరందరికీ శారదాపీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి చేతుల మీదుగా రూ.21 వేలు నగదు, సర్టిఫికెట్, స్వామివారి ఫోటో అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా విశాలాక్షి మాట్లాడుతూ శృంగేరి శారదా పీఠంలో ప్రతివారం భగవద్గీత శ్లోకాలపై పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. సుమారు 20 నిమిషాల పాటు శారదా పీఠంలోని 'గురునివాస్' జరిగే ఈ పోటీలలో భగవద్గీత 18 అధ్యాయాలలోని 700 శ్లోకాలలో వారు అడిగిన శ్లోకాలను తడబాటు,తప్పులు లేకుండా చెప్పాలన్నారు. ఈ పోటీలో 15 మంది సభ్యులు పాల్గొంటారని,13 మంది సభ్యులు ఉత్తీర్ణులయ్యారని, వీరిలో తమ బృందానికి చెందిన 10 మంది సభ్యులు ఉన్నామన్నారు. శృంగేరి శారదా పీఠంలో జరిగే భగవద్గీత శ్లోకాల పరీక్షల్లో పాల్గొనేందుకు ఏడాది ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.తాము గత ఏడాది డిసెంబరు 26న దరఖాస్తు చేసుకున్నామని, ఎనిమిది నెలలకే శారదాపీఠం నుండి ఆహ్వానం వచ్చిందన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో మైసూరు దత్త పీఠంలో జరిగిన భగవద్గీత శ్లోకాల పరీక్షల్లో తమ బృందానికి బంగారు పతకం లభించిందని, ఆ పరీక్ష ఆన్లైన్లో జరిగిందన్నారు. అంబాజీపేటకు చెందిన పాబోలు శ్రీరామచంద్రమూర్తి (రేడియో రాంబాబు) కుమార్తె విశాలాక్షిది మెట్టినిల్లు రావులపాలెం.భగవద్గీత శ్లోకాల పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విశాలాక్షిని ఆర్యవైశ్య మహిళలతో పాటు పలువురు అభినందించారు.


**ధర్మకర్తల నియామకము కొరకు ప్రకటన**

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న **శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క నూతన ధర్మకర్తల మండలి నియమించుటకు** గాను శ్రీయుత కమీషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, గొల్లపూడి వారి L.Dis.No.B1/COE-12024 (31)/8/2025, తేది: 08-08-2025 ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసినందున ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులను ఫారం-II ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 20 రోజులలోగా అనగా ది. 28-08-2025 లోపుగా ఈ కార్యాలయము పనిచేయు వేళలలో ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
నల్లం సూర్య చక్రధరరావు,
డిప్యూటీ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి,
శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, వాడపల్లి.

తేది: 09-08-2025
స్థలం: వాడపల్లి.


# ఒమ్మంగి సొసైటీ అధ్యక్షులుగా సత్యంశెట్టి సీతారామం ప్రమాణ స్వీకారం

**ప్రత్తిపాడు , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :**
మండలంలో ఒమ్మంగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం ఈ సోమవారం సాయం త్రం స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ మరియు కూటమి నాయకులు సమక్షంలో ఘనంగా జరిగింది. సహకార సంఘం అధ్యక్షులుగా సత్యంశెట్టి సీతారామం (తెలుగుదేశం), సభ్యులుగా కొప్పన శ్రీనివాసరావు(జనసేన), దేవర రామకృష్ణ యాదవ్ (భాజపా) ప్రమాణ స్వీకారం చేసి బాధ్యత లు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్య ప్రభ విచ్చేసి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘంలోని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల రాయితీలను సక్రమంగా అందించడంతో పాటు సకాలంలో రుణాలు అందించే విధంగా నూతన కార్యవర్గ కమిటీ కృషి చేయాలని సూచిం చారు. రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి త్రిసభ్య కమిటీ లను ఏర్పా టు చేయడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యం మేరకు కమిటీ సభ్యులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం శెట్టి సీతారామం మాట్లాడుతూ శాసనసభ్యురాలు తనపై నమ్మకంతో నియమించిన ఈ పదవికి నూటికి నూరుపాళ్ళు న్యాయం చేస్తా



నని.. అభివృద్ధి దశలో వొమ్మంగి సొసైటీని మండలంలో ముం దంజలో ఉంచుతానని తెలిపారు.. సాగునీటి కాలు వలను విస్తరించి పొమ్మంగి రాచపల్లి రైతులకు సాగునీటి సదుపాయాన్ని కల్పించవలసిందిగా శాసనసభ్యురాలిని కోరారు. పలువురు కూటమి నాయకులు ప్రసంగిస్తూ కూటమి పాలనలో రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో రైతులకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న సత్యంశెట్టి సీతారామమును వొమ్మంగి సొసైటీ చైర్మన్గా నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకర సోమరాజు, తెదేపా నాయకులు యాళ్ల జగదీష్ , బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సింగిల్దేవి సత్యరాజు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ళ అప్పారావు ,ఉ త్తరకంచి సర్పంచ్ మంతెన శ్రీను, ధర్మవరం సొసైటీ చైర్మన్ దాసం శేషరావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పన నాని, జనసేన మండల అధ్యక్షులు రామకుర్తి కామేష్ తదితర కుటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలుతెలిపారు.

# శ్రీ పార్వతి వీరేశ్వరస్వామికి వెండి ఆభరణాలు బహూకరణ



**అంబాజీపేట , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ పార్వతి వీరేశ్వరస్వామి వారికి దాతలు వెండి కిరీటం, వక్షస్థలంను సోమవారం బహుకరించారు. గంగలకుర్రుకు చెందిన తనికెళ్ల సోమసూర్యసుబ్రహ్మణ్య విశ్వేశ్వరరావు కుమారులు వెంకట సత్యసూర్య నాగభూషణం-లక్ష్మి సూర్యపద్మ, తనికెళ్ల రామలక్ష్మి నరసింహమూర్తి-పద్మావతి దంపతులు,దుర్గా విశ్వనాథం, ఉమాభానులు రూ.1.50 లక్షలతో సమకూర్చిన వెండి కిరీటం, వక్షస్థలంలను పార్వతి వీరేశ్వరస్వామి ఆలయ నిర్వహకులకు అందజేశారు. అంతకుముందు వెండి ఆభరణాలకు ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళీ సూర్యకామేష్ ప్రత్యేక పూజలు, సంప్రోక్షణ నిర్వహించి స్వామివార్లకు అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** అతి పురాతనఆలయం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ,గోపాల స్వామి వారి ఆలయానికి సోమవారం భారీ సంఖ్య లో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనం తరం స్వామి వారి సన్నిధిలో జరిగే నిత్యాన్న దానంలో అన్నప్రసాదాలు స్వీకరించారు. కొవ్వూరు చెందిన చామర్తి నాగ కుమార్ అనురాధ దంపతులు శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.10,116 వేలు .విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనాలు అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు , శ్రీ స్వామి వారి చిత్రపటం,ప్రసాదాలను అందజేశారు

# హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**సీతానగరం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** సీతానగరం మండలంలోని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మునికూడలిలో పెట్రోల్ బంక్ వద్ద నుంచి సీతానగరం బస్టాండ్ సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ కీర్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తామని, ఈ మాటపై తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాపాక వెంకటలక్ష్మి, మట్టాడి రమణ, మద్దాల కొండలరావు, దాసరి సుబ్బారావు, పెరుగు శ్రీను, బాలయోగి, తదితరులు పాల్గొన్నారు.

# కలియుగదైవం వాడపల్లి వెంకన్నకు అష్టోత్తరపూజలు



- భక్తుల గోవిందనామస్మరణతో మర్మోగిన వాడపల్లి క్షేత్రం
- స్వామివారి ఒక్కరోజు ఆదాయం.రూ,4,55,లక్షలు

**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం సోమవారం వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో మర్మోగింది. స్వామివారికి ఉదయం మేల్కొలుపు ఐశ్వర్య లక్ష్మి హెూమం గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చకులు, ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. వివిధ సేవల ద్వారా స్వామీవారికి రూ,4,55,813/-లు ఆదాయం సమాకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.

# పలు కేసులలో ముద్దాయిలుగా ఉన్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** 301 గ్రాముల బంగారము, 7 కేజీల వెండి వస్తువులు మరియు 5 లక్షల రూపాయల విలువ చేసే గృహెూపకరణములు మొత్తంగా 42 లక్షల రూపాయల చోరీ సొత్తును ముద్దాయిల వద్ద నుండి తూర్పుగోదావరి జిల్లా పోలీసులు రికవరీ చేశారు .కేసు వివరములు మీడియాకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వెల్లడించారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలంకి చెందిన గరిమెళ్ళ పవన్ శర్మ తన కుటుంబముతో కలసి గత నెల 15న ఉదయం 10-00 గంటలకు, శ్రీశైలం ఆలయానికి ఇంటికి తాళాలు వేసి, బయలుదేరి వెల్లినారు. ఆ తర్వాత 20న ఉదయం 7 గంటలకు, వారి ఇంటికి వచ్చి చూచేసరికి వారి ఇంటి గేటు తాళం పగలుకొట్టి విరిగిపోయి ఉన్నది. ఇంటిలోపల చూడగా ఇంటి తలుపు తాళం పగలు కొట్టి ఉన్నది. వారి ఇంటి గదిలోని రెండు ఇనుప బీరువాలు తలుపులు పగలగొట్టబడి, బీరువాలోని సామానులు చిందర వందరగా లాగేసి, ఉండి, బీరువాలలో దాచుకున్న బంగారు వస్తువులు 18 కాసులు మరియు వెండి వస్తువులు సుమారు 3 ½ కిలోల వెండి వస్తువులు, మరియు డబ్బులు రూ10,000లు ఎవరో గుర్తు తెలియని దొంగలు తాళము పగులకొట్టి, లోనికి ప్రవేశించి అపహరించుకొని పోయినారు.దీనిపై క్ర.సం.. 287,2025, యు లు:331(3),305(ఒక) బిఎన్ఎస్. గా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభిం చామన్నారు.ఈ కేసులో నేరస్తుల గురించి రాజానగరం పోలీసు లు గాలింపు చర్యలు ముమ్మరం చేసి రాజానగరం ఇన్స్పెక్టర్ కి వచ్చిన ఖచ్చితమైన సమాచారము మేరకు వారి సిబ్బంది స్పెషల్ టీంలతో వెళ్లి కొంతమూరు కి చెందిన వేమగిరి హరీష్,మోర్త వెంకటేష్, ఇంద్ర పాలెం కు చెందిన తణుకు దుర్గాప్రసాద్ అరెస్ట్ చేయబడ్డారు. తొర్రేడు గ్రామానికి చెందిన బండిధర్మరాజును అరెస్టు చేశామన్నారు. రాజానగరం పి.ఎస్. కేసుల్లో ఇంకను కేసు ప్రాపర్టీలను తాకట్టు పెట్టించిన ముద్దాయిలు గున్నూరి అశోక్, రాజేష్ అనువారిని అరెస్ట్ చేయవలసి ఉన్నది. బంగారపు వస్తువులు 18 కాసులు, వెండి వస్తువులు 3 కేజీలు గల వస్తువులు, ఒక గ్లాంజా కారు, ఈ కేసులో సీజ్ చేసినారు. వివిధ జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు సంబందించిన వివిధ కేసుల్లోని ప్రాపర్టీలను బంగారం, వెండి నగలను, ఎసి లను, మంచాలను, ఫ్రిడ్జిలను, అలాగే కంచు సామాన్లను. టీవీ లను, రికవరీ చేసి సీజ్ చేసామన్నారు. ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., ఆదేశాలతో, నార్త్ జోన్ డి.ఎస్.పి శ్రీకాంత్ పర్యవేక్షణలో కేసును రాజానగరం ఇన్స్పెక్టర్ ప్రసన్న వీరయ్య గౌడ్ దర్యాప్తు చేయుచున్నారు.



## ప్రధాని మోడీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ రూరల్ , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీని రాజ్యసభ సభ్యుడు ఎంపీ సానా సతీష్‌బాబు సోమవారం న్యూఢిల్లీ లో మర్యాద పూర్వకంగా కలిశారు.అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసినందుకు,దేశ భద్రత పట్ల ఆయన కట్టుబాటు,ఆపరేషన్ సిందూర్ విజయ వంతం కావడం పై అభినందనలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుండి మరింత సహాయం అందించమని ప్రధాని మోడీ ను కోరారు. ఈ సంద ర్భంగా కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్‌తో పాటు సహచర ఎంపీలు పాల్గొన్నారు.

# 25 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



**రాజమహేంద్రవరం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్న 25 టన్నుల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా విజిలెన్స్, పౌరసంబంధాలు, రవాణా శాఖ అధికారులు దాడులు చేసి జాతీయ రహదారి పాలచర్ల సమీపంలో చెరుకూరి క్రషర్ సమీపంలో సోమవారం పట్టుకున్నారు. లారీలో నల్లజర్ల నుండి కాకినాడ పోర్ట్ కు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు చేస్తుండగారేషన్ బియ్యంగా గుర్తించారు. గత నెలలో 6ఎ కేసు నమోదు చేయగా గ్రామానికి తీసుకుని వెలుతున్నట్లు బియ్యం యజమాని చెప్పాడని అధికారులు తెలిపారు. దీనిని కాకినాడ జిల్లా కలెక్టర్ ధృవీకరణ చేయాల్సి ఉందన్నారు. రికార్డులు పరిశీలించి ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం లారీ డ్రైవర్ అరెస్టు చేసి కేసు నమోదు చేశామని బియ్యం విలువ రూ.11 లక్షల 50 వేలు, లారీ విలువ రూ 10 లక్షలు ఉంటుందని తెలిపారు. దీనిలో విజలెన్స్ డిఎస్పి, ఇన్స్పెక్టర్, విజిలెన్స్ తహ సీల్దార్ పవన్ కుమార్, సహాయ పౌర సరఫరాల అధికారి నాగాంజనేయులు, మండల పౌర సరఫరాల అధికారి గులుగూరి బాపిరాజు, రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు, టెక్నీకల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# కిర్లంపూడి లో హర్ ఘర్ తిరంగా..ముఖ్యఅతిథిగా దాట్ల కృష్ణ వర్మ



**కిర్లంపూడి , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో జగ్గంపేట బిజెపి ఇంచార్జి, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ ముఖ్య అతిథిగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభినయ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్ నుండి కిర్లంపూడి సెంటర్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కిర్లంపూడి మండల ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు,బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ,బిజెపి ప్రధాన కార్యదర్శి ఐవివి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు బోవనగిరి కాశీ విశ్వనాథం, దొడ్డ అప్పారావు,పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు,పెంటకోట సత్యనారాయణ,అతికంశెట్టి సత్యనారాయణ,యల్లపు సూర్యనారాయణ,రాసంశెట్టి రాజా,జలసూత్రపు శ్రీను, విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీను,విద్యార్థిని విద్యార్థులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి అభివృద్దే..ద్యేయంగా ప్రణాళికలు..
## నిరంతర కృషివలుడు : డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు



**ఆత్రేయపురం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** రాష్ట్రంలో ప్రముఖ దేవాలయంగా పేరుగాంచిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం రోజురోజుకు అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది. వారం వారం భక్తులు తాకిడి పెరుగుతూ ఉండటంతో భక్తులు తాకిడికి అనుగుణంగా దేవాలయంలో అనేక మార్పులు చేర్పులు చేస్తూ భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ అనుక్షణం అభివృద్దే ప్రధానంగా పనులు చేయిస్తూ ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ముందుకు వెళ్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా సౌకర్యాలు కల్పనలో వెనకబడిన దేవాలయాన్ని కూటమి ప్రభుత్వం రాకతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు ఆదేశాలతో ముందుండి నడిపిస్తున్నారు. అంతే కాకుండా గత ఎనిమిది నెలల క్రితం ఈ ఆలయానికి డిప్యూటీ కమిషనర్ గా వచ్చిన నల్లం సూర్య చక్రధర్ రావు తనదైన శైలిలో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతూ గత ఎనిమిది నెలలుగా ఎన్నో మార్పులు చేసి భక్తుల సౌకర్యాలను మెరుగు పరచడంలో సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం భక్తుల దర్శనాలు వేగవంతంగా అవడానికి అనుగుణంగా ఆలయ ద్వారాలు వెడల్పు చేయిస్తూ అలాగే భక్తులు ప్రదక్షణలకు అడ్డుగా ఉండి నిరుపయోగంగా ఉన్న స్వాతంత్ర సమరయోధుల స్తూపాన్ని భక్తులకు అందరికీ కనిపించేలా అక్కడ నుంచి వేరే చోటకు మారుస్తూ ఆ స్తూపన్ని ఒక ల్యాండ్ మార్క్ చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. కోనేరు పనులను త్వరితగతిన చేయించాలని సూచనలిస్తూ నిత్యం ఆలయ అభివృద్ధి పనుల్లోనే తలమునకలై ఉన్నారు. డిప్యూటీ కమిషనర్. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రథమ ద్వారాలు వెడల్పు, కోనేరు అభివృద్ధి పనులు, స్వాతంత్ర సమరయోధుల స్తూపం తరలింపు పనులను సోమవారం దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అక్కడ సిబ్బందిని ఆదేశించారు.



# రామాలయమునకు ఎంఎంఆర్ ట్రస్ట్ విరాళం..ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహెూత్సవంలో మురళి రాజు



**ప్రత్తిపాడు , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** మండలం పొదురుపాక గిరిజన గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహెూత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు పాల్గొని గణపతి, కోదండరాముల దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులకు తమ ట్రస్ట్ తరపున రూ. 10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ గిరిజన గ్రామంలో రాముల వారి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహెూత్సవంలో గ్రామస్తులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాడు మండలం యూత్ అధ్యక్షులు చందక నాని, మేకల చంటిబాబు,విత్తనాల నాగేశ్వరరావు,గుల్లపల్లి వీర వేణి,గుల్లపల్లి రాజబాబు, పోదురుపాక గ్రామం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గొట్టుపల్లి చిన్నోడు,ఒమ్మంగి గ్రామ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు,సొముల బాబురావు,దారా నూకరాజు, సొమాల భూలక్ష్మి,కస్తూరి శేషమ్మ,గొట్టుపల్లి రాజమ్మ, మణికమ్మ,చీడిపల్లి లక్ష్మి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరావు,జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, స్థానికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ లో ముగిసిన అంతరాష్ట్ర ఖో-ఖో పోటీలు




**శంఖవరం , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** గత మూడు రోజులుగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు నిర్వహిస్తున్న సీబీఎస్ఈ క్లస్టర్-7 తెలుగు రాష్ట్రాల బాల బాలికల క్రీడల పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు ఉత్సవంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ. అంతరాష్ట్ర ఖో - ఖో ఛాంపియన్ షిప్ పోటీలలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 180 కి పైగా జట్లు, 2000 మంది క్రీడాకారులు ఈ పోటీలనందు ఎంతో ఉత్సాహం గా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు చదివితేనే తెలివైన వారు కాదు. లేదంటే తెలివి తక్కువ వారు కాదన్నారు. 3 రోజుల నుండి సుదూర ప్రాంతాల నుండి గెలుపే లక్ష్యంగా ఆడి గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిత్యం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. క్రీడలకు చదువుతో పాటుగా ప్రాధాన్యమిస్తున్న ఈ విద్యార్థిలు మంచి శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ధైర్యం పొందడమే కాకుండా గెలుపు ఓటమిలను సమాన దృష్టితో చూసే ఆలోచనా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ పోటీల నందు ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో సి బి ఎస్ ఈ పరిశీలకులు సిహెచ్. ఎల్.ఎమ్ శ్రీనివాస్, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎమ్. అపర్ణ, వివిధ ప్రాంతాలనుండి హాజరైన విద్యార్థులు, కోచ్ లు, మేనేజర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:**

అండర్ - 19 బాలికల విభాగంలో : ప్రథమ స్థానం : సిస్టర్ నివేదిత స్కూల్, హైదరాబాద్. ద్వితీయ స్థానం : వెరిటాస్ సైనిక్ స్కూల్, తిరుపతి. అండర్ - 19 బాలుర విభాగంలో : ప్రథమ స్థానం: వెరిటాస్ సైనిక్ స్కూల్, తిరుపతి. ద్వితీయ స్థానం: ఫార్చ్యూన్ బటర్ఫ్లై స్కూల్, మహబూబ్ నగర్. ..అండర్ - 17 బాలికల విభాగంలో : ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట. ద్వితీయ స్థానం: మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అనంతపూర్. అండర్ - 17 బాలుర విభాగంలో : ప్రథమ స్థానం: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట ద్వితీయ స్థానం: ఎకార్డ్ స్కూల్, తిరుపతి.....అండర్ - 14 బాలికల విభాగంలో : ప్రథమ స్థానం: హీల్ స్కూల్, నరసింగపాలెం,కృష్ణా జిల్లా , ద్వితీయ స్థానం : సూర్యా అకాడమీ స్కూల్, హైదరాబాద్...అండర్ - 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట ద్వితీయ స్థానం :ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్, మెహబూబ్ నగర్.

# దేశభక్తిని పెంపొందించడమే బీజేపీ లక్ష్యం



**మామిడికుదురు , ఆగష్టు 11 , ( ప్రభాతవార్త ) :** ప్రతీ భారతీయుడి లో దేశ భక్తిని పెంపొందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బైరిశెట్టి దుర్గా రామకృష్ణ పేర్కొన్నారు.సోమవారం మామిడికుదురులో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.స్థానిక దీప్తి పాఠశాల నుండి బస్ స్టాండ్ కూడలి వరకు ర్యాలీ జరిగింది. జాతీయ పతాకాలను చేతపట్టి వందేమాతరం, భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మెండా ఆది నారాయణ ,కంకిపాటి సుబ్బారావు,గాడి సత్తిబాబు,వేగి వెంకటేశ్వర రావు,అడపా వెంకటరత్నం,కోటిపల్లి సాయిబాబు,షంషు సాదిక్,నక్కా త్రిలోచన రావు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వర్షాల్లో సంరక్షణకు..



వర్షాన్ని ఆస్వాదించడమంటే ఎవరికైనా ఇష్టమే! అయితే దీని వల్ల అందం పై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు. ఎందు కంటే అప్పటికప్పుడే వర్షం పడడం, ఎండగా ఉండటం, హ్యుమిడిటీ స్థాయిలు ఎక్కువ కావడం.. ఇలా వెను వెంటనే మారే వాతా వరణం దెబ్బతీస్తాయి. అయితే కొన్ని ఫేస్ ప్యాక్‌లు వేసుకోవడం వల్ల ఈ కాలంలో వర్షాన్ని సంరక్షించుకోవచ్చంటున్నారు నిపుణులు.

**రోజ్‌వాటర్‌తో...** పావుకప్పు రోజ్‌వాటర్‌ని తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ చందనం పొడి, పావు చెంచా పసుపుని జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల, పొక్కులు.. ట్యానింగ్ తొలగిపోయి ముఖం నిగారింపును సంతరించుకుంటుంది. పసుపు, చందనంలో ఉన్న గుణాలు చర్మ సంబంధిత అలర్జీలు రాకుండా చేస్తాయి.

**గ్రీన్ టీతో...** రెండు టేబుల్ స్పూన్ గ్రీన్ టీ పొడి తీసుకోవాలి. దీనికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, రెండు చుక్కల బాదం నూనె వేసి బాగా కలిసే వరకు బ్లెండర్లో వేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమంలో బాదం నూనెకు బదులు మీ చర్మతత్వానికి సరిపడే ఇతర అత్యవసర నూనెలను కూడా ఉపయోగించవచ్చు. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు 'దరిచేరవు' అంటున్నారు నిపుణులు.

**పుదీనాతో...** గుప్పెడు పుదీనా ఆకులను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. అరటిపండులో సగ భాగాన్ని తీసుకొని దాన్ని కూడా మెత్తగా చేసుకోవాలి. ఈ ఉత్పత్తులను బ్లెండర్‌లో వేసి పేస్ట్‌గా చేసుకొని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఫేస్‌ప్యాక్ బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. అరటి చర్మానికి పోషణనిచ్చి తేమను కోల్పో కుండా చేస్తుంది. అలాగే చర్మం నుంచి వర్షాన్ని రక్షించే గుణాలు పుదీనాలో ఉన్నాయి.

**ముల్లంగితో..** ముల్లంగిలో సగభాగం తీసుకొని దాన్ని మెత్తని పేస్ట్ చేసుకోవాలి. దీనికి కొద్దిగా నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని పది నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. అనంతరం గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖ చర్మానికి రక్తప్రసరణ బాగా జరుగుతుంది.

**కోడిగుడ్డు తెల్లసొనతో...** గుడ్డులోని తెల్లసొనకు చెంచా తేనె జత చేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి దట్టంగా పట్టించాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం క్లెన్సర్‌గా పనిచేసి ముఖాన్ని శుభ్రం చేస్తుంది. జిడ్డుదనాన్ని తగ్గిస్తుంది.

# మహిళా సర్పంచ్‌లకు ఢిల్లీ పిలుపు !

**ఢిల్లీలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. దేశ సైనిక శక్తినీ, సాంస్కృతిని విశిష్టతల్నీ ప్రపంచానికి చూపే సంబరం. ఎర్రకోట వేదికగా జరిగే ఈ ఉత్సవాలకి ప్రత్యేక ఆహ్వానం అందుకుని గొప్ప గౌరవం పొందారీ మహిళలు. గ్రామ సర్పంచ్‌లుగా తమ పల్లెల్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకుగాను, ఆగస్టు 15న పతీ సమేతంగా ఢిల్లీ రావాలంటూ కేంద్రం నుంచి పిలుపు అందుకున్నారు.**

**సర్పంచ్ అవ్వడం నాన్న కల..** ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్లపాడు గ్రామం దాసరి శిల్ప సౌందర్యది. ఎమ్‌కాం చదువుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం కూడా వచ్చింది. కానీ, 2021 సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావడంతో ఉద్యోగం వదిలేశారామె. 'విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి.



అప్పుడే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచేది' అని శిల్ప నాన్న రమేష్ ఎప్పుడూ చెబుతుండేవారట. ఆయన సర్పంచ్ అయ్యి గ్రామానికి సేవచేయాలనుకున్నారు. ప్రయత్నించి విఫలమ య్యారట. ఆయన కోరిక నేరవేర్చడం కోసమే ఆమె ఎన్నికల్లో జరిగింది. కానీ, 'నామినేషన్ వేయడానికి రాజకీయ, సామాజిక ఇబ్బందులు చాలానే ఎదుర్కొన్నా' అంటారామె. 'గ్రామస్థుల ప్రోత్సాహంతో గెలిచినా బెది రింపులు తగ్గలేదు. అయినా మొదట్నుంచీ అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేదాన్ని. దాని ఫలితమే... సిమెంటు అంతర్గత రోడ్లు, కాలవల నిర్మాణానికి రూ.కోటికి పైగా వెచ్చించి, పనులు చేయించారు. ఎప్పట్నుంచో ఉన్న వీధి దీపాల సమస్యను పరిష్క రించా. వర్షపు నీటి నిల్వకి ఇంకుడు గుంతలు తవ్వించా. క్యాన్సర్‌ను ఓడించిన... నటి గౌతమితో మా గ్రామంలో క్యాన్సర్ అవగాహన సదస్సును కలిసి నిర్వహించా' అంటారు శిల్ప.

**ఏడాదిలో రెండోసారి ....**

గుంటూరు జిల్లా తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామ సర్పంచ్ పాలడుగు జయనాగలక్ష్మి ఢిల్లీ నుంచి పిలుపు అందుకోవ డం ఇది రెండోసారి. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా కేంద్ర పంచాయతీరాజ్ విభాగాల వేడుకలకు ఆహ్వానం అందింది. కేంద్ర పథకాలతోపాటు ఇతర అంశాల్లో ఉత్తమ పనితీరుగానూ సర్పంచుల ఎంపిక వేడుకల్లో పురస్కారాలు అందుకున్నారు. ఇప్పుడు స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కానున్నారు. 2021లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన నాగలక్ష్మి... నిత్యం ప్రజల సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి కృషి చేశారు. గ్రామంలో పలు దేవాలయాల అభివృద్ధి పనుల్లో భాగస్వాములయ్యారు. హిందూ శ్మశాన వాటికలో నిర్మాణ పనులు, కర్మల భవనం ఏర్పాటు, బస్టాప్ నిర్మాణం, ఆరు ధోబీ ఘాట్లను అందుబాటులోకి తీసుకురావడం, ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు పనులను సొంత నిధులు, మిత్రులు, దాతల సహకారంతో పూర్తి చేశారు. క్రమం తప్పక ఉచిత ఆరోగ్య శిబిరాలు ఉన్నారు. రూ.4 కోట్ల ప్రభుత్వ నిధులతో రోడ్లు, కాలువలు నిర్మించారు. ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వడంతో పాటు స్వచ్ఛతలోనూ గ్రామాన్ని ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెబుతారు నాగలక్ష్మి.



**పెద్ద కూతురిలా ఉండాలని..**

అనుకోని పరిస్థితుల్లో సర్పంచ్ పోటీ చేయవలసి వచ్చినా... తనకు దక్కినందుకు ఇక అనుకోకుండా సద్వినియోగపరచుకోవాలను కున్నారు. శ్రీసత్యసాయి జిల్లా, గొట్లూరు గ్రామ సర్పంచ్ పిట్టా నరసమ్మ. ఉమ్మడి జిల్లాలోనే మొదటి బహి రంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామం గొట్లూరు. జిల్లాలో స్వచ్ఛత కార్య క్రమాలు చేపట్టాలంటే ఈ గ్రామంలోనే పంచాయతీ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఆ పేరుని అలానే కొనసాగించాలను కున్నారు నరసమ్మ. 'జీ ఫర్ గొట్లూరు జీ ఫర్ గ్రీన్ జాన విలేజ్ నినాదంతో...



చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ గ్రామంలోని 'చెత్త నుంచి సంపద' తోట తయారైన సేంద్రియ ఎరువుకు మంచి డిమాండ్ ఉంటుంది. ఇదేకాదు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమై బిన్‌బ్యాగ్ పద్ధతిని వివరించడంతోపాటుతో ప్రభుత్వ నిధులతో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. సుమారు రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చుచేసి గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. సురక్షిత మంచినీటి సరఫరాకు రూ.20 లక్షల నిధులు, ప్రభుత్వ పాఠశాల లో రూ.3లక్షలుతో ఖర్చుచేసి వంటగదులను నిర్మించారు. 'సర్పంచ్.. అంటే అదేదో పదవిగా భావించలేదు. ఊరికి పెద్ద కూతురిలా ఉండాలనుకున్నానంతే. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నా. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. స్వాతంత్ర్య వేడుకలకు హాజరు కాబోతున్నం దుకు చాలా సంతోషంలా ఉంది అంటున్నారు నరసమ్మ.

**చెక్‌డ్యామ్‌తో జలపాతాన్ని సృష్టించి...**

గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని తపించేవారు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సర్పంచ్ సి. సుజాతమ్మ. 2013, 2021ల్లోనూ సర్పంచ్‌గా ఎన్నికైన ఈమె. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూశారు. గ్రామంలో సీసీ రోడ్లు, చెత్త నుంచి సంపద సృష్టించే సదుపాయం, రక్షిత మంచినీటి సరఫరా, గర్భిణులు, బాలింతలు, శిశువులకు పౌష్టికా హారం... తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ గ్రామ శివారులో ఉన్న కొండ మధ్యలో అర కిలోమీటరు పొడవున భారీ చీలిక ఉంది. ఆ చీలికకు అడ్డంగా 60 ఎత్తైన కాంక్రీటు గోడ నిర్మించి దాన్ని చెక్ డ్యామ్‌లో రూపొందించారు. వర్షం కురిసినప్పుడు ఆ చీలికలో భారీగా నీరు చేరుతోంది. ఆ నీరు సుమారు 150 ఎకరాల సాగుకు ఉపయోగపడుతోంది. వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు కొండలు, పచ్చని చెట్ల మధ్యన జలపాతాన్ని తలపించేలా చెక్ డ్యాం కాంక్రీటు గోడపై నీరు పడుతుండడంతో ఓ పర్యాటక ప్రాంతంగానూ మారింది. నేను అనుకున్న గ్రామాభివృద్ధి చేయగలిగాను. రెండుసార్లు సర్పంచ్ అవకాశం రావడం కూడా నాకు వరంలా మారింది. అన్ని శాఖల పరిధిలో సుమారు రూ.10కోట్ల విలువైన పనులు గ్రామంలో చేయగలిగారు. మా కృషిని ఢిల్లీ పెద్దలు గుర్తించడం గ్రామానికి దక్కిన గౌరవం అంటున్నారు సుజాతమ్మ.



# మీ మౌత్‌వాష్ ఎలాంటిది?

మామూలుగా మనం నోటి శుభ్రత కోసం మౌత్‌వాష్ లిక్విడ్‌లు వాడుతుంటాం. అందులోనూ ఆల్కహాల్ బేస్డ్‌వి వాడే అమ్మాయిల సంఖ్యా ఎక్కువే. మీరూ ఆ జాబితాలో ఉన్నారా? అయితే, వాటి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎందుకంటే, ఈ లిక్విడ్‌లోని హానికర రసాయనాలు మన ఆరోగ్యానికి చేటు చేస్తాయట. దీన్ని 3 నెలలపాటు తరచూ వాడితే..చిగుళ్ల సమస్యలతోపాటు పేగు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతు న్నారు. సాధారణంగా మన నోట్లో మంచీ, చెడూ రెండు రకాల బ్యాక్టీరియా ఉంటుంది. అయితే, ఈ లిక్విడ్ లోని హానికర రసాయనాలు జీర్ణక్రియకూ, నోటి శుభ్రతకూ ఉపయోగపడే కీలకమైన ఓరల్ మైక్రోబయోమ్‌లను నాశనం చేస్తాయట. అంతేకాదు, బిపిని నియంత్రించే యాక్టినోబ్యాక్టీరియా కూడా ఈ ఆల్కహాల్ మౌత్‌వాష్ వాడకం వల్ల తగ్గిపోతుందట. కాబట్టి, అవి కొనేముందే ఎటువంటి రకాలో చూసి కొనడం ఉత్తమం.



# నిమ్మ తొక్కే కానీ..

రోజు వారీ వంటకాల్లో భాగంగా నిమ్మను చాలా రకాలుగా వాడేస్తుంటాం. రసం పిండి తొక్కల్ని పారేస్తాం. కానీ, ఈ సారి అలా చేయొద్దు. దీన్ని విడిగానో లేదంటే కాస్త వంటసోడా చేర్చో వినియోగిస్తే ఎన్నో లాభాలు.

నిమ్మని ఆల్‌పర్పస్ క్లీనర్‌గా వాడొచ్చు. తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఓ బాటిల్ వేసి కాసిని నీళ్లు పోయండి. రాత్రంతా ఉంచి ఉదయాన్నే కాస్త వంట సోడా చేర్చి ఈ మిశ్రమాన్ని గిన్నెలు, ఫ్లోర్ దుస్తులు.. ఇలా వేటినైనా శుభ్రం చేసేందుకు వాడొచ్చు.

◆ తెల్ల దుస్తులు ఇట్టే మురికి పట్టేస్తాయి. మరకలు ఓ పట్టాన వదలవు. అంతేకాదు ఉతుకుతూ ఉంటే కొన్నాళ్లకు రంగూ తగ్గుతాయి. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టాలంటే వాడేసిన నిమ్మచెక్కపై కాస్త సర్ఫ్ వేసి.. మచ్చపై రుద్ది, కాసేపాగి దాన్ని ఉతికితే సరి. ఇవి కొత్తవాటిలా మెరవాలంటే ఉతికే నీళ్లలో కాస్త నిమ్మ రసమూ చేర్చాలి.

◆. మొక్కల చుట్టూ ఉండే మట్టిలో ఒక్కోసారి చీమలు పడుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు నిమ్మచెక్క నాలుగైదు లవంగాలు మెత్తగా నూరి మొదళ్ల చుట్టూ వేస్తే సమస్యదూరమవుతుంది.

◆ నిమ్మచెక్కపై కాస్త బేకింగ్ సోడా చల్లి బోర్డుపై గట్టిగా రుద్దితే సరి. జిడ్డు తొలగిపోతుంది.



బ్యాక్టీరియా, ఫంగస్ దరిచేరవు.

# అరిటాకులో తిందామా..




అరటి పండ్లను ఇష్టపడే వారు సామాన్యంగా ఉండరు. అలాగే పచ్చి అరటికాయ లతో కూర, బజ్జీలు, చిప్స్.. ఇలా ఎన్నో వెరైటీలు చేస్తాం. వాటి సంగతలా ఉంచితే అరిటాకు కూడా తినదగ్గదే. అందులో అన్నం తినడం ఎంత మంచిదంటే...

అరిటాకులతో పచ్చడి, హల్వా చేస్తారు. దీన్ని తినడం వల్ల శరీరానికి విటమిన్లు, ఖనిజాలుఅందుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. జీర్ణ ప్రక్రియ సాఫీగా ఉం టుంది. చర్మం పొడి బారదు, ముఖానికి కాంతి వస్తుంది. ఊబ కాయం రాదు. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో వేరిన మలినాలు, విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. గుండెజబ్బులకు దూరంగా ఉంచుతుంది. నొప్పి, వాపు, పుండ్లను తగ్గిస్తుంది. ఒకప్పుడు అరిటాకులో అన్నం వడ్డించే వారు. పునుగుల్లాంటి తినుబండాలను ఆకులోనే చుట్టి ఇచ్చేవారు. అందులో ఉండే యాంటీబ్యాక్టీరియల్ గుణాలు సూక్ష్మక్రిములను చేరనివ్వవు. ఇప్పుడు ప్లాస్టిక్ పళ్లేలు, పాలిథిన్ కవర్లూ, కాగితా లను వాడుతున్నాం. వీటి వల్ల ఒంట్లో ప్లాస్టిక్ చేరుతుంది. శుభ్రత లోపి స్తుంది. ఇవి అనేక జబ్బులకు దారి తీస్తాయి. వాడిన తర్వాత కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను పెంచినట్టవుతుంది. వాతావర నం కాలుషనయం కూడా. అరిటాకులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది, సహజ పరిమళమూ ఉంటుంది. బదులుగా ప్లాస్టిక్ అరిటాకును వాడితే.. అనారోగ్యాలూ రావు, చుట్టూ కాలుష్యాలు చేరవు. అందు లో తినటం వల్ల అందం గానూ ఉంటుంది. మన సంప్రదాయాన్ని కాపాడి నట్టూ అవుతుంది.

# పిల్లలు నిద్రపోవడం లేదా ?

రాత్రి 11 గంటలైనా ఎనిమిదేళ్ల కొంది మంది పిల్లలు పట్టడం లేదు అంటారు. అలాగే 15 ఏళ్ల పిల్లలు కూడా కొంత నిద్రపోవడానికి ఆసక్తి చూపారు. పగలంతా స్కూల్, హోంవర్క్ అంటూ అలసిపోతారు. అయినా నిద్రలేమికి గురవుతున్నారంటే దానికి కారణం స్క్రీన్, డిజిటల్ టెక్నాలజీ ప్రభావమే అంటూన్నారు నిపుణులు. ఈ సమస్యను పరిష్కరించక పోతే, పిల్లలు శారీరక, మానసిక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తు న్నారు. పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పని తీరు మెరుగ్గా ఉండాలంటే చిన్నప్పటి నుంచి వాళ్లకు నాణ్యమైన నిద్ర అవసరమెంతో ఉంది. కంటినిండా నిద్ర వాళ్ల మెదడుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. శారీరక ఎదుగుదలకు దోహద పడుతుంది. కానీ నిద్రకు ముందు ఫోన్ వినియోగిస్తే అది పిల్లల మెదడు, మనసును ఉత్తేజ పరుస్తుంది. అలాగే ఫోన్, టాబ్లెట్, టివి నుంచి వెలువడే నీలి కాంతి మెదడులో సహజంగా విడుదలయ్యే మెలటోనిన్ స్థాయులను నిరోధి స్తుంది. ఇది నిద్రను ప్రభావితం చేస్తుంది. స్నేహితులతో చాట్ చేయడం, గేమ్స్, రీల్స్ చూడటం వంటివన్నీ నిద్ర పోవాలనే ఆసక్తిని తగ్గిస్తాయి. అంతేకాదు, రోజులో ఎప్పుడైనా ఫోన్ లేదా టివిలో చూసిన హింసాత్మక కంటెంట్ ప్రభావమూ పిల్లల మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది.



**నివారించడమెలా...** సాయంత్రంవేళల్లో స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. ఉందయం లేదా సాయంత్రం తల్లిదండ్రులు పిల్లలతో సరదాగా కాసేపు నడిస్తే, నక్రమేపీ వారికి వ్యాయామం అలవడుతుంది. శారీరక శ్రమతో కండరాలు అలిసి హాయిగా నిద్రపోతారు. ఫోన్ వాడకానికి పరిమిత సమయాన్ని కేటాయించి, నిద్రవేళకు గంట ముందే డిజిటల్ వినియోగాన్ని నిలిపేసేలా అలవాటు చేయాలి. నిద్రపోయే ముందు తల్లిదండ్రులు వారికి కథలు చెప్పడం, ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకోవడం వంటివి చేయాలి. ముఖ్యంగా నిద్రపోయే ముందు ఇంటిల్లిపాది ఒకచోట ఫోన్లన్నీ భద్రపరచాలనే నియమాన్ని పెట్టుకోట్టుకోవాలి. అంతేకాదు, పడకగదిలో పెద్దవాళ్లు కంప్యూటర్, స్మార్ట్‌వాచ్‌లను వినియోగించే అలవాటుంటే మానేయడం మంచిది. లేదంటే వాటి నుంచి వచ్చే నీలికిరణాలు పిల్లల నిద్రపై చెడు ప్రభావం చూపు తాయి. బెడ్‌రూంలో టివి వంటివి లేకుండా ఆ ప్రాంతాన్నంతా సాంకేతికతరహితంగా మార్చితేనే పిల్లలు కంటినిండా నిద్రపోతారు.సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారు.

# కళ్లు పొడిబారకుండా !

**కళ్లు మంటగా అనిపించడం, దురద పెట్టడం, ఎర్రగా మారడం, మసకబారడం, మూసుకుపోవడం, ఉబ్బడం, కన్నీళ్లు రాకపోవడం. ఇవన్నీ కళ్లు పొడిబారు తున్నాయని (డ్రై ఐ సిండ్రోమ్) తెలిపే లక్షణాలు. ఈ సమస్యను ప్రారంభంలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దీర్ఘకాలంలో మరిన్ని కంటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.**



**ఎందుకు వస్తుందంటే!**

కళ్లు పొడిబారడానికి చాలా కారణాలున్నాయి. విటమిన్‌'ఎ' లోపించడం, హార్మోన్ల అసమతుల్యత, థైడ్, కంప్యూటర్లు/మొబైల్స్/ టీవీ ముందు ఎక్కువసేపు గడపడం, వివిధ రకాల ఎలర్జీలు, వృద్ధాప్యం, దుమ్ము, దూళి తదితర కారణాల వల్ల కళ్లు పొడిబారతాయి. ఇక కంటి ఆరోగ్యంలో లాక్రిమల్ గ్రంథి ప్రధాన పాత్ర దీని నుంచి ఉత్పత్తయ్యే ద్రవాలే కళ్లను శుభ్రపరచి కాపాడుతుంటాయి. అయితే పొడి కళ్ల కారణంగా కంటి అనుకూలంగా డీహైడ్రేటెడ్గా మారుతుంది. చికాకు, దురద స్థిర ఇబ్బంది పెడతాయి. ఇక చాలామంది కళ్లకు వేసుకునే మేకప్‌ను తొలగించుకోవడంలో నిర్లక్ష్యం చూపుతారు. ఇది కూడా కళ్లు పొడిబారడానికి కారణమవుతుంది.

**ఇలా ఉపశమనం పొందచ్చు...** కంప్యూటర్లు/మొబైల్స్ ఉపయోగించినప్పుడు చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తారు. ఇలా చేయడం వల్ల కళ్లు పొడిబారి, బాగా మంట పెడతాయి. అందుకే వీటికి దూరంగా ఉంటూనే. కంటి కుదుర వేసుకునే తారు. ల్యాప్‌టాప్స్, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌ను ఉపయోగించినప్పుడు మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకోవాలి. మరీ చల్లని నీరు/వేడి నీటితో కాకుండా గోరువెచ్చని నీటితో కళ్లను శుభ్రం చేసుకుంటూ ఉండాలి. కళ్లలోని లాక్రిమల్ గ్రంథులు సమర్థంగా పనిచేయాలంటే ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలి. అదేవిధంగా నీటి శాతం ఎక్కువగా ఉండే కీరా, పుచ్చకాయ, స్ట్రాబెర్రీ.. మొదలైన పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి.

◆ పొడి కళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలు ఎక్కువగా తినాలి. వీటితో పాటు వాలట్స్, బాదం, అరటి పండ్లు, ఎండు ద్రాక్ష అవకాడోలను తరచుగా తీసుకోవాలి.

◆. హెయిర్ డ్రయర్స్, ఎసిలు, కూలర్లు, హీటర్ల నుంచి వచ్చే గాలులు నేరుగా కళ్లపై పడకుండా జాగ్రత్త పడాలి.

◆ వైద్యులను సంప్రదించకుండా డ్రాప్స్, మందులు ఉపయోగించకూడదు.

◆.కంప్యూటర్లు/మొబైల్స్ నుంచి వచ్చే నీలి కాంతి నుంచి రక్షణ పొందడానికి బ్లూ లైట్ ఫిల్టర్ గ్లాసెస్ వాడడం మంచిది. కంప్యూటర్‌పై ఎక్కువ సమయం పనిచేసే వారు కాంటాక్ట్ లెన్సులను ఉపయోగించకపోవడం ఉత్తమం ఎందుకంటే వాటివల్ల కళ్లు పొడిబారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

◆ కళ్లకు మేకప్ వేసుకునే అలవాటు ఉన్న వారు తప్పనిసరిగా కనురెప్పలు, కనుబొమ్మలు, కళ్ల చుట్టు పక్కల చర్మాన్ని మంచి నీటితో శుభ్రం చేసుకోవాలి. అలాగే పడుకునే ముందు మేకప్‌ను తొలగించుకోవడం తప్పనిసరి.

◆. బయటకు వెళ్లే సమయంలో సన్‌గ్లాసెస్ ధరించడం మంచిది. దీనివల్ల దుమ్ము, దూళి, కాలుష్యం నుంచి కాకుండా సూర్యుని నుంచి వెలువడే అతినీల కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవచ్చు

◆ పని చేయడానికి చీకటిగా ఉన్న, ఎసి గదులను కాకుండా గాలి, వెలుతురు బాగా వచ్చే ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి.

ఆధ్యాత్మికం

# శ్రీ ప్రత్యంగిరా దేవి

శ్రీ ప్రత్యంగిరా దేవిశ్రీ ప్రత్యంగిరా దేవి పూజ అనేక విశిష్టతలు, ఆధ్యాత్మిక గాఢతను కలిగి ఉంది. ఈ దేవి ఆరాధనలో ప్రధానంగా నిర్వహించబడే అర్చనలు, హోమాలు ప్రత్యంగిరా హోమం"గా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వచ్చే అమావాస్య రోజున ఈ హోమాన్ని విశేషంగా నిర్వహిస్తారు.

దీని ద్వారా పూర్వ జన్మ కర్మ ఫలాల ప్రభావం తగ్గుతుందన్న ప్రగాఢ నమ్మకం ఉంది. ప్రత్యంగిరాదేవి సర్వదుష్ట శక్తులను నిర్మూలించగల శక్తిశాలినిగా శాస్త్రాలు అభివర్ణిస్తున్నాయి. వ్యాపారం, ఉదోనయగం కుటుంబ జీవితంలో ఎదురయ్యే సంక్షోబాలను అధిగమించేందుకు భక్తులు ఆమెకు హోమాలు, జపాలు నిర్వహిస్తారు. శత్రుబంధనం, దుష్ట ప్రభావాలు మూఢనమ్మకాల వల్ల కలిగే భయాలను తొలగించేందుకు ఈ అమ్మవారి అనుగ్రహం కోర తారు. ప్రత్యంగిరా ఆలయాలలో "సులక్షణా పారాయణం", "మహా మంత్ర జపం", "తాంత్రిక హోమాలు" వంటి విశిష్ట పూజలు జరుగుతుం టాయి. అమ్మవారిని ఆరాధించా లంటే శుద్ధ జీవనం, నియమ పూర్వక ఆచరణ, భక్తి, శ్రద్ధల అవసరం ఎంతో ఉంది. ఆమెను మంత్రికా దేవతగా భావిస్తారు. ఆమె రూపాన్ని తలచిన వెంటనే హృదయంలో అగాధమైన గంభీరత, అపారమైన విక్రమం అనుభవంగా వెదజల్లుతుంది. శాస్త్రగ్రంథాల ప్రకారం, ప్రత్యంగిరాదేవి ఉపాసన దుర్విపత్తులు,శాపాలు, దుష్టశక్తుల ప్రభావాలను నిర్మూలించగలదని పేర్కొన బడింది. ఆమె ఆరాధన భక్తులలో ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, శాంతిని కలిగిస్తుంది. భయమూ, భ్రమలూ తొలగిపోయి, ఆత్మశక్తి వికసిం చేందుకు ఈ ఉపాసన దోహద పడుతుంది. ప్రత్యంగిరా ఆలయాలు నిత్యం మంత్రోచ్ఛారణలతో, హోమ ఘోషలతో కళకళలాడు తుండడం విశేషం. భక్తులు అమ్మవారికి క్రతువులు, దానధర్మాలు సమర్పిస్తూ ఆమె అనుగ్రహాన్ని కోరుకుంటారు. శక్తి, రక్షణ, శాంతి కోసం ఈ దేవిని ఉపాసించే వారు అన్ని వయస్సుల వారూ, అన్ని ప్రాంతాల వారూ ఉండటం ఆమె వైశాల్యాన్ని సూచిస్తుంది. ఇలా, శ్రీ ప్రత్యంగిరా దేవి ఆరాధన భక్తుల వ్యక్తిగత జీవితం మాత్రమే కాక, సమాజానికి కూడా శాంతి, సంక్షేమాన్ని అందించగల దివ్యశక్తిగా నిలుస్తుంది. ఆమె అనుగ్రహం మన జీవితాల్లో చీకట్లను తొలగించి, వెలుగు నింపగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.

**- సి. హెచ్. ప్రతాప్.**

# జలుబుకు వంటిల్లు ఉందిగా..

ఎంత జాగ్రత్తగా ఉన్నా సరే.. ఈ కాలంలో ఒక్కోసారి వర్షంలో తడుస్తుంటాం. దాంతో జలుబూ, దగ్గుల బారిన పడుతూనే ఉంటాం. అలాంటప్పుడు వెంటనే ట్యాబ్లెట్ వేసుకోకుండా.. వంటింట్లో అందుబాటులో ఉండే పదార్థాలతోనూ తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు. అవేమిటంటే..

✦ వెల్లుల్లి పాయల్లో అల్లిసిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. అది జలుబూ, దగ్గు, ఫ్లూ జ్వరాల బారిన పడ కుండా కాపాడుతుంది. అలాగే వాపు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రోగ నిరోధకశక్తినీ పెంచుతుంది. మానసిక ఒత్తిడి తగ్గించి, కణాల ఉత్పత్తి మెరుగయ్యేలా చేస్తుంది.

✦ నువ్వుల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అవి రక్తపోటును నియంత్రిస్తాయి. వెంటనే శక్తి వచ్చేలా చేస్తాయి. రక్తహీనత నుంచీ కాపాడతాయి. చర్మం ముడతలు పడనీయకుండా ఆరోగ్యంగానూ ఉంచుతాయి అందుకే నువ్వులను ఏదో రూపంలో తినడం అలవాటు చేసుకుంటే అనేక అనారోగ్యాల నుంచి బయట పడొచ్చు.

✦. విటమిన్-సి ఉన్నకూరగాలూ, పండ్లూ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా ఎన్నో ఇబ్బందులను వంటింటి చిట్కాలతో తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు.

# నిమిషాల్లో మిర్చి పచ్చడి



**అన్నం**లోకి ఎన్ని కూరలున్నా.. కాస్తంత రోటిపచ్చడో, ఊరగాయో ఉంటే ఆ తృప్తే వేరు. రాజస్థాన్ వారి విందు భోజనంలో 'హరీ మిర్చి కా ఆచార్' ఉంటుంది. దీని కోసం.. పావుకిలో పచ్చిమిరప కాయలు, ముప్పావు కప్పు ఆవనూనె, అర కప్పు వైట్ వెనిగర్, పసుపుపచ్చ ఆవాలు, సోంపు 5 టేబుల్ స్పూన్ల చొప్పున, నాలుగంగుళాల అల్లం ముక్క, నల్ల జీలకర్ర, మెంతులు, పసుపు చెంచా చొప్పున, ఉప్పు రుచికి తగినంత, కాశ్మీరీ కారం, జీలకర్ర టేబుల్ స్పూన్ చొప్పున, అర చెంచా ఇంగువ తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. ఆవాలు, సోంపు, జీలకర్ర, మెంతులను డ్రైగా వేయించి.. చల్లారాక గ్రైండ్ చేయాలి. తొడిమలు తీసి, కడిగి ఆరబెట్టిన పచ్చిమిరపకాయలను ముక్కలుగా చేసి.. నూరిన అల్లం, ఉప్పు, ఆవాలు సోంపు పొడి, కారం, పసుపు, నల్ల జీలకర్ర వేసి కలపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఇంగువ వేసి.. కొన్ని క్షణాలుంచి సెగ తీసేయాలి. చల్లారాక మిర్చి ముక్కల్లో కలిపి, తడి లేని సీసాలో భద్రం చేసుకోవాలి. అంతే.. 'హరీ మిర్చి కా అచార్' తయారై పోతుంది.

# 'వార్ 2'తో అభిమానులు కాలర్ ఎత్తుకునేట్లుచేస్తా : ఎన్టీఆర్




'వార్ 2' తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను.. బొమ్మ అదిరిపోయింది. పండుగ చేసుకోండి. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తారక్ మీకు (అభిమానులు) అన్న నాకు తమ్ముడు.. మనమంతా ఒ కుటుంబం.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హృతిక్ రోషన్ఇండియన్ ఐకానిక్ స్టార్స్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో (యశ్ రాజ్ ఫిల్మ్స్) బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మాతగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2'. ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను ఆగస్ట్ 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీని తెలుగులో సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ మీద నాగవంశీ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమానుల్లో అంచనాలు పెంచేశాయి. చిత్రం విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో) నాడు భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ,అభిమానులతో ఇలా కలిసి సెలెబ్రేట్ చేసుకునేలా చేసిన మా వంశీకి థాంక్స్. వార్ షా ఫంక్షన్‌లో వరంగల్‌కు చెందిన అభిమాని చనిపోయారు. అప్పటి నుంచి ఇలా పబ్లిక్ ఫంక్షన్లకు కాస్త దూరంగా ఉంటూ వచ్చాను. నా 25 ఏళ్ల సినీ జర్నీని సెలెబ్రేట్ చేయాలని నన్ను ఫోర్స్ చేసిన వంశీకి, వంశీని ఫోర్స్ చేసిన అభిమానులకు ధన్యవాదాలు. 'వార్ 2 చేయడానికి ప్రధాన కారణం ఆదిత్య చోప్రా. 'వార్ 2 చేయాల్సిందే అని నన్ను వెంటపడిన ఆదిత్య చోప్రాకి,అభిమానులు గర్వపడేలా చేస్తాను ఆదిత్య చోప్రా నాకు భరోసానిచ్చారు. నన్ను ఇందులో భాగం చేసిన యశ్ రాజ్ ఫిల్మ్స్ టీంకు థాంక్స్. . మళ్లీ టీంతో పని చేయాలనిఅనుకుంటున్నాను.'బ్రహ్మాస్త్ర'ఈవెంట్‌కు నేను రావాల్సింది. కానీ అప్పుడు కుదరలేదు. కానీ ఇప్పుడు ఆయన దర్శకుడిగా, నేను హీరోగా ఇక్కడకు వచ్చాం.'వార్ 2 అయాన్ మాత్రమే తెరకెక్కించగలడు అని ఆగస్ట్ 14న అందరికీ తెలుస్తుంది. విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, నటరత్న, పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు ఆశీస్సులు నా మీద ఉన్నంత కాలం నన్ను ఎవ్వరూ ఆపలేరు. అభిమానులకు ఎంత చేసినా, ఏం చేసినా రుణం తీర్చుకోలేను. కొడుకుగా మా నాన్న జన్మను ఇచ్చారు.. నా ఈ జన్మ మాత్రం అభిమానులకే అంకితం. అభిమానుల ప్రేమే నాకు చాలు. అభిమానుల్ని గర్వపడేలా చేసేందుకే ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న అభిమానులకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నా. దేవుడి ఆశీస్సులతో ఇంకొన్నేళ్లు మనం ఇలానే కలిసి ముందుకు వెళ్దాం.'వార్ 2'తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను'వార్ 2 లో డ్యాన్సులు, ఫైట్స్ అదిరిపోయాయి. కావాల్సిన అన్ని అంశాలుంటాయి. 'వార్ 2' హిందీ సినిమా మాత్రమే కాదు.. తెలుగు సినిమా కూడా. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ మాట్లాడుతూ, తారక్ మీకు,అన్న.. నాకు తమ్ముడు.. మనమంతా ఒ కుటుంబం. అభిమానుల్ని ఇలా ఇక్కడ చూస్తుండటం ఆనందంగా ఉంది. క్రిష్ మూవీని ఇక్కడ షూట్ చేశాం. తెలుగు వాళ్లు నా మీద ఎంతో ప్రేమను చూపిస్తుంటారు.'వార్ 2 రావడానికి ఇంకా నాలుగు రోజుల సమయం ఉంది. యుద్ధానికి రెడీగా ఉన్నారా?.. తారక్, నేను సహ నటులుగా జర్నీని స్టార్ట్ చేశాం.. ఈ పాత్రను పోషించడం నాకు ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ సారి మరింత ఇంటెన్స్, డ్రామా ఉంటుంది. తారక్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో మరింత స్పెషల్‌గా మారింది,ఆయన్నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. సెట్‌కు, షాట్‌కు వంద శాతం కాన్ఫిడెన్స్‌తో వెళ్లేవారు. ఆయన ఎప్పుడూ కూడా షాట్‌ను చెక్ చేయలేదు. నేను ఆయన నుంచి అది నేర్చుకున్నాను. తారక్ అద్భుతంగా వంట చేస్తారు. . లైఫ్ లాంగ్ ఆయన చేసిన బిర్యానీని తింటూనే ఉంటాను. మా 'వార్ 2 చిత్రం రాబోతోంది. చూసి ఎంజాయ్ చేయండిఅని అన్నారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,నందమూరి తారక రామారావుతో నాది 25 ఏళ్ల ప్రయాణం. హృతిక్ నటించిన 'కహోనా ప్యార్ హై' మూవీని చూసి థియేటర్లో చప్పట్లు కొట్టాను. అయాన్ తీసిన'యే దివానీ హై జవాన్నీమూవీని డజను సార్లు చూశాను. నాగవంశీ నా కుటుంబ సభ్యుడు. ఇలాంటి వారందరినీ ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉంది. ఈవెంట్లో ఇది దేవర నామ సంవత్సరం అని చెప్పాను. ఇప్పుడు హృతిక్ రామారావు నామ సంవత్సరంగా ప్రకటిద్దాం. ఇద్దరూ కలిసి డ్యాన్స్ చేస్తుంటే చూడటానికి రెండు కళ్లు చాల్లేదు. అలాంటి ఇద్దరిని పెట్టి సినిమా తీసిన అయాన్‌కు హ్యాట్సాఫ్. ట్రైలర్ చూస్తేనే మూవీ ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. వినాయక చవితి పండుగ కంటే వారం ముందే 'వార్ 2 రాబోతోంది. మా వంశీ, అయాన్, యశ్ రాజ్ ఫిల్మ్స్‌కి పెద్ద విజయం దక్కాలి. వార్ 2 ని అందరూ చూడండి అని అన్నారు.నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ,ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ పేరు వినిపిస్తోంది. హృతిక్ సర్‌కి టాలీవుడ్‌లోకి వెల్కమ్. అయాన్ హ్యాట్రిక్ హిట్ ఇవ్వబోతోన్నారు. అక్షయ్ తీసిన'సయారా'బ్లాక్ బస్టర్ అయింది. తారక్, హృతిక్ చేసిన పాట సరైన టైంలో వస్తుంది. అభిమానులు పేపర్లు రెడీ చేసుకుని పెట్టుకోండి. ఆగస్ట్ 14 కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం అని అన్నారు.నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ,'వార్ 2 ని చూస్తుంటే తారక్ అన్నని హిందీలోకి కాకుండా.. హృతిక్ ని తెలుగులోకి తీసుకు వస్తున్నట్టుగా ఉంది.'వార్ 2'లో తారక్ అన్నని చూసిన తరువాత ఏ తెలుగు డైరెక్టర్ కూడా ఇంత బాగా చూపించలేదే అని అభిమానులు అనుకుంటారు.'వార్ 2 కంటే పదింతలు ఎక్కువ ఓపెనింగ్స్‌ను అభిమానులు ఇవ్వాలి.

హిందీలో డే వన్ నెట్ కంటే మనం ఎక్కువ ఇవ్వాలి. 'వార్ 2 సినిమా అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కరూ నిరాశ చెందరు. చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ,హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లతో పని చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు దక్కిన గౌరవం. 'వార్ 2 జర్నీలో భాగం అవ్వడం నా అదృష్టం.'వార్ 2ని చూసిన తరువాత అందరూ సర్ ప్రైజ్ అవుతారు. మేం హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లను తెరపై అద్భుతంగా చూపించాలని ఈ రెండేళ్లు మేం చాలా కష్టపడ్డాం. 'వార్ 2'వార్ 2 మధ్య ఉన్న తేడా ఆగస్ట్ 14న మీకు తెలుస్తుంది. ఇద్దరి హీరోల్ని అద్భుతంగా చూపించాం. ఎన్టీఆర్ వర్సెస్ హృతిక్, హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ అన్నట్టుగా ఉంటుంది. ఈ చిత్రం కోసం మేం అంతా కూడా ఎంతో కష్టపడ్డాం. మా సినిమా చూసి ఆడియెన్స్ అంతా సర్ ప్రైజ్ అవుతారు అని అన్నారు.

# రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర'



'మాస్ జాతర' టీజర్ మాస్ అంశాలు, వినోదం మేళ వింపుతో ఆకట్టుకుంటున్న 'మాస్‌జాతర్ల టీజర్‌ఆగస్టు 27న థియేటర్లలో మాస్‌పండుగ మాస్ మహారాజారవితేజకథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్‌పతాకాలపైసూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఆగస్టు 27న విడుదలకానున్నమాస్ జాతరకోసంఅందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు ఆకటుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్ విడుదలైంది.మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఆశించే అన్ని అంశాలు 'మాస్ జాతర్ల టీజర్ లో ఉన్నాయి. నిజానికి అభిమానులు ఆశించిన దానికంటే ఎక్కువే ఉన్నాయి. రవితేజ శైలి యాక్షన్, వింటేజ్ ఎనర్జీతో నిండిన ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్టైనర్ ను చూడబోతున్నామనే హామీని టీజర్ ఇస్తోంది.మాస్ ప్రేక్షకులు మెచ్చే అంశాలతో పాటు వినోదాన్ని మేళవిస్తూ టీజర్ ను మలిచిన తీరు ఆకట్టుకుంది. అభిమానులు కోరుకునే అసలుసిసలైన మాస్ రాజా తెరపై ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. రవితేజ తనదైన చురుకుదనం, కామెడీ టైమింగ్ తో కట్టిపడేశారు. శ్రీలీల మరోసారి బలమైన పాత్రలో మెరిసిపోయారు. రవితేజ, శ్రీలీల ఎప్పుడు తెరను పంచుకున్నా అది స్వచ్ఛమైన మాయాజాలానికి హామీ ఇస్తుంది. 'మాస్ జాతర్ల టీజర్‌లో ఈ జోడి మరోసారి మాయ చేసింది. దర్శకుడు భాను భోగవరపు మాస్ ప్రేక్షకులతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చే విధంగా అసలైన పండుగ సినిమాలా మాస్ జాతరను మలుస్తున్నారు. వినాయక చవితి కానుకగా విడుదలవుతున్న ఈ చిత్రం పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచనుంది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మరోసారి రవితేజ కోసం తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. టీజర్ లో నేపథ్య సంగీతం చాలా బాగుంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు కూడా అద్భుతమైన స్పందన లభించింది. ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరా పనితనం ఆకట్టుకుంది. ఎడిటర్ నవీన్ నూలి ఎప్పటిలాగే సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తున్నారు.వరుసగా ప్రేక్షకులను మెప్పించే చిత్రాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై'మాస్ జాతర్ల చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఆగస్టు 27న థియేటర్లలో మాస్ జాతర'మాస్ జాతర్ల సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న థియేటర్లలో అడుగు పెట్టనున్న ఈ చిత్రం.. అభిమానుల ఈలలు, గోలలతో మాస్ పండుగను తీసుకురాబోతుంది. అప్పటి వరకు ఈ టీజర్ మాస్ మహారాజా తిరిగి వచ్చాడని అందరికీ గుర్తు చేస్తుంది.

# 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, ఎస్ఎల్‌వి సినిమాస్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫెరోషియస్ అవతార్‌లో స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ రిలీజ్ నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రా స్టేట్మెంట్, రెండు పవర్



ఫుల్ ఫస్ట్‌లుక్ పోస్టర్లతో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ ని రిలీజ్ చేశారు మేకర్స్.జైల్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ వీడియోలో, రామోజీ ఫిలిం సిటీలో 15 రోజుల పాటు షూట్ చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌కి ఎక్సైటింగ్ గ్లింప్స్ కనిపించాయి. కత్తులు పట్టుకున్న ఖైదీలు చుట్టుముట్టినప్పటికీ, నాని పాత్ర ఒంటరిగా, చేతిలో ఆయుధం లేకుండా, ఏమాత్రం భయపడకుండా, సీట్లో కూర్చొని ధైర్యంగా వారిని సవాలు చేస్తూ కనిపించడం అదిరిపోయింది. రెండు జడలు, ముఖం మీద గాట్లు, రఫ్ టఫ్ లుక్‌తో నాని పవర్ ఫుల్ గా కనిపించారు. చుట్టూ గందరగోళం జరుగుతున్నా, సీట్లో కూర్చోని, కత్తులు పట్టుకున్న గుంపుని కూల్‌గా గమనిండం ఫెరోషియస్‌గా వుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల బోల్డ్ విజన్ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. క్యారెక్టర్ డిజైన్ నుంచి ప్రతి ఫ్రేమ్ వరకూ తన బ్రిలియన్స్ ని చూపించారు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్ వ్యాల్యూస్ అద్భుతంగా వున్నాయి.సినిమాకి రా, రియలిస్టిక్ టోన్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్తుంది. ప్రతి ఫ్రేమ్‌కి థ్రిల్‌ని జోడించి, పల్స్ పెంచే మ్యూజిక్ అందించారు. రాఘవ్ జుయల్ కీలక పాత్రలో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. బలమైన క్యారెక్టర్స్‌తో కూడిన కథ ప్రేక్షకులకు విజువల్ స్పెక్టకిల్‌తో పాటు స్ట్రాంగ్ కంటెంట్ అందించడానికి రెడీ అవుతోంది.'ది ప్యారడైజ్'2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ ఇండియన్ సినిమాలో మోస్ట్‌అవైటెడ్ యాక్షన్ డ్రామాలలో ఒకటిగా నిలుస్తోంది.

# 'కన్యాకుమారి' 27న విడుదల



మధుశాలిని ప్రెజెంట్స్ రాడికల్ పిక్చర్స్ "కన్యా కుమారి" ఆగస్టు 27న థియేటర్లలో రిలీజ్ ప్రముఖనటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యాకుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీచరణ్ గీత్ సైనీని ప్రేమగా ఎత్తుకుంటూ, ఆమెచేతులకు సీతాకోకచిలుక రెక్కలు అలంకరించి నట్టుగా డిజైన్ చేయడం ఆకట్టుకుంది "అన్‌ఆర్గానిక్‌ప్రేమకథ" అన్న ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పటికే ప్రేక్ష కుల్లో క్యూరియాసిటీ పెంచింది. రిలీజ్ దగ్గరపడటంతో టీమ్ మరింత జోరుగా ప్రమోషన్స్‌కి సిద్ధమవుతోంది. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లోసహజవాతా వరణ ంలో నడిచే ఈలైఫ్ ఫీల్ కథ సినిమాటిక్ టచ్‌తో ఒక కొత్త ఫీల్ ని అందించనుంది. రవి నిలమర్తి అందించిన ఆకట్టుకునే సంగీతం, శివ గాజుల, హరి చరణ్ కె అద్భుతమైన సినిమాటోగ్రఫీ, నరేష్ అడుపా ఎడిటింగ్ ఇవన్నీ ఈ ప్రేమకథను మరింత అందంగా మలిచాయి. పల్లె అందాలు, ఆకట్టుకునే ప్రేమకథ, పండుగ వాతావరణంతో కన్యా కుమారి ఈ సీజన్‌లో మనసులను కట్టిపడేయడానికి సిద్ధంగా ఉంది. తారాగణం: గీత్ సైనీ, శ్రీచరణ్ రాచకొండ సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ రాడికల్ పిక్చర్స్‌సమర్పణ మధు షాలిని రచన, దర్శకత్వం నిర్మాత : సృజన్ అట్టాడ, డిఓపి :శివగాజుల,హరి చరణ్ కె, సంగీతం : రవి నిడమర్తి,ఎడిటింగ్: నరేష్ అడుప,సహ నిర్మాతలు - సతీష్ రెడ్డి చింత, వరేనియా మామిడి, అప్పల నాయుడు అట్టాడ, సిద్ధార్థ్ ఎ.సౌండ్ డిజైనర్ నాగార్జున తాళ్లపల్లి సౌండ్ మిక్సింగ్ వంశీప్రియ రాసినేని (సౌండ్‌రూఫ్ స్టూడియోస్ )

# యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025





ఘనంగా యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 బంజారాహిల్స్ హోటల్ రెసిడెన్షియల్ పార్క్ హయత్‌లో యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్కతొలిఎడిషన్‌నుఘనంగానిర్వహించారు.ఈకార్యక్రమం సౌత్ ఇండియా వినోదపరిశ్రమయొక్క ఆకర్షణీయమైన, స్టైలిష్ వ్యక్తిత్వాలను గౌరవించడంలో కొత్తఅధ్యాయాన్ని గుర్తించిందని వరల్డ్‌వైడ్ మీడియా డైరెక్టర్, జేఈఎన్ఎల్, బిసిసెల్ టీవీ డిజిటల్ నెట్‌వర్క్ సిఇఒ రోహిత్ గోపాకుమార్‌చెప్పారు. సినిమా రంగంతో పాటు ఫ్యాషన్ రంగాలకు చెందిన ప్రతి భావంతులైన కళాకారులను గౌరవించడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. దేశంలోని పలు నగరాల్లో విజయవంతమైన తర్వాత దక్షిణాదిన తొలిసారిగా ఫిలింఫేర్‌గ్లామర్‌స్టైల్ అవార్డ్స్‌సౌత్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ ప్రయాణంలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ భాగస్వామిగా ఉండటం ఎంతో ఉపయోగంగా నిలిచిందన్నారు. ఫిలింఫేర్‌ఎడిటర్ ఇన్ చీఫ్ జితేష్ పిళ్ళై మాట్లాడుతూ, తాము ఈవెంట్‌లతో దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళాము, ఈ సమయంలో, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ముందుకు వెళ్ళేటప్పుడు అందరి మద్దతు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశం మాకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందని, దీని ప్రభావం తెరను మించి, ఫ్యాషన్‌లో సంభాషణలను రూపొందించడం, వ్యక్తిత్వాన్ని ప్రేరేపించడం, దేశవ్యాప్తంగా శైలి కోసం బెంచ్‌మార్క్‌లను ఏర్పాటు చేసిందన్నారు. యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ఛైర్మన్ ప్రదీప్ సేథి, డాక్టర్ అరిక బన్సాల్ మాట్లాడుతూ, యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వద్ద, టాము ఖచ్చితమైన, కళాత్మకత, ఆవిష్కరణల ద్వారా జుట్టు పునరుద్ధరణలో గ్లోబల్ స్టాండర్డ్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. తొలి ఎడిషన్ ఫిల్మ్ ఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్క ఎడిషన్ ఆ స్ఫూర్తికి సరైన వేడుక అని, ఈ భాగస్వామ్యం మాకు ఒక మైలురాయి క్షణాన్ని సూచిస్తుంది అని చెప్పారు.అనూజ్‌చార్ వింధ్య విశాకా వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ప్రముఖ హీరో చిరంజీవితో పాటు, అల్లు అర్జున్ తదితరులకు అవార్డులు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ స్టైల్,

# డబుల్ సెంచరీ దాటిన 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్

ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రీసెంట్‌గా రిలీజ్ అయిన డివోషనల్ యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ్హ ప్రేక్షకులను మెప్పిస్తూ వసూళ్ల వర్షం కురిపిస్తోంది. హుంబలే ఫిల్మ్స్ బ్యానర్ నుంచి వచ్చిన ఈ సినిమాకు అన్ని భాషల ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. యానిమేషన్ సినిమా అయినప్పటికీ, ఈ సినిమాలోని డివోషన్‌కు మంత్రముగ్ధులు అవుతున్నారు. ఇక ఈ సినిమాను దర్శకుడు అశ్విన్ కుమార్ డైరెక్ట్ చేయగా, ఇందులోని గ్రాఫిక్స్, కంటెంట్, డివోషనల్ డ్రామా ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. దీంతో ఈ సినిమాను చూసేందుకు జనం థియేటర్లకు క్యూ కడుతున్నారు. అటు బాక్సాఫీస్ దగ్గర మరే ఇతర సినిమా కూడా సౌండ్ చేయకపోవడంతో, ఈ సినిమాకే అందరూ ఓటేస్తున్నారు. కలెక్షన్స్ పరంగా ఈ చిత్రం కళ్లుచెదిరే వసూళ్లను రాబడుతోంది. ఇప్పటికే ఈ సినిమా రూ.210 కోట్లకు పైగా వరల్డ్‌వైడ్ గ్రాస్ మార్క్ దాటి సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది.

ఈ వారంలో రెండు బడా చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర దుమ్ము రేపేందుకు రెడీ అవుతున్నాయి. దీంతో ఈ గ్యాప్‌లో మరికొంత వసూళ్లను ఖాతాలో వేసుకునేందుకు ఈ చిత్రం రెడీ అవుతుంది. మరి టోటల్ రన్‌లో ఈ చిత్రం ఎలాంటి వసూళ్లు రాబడుతుందో చూడాలి.



# సుప్రీమ్ వారియర్స్ పూజా కార్యక్రమం



డా. మురళీ మోహన్ ప్రధాన పాత్రలో ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కిస్తున్న సుప్రీమ్ వారియర్ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం.. డా. మురళీ మోహన్ ప్రధాన పాత్రలో ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కిస్తున్న చిత్రం సుప్రీమ్ వారియర్. ఈ చిత్రానికి పెదపూడి బాబూ రావు నిర్మాతగా, హరి చందన్ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ సోమవారం (ఆగస్ట్ 11) నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దవళ సత్యం, బెల్లంకొండ సురేష్, దర్శకుడు వీర శంకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, శివ రాజ్ పాటిల్, మార్కాపురం శివ కుమార్, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా దవళ సత్యం, డా. మురళీ మోహన్ గౌరవ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం.డా. మురళీ మోహన్ మాట్లాడుతూ,ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 2గా సుప్రీమ్ వారియర్స్ నాడు రామా నాయుడు స్టూడియోలో ప్రారంభమైంది. ఈ మూవీ కథను డైరెక్టర్ హరి చందన్ చెప్పినప్పుడే నాకు ఎంతో నచ్చింది. ఈ మూవీలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. ఇక నిర్మాత పెదపూడి బాబూ రావు నిర్మాతగా, నటుడిగా ఈ చిత్రంలో అందరినీ ఆకట్టుకోబోతోన్నారు. ఎన్నారై అయిన బాబూ రావు సినిమాల మీద ప్యాషన్ మీద ఇండస్ట్రీలోకి వచ్చారు. ఆయన మరెన్నోవిజయవంతమైన చిత్రాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఈసుప్రీమ్‌వారియర్స్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ప్రముఖ దర్శక, నిర్మాత దవళ సత్యం మాట్లాడుతూ.. బాబూ రావుకి ఈ సారి పెద్ద హిట్ రావాలి. ఇక మళ్లీ అమెరికా వెళ్లకుండా ఇక్కడే వరుసగా చిత్రాలు నిర్మించాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ హరి చందన్ చెప్పిన కథ నాకు ఎంతో నచ్చింది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాకే షూటింగ్‌కు వచ్చారు. డైరెక్టర్‌కి ఎంతో డెడికేషన్ ఉంది. మంచి ఆలోచనలతో, కష్టపడి సినిమా తీస్తే తప్పకుండా విజయం దక్కుతుంది. ఈ సుప్రీమ్ వారియర్స్ చిత్రంపెద్దవిజయం సాధించాలని కోరుకుంటున్నానుఅని అన్నారు.హీరో, నిర్మాత పెదపూడి బాబూ రావు మాట్లాడుతూ,మా చిత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన దవళ సత్యం కి, బెల్లంకొండ సురేష్‌కి, వీర శంకర్‌కి ధన్యవాదాలు. గత రెండున్నరేళ్ల నుంచి ఈ కథ మీద మేం పని చేస్తున్నాం.

సైఫ్, యాక్షన్ థ్రిల్లర్‌గా సుప్రీం వారియర్స్ మూవీని నిర్మిస్తున్నాం. ఇందులో సౌత్ నుంచి నార్త్ వరకు మంచి పేరున్న హీరోల్ని తీసుకుంటున్నాం. ఇందులో నేను ఓ లీడ్ పాత్రలో కనిపిస్తాను. మురళీ మోహన్ మరో పాత్రను పోషిస్తున్నారు. మా ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి. మురళీ మోహన్ అతడు చిత్రంతో నాకు నటుడిగా జన్మను ఇచ్చారు. అందరినీ ఆశ్చర్యపరిచేలా, ఆకట్టుకునేలామా సినిమా ఉంటుంది. త్వరలోనే నటీనటుల వివరాల్ని ప్రకటిస్తామని అన్నారు.దర్శకుడు హరి చందన్ మాట్లాడుతూ,కరోనా టైంలో ఈ కథను అనుకున్నాం. తైవాన్ మీద జరిగిన దాడి తరువాత ఈ కథను రాయడం మొదలు పెట్టాను. 8 పాత్రల చుట్టూ జరిగే ఈ కథలో మురళీ మోహన్ గారు ఇది వరకు ఎన్నడూ కనిపించనటు వంటి కారెక్టర్‌ను పోషిస్తున్నారు. నిర్మాత బాబూ రావు గారు కూడా మంచి పాత్రను పోషిస్తున్నారు. మిగిలిన పాత్రల కోసం కొంత మంది హీరోల్ని సంప్రదించాం. త్వరలోనే వాటి వివరాల్ని ప్రకటిస్తాం. సైఫై, యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతోన్న ఈ చిత్రంలో మిలటరీ, ఆర్మీ కుటుంబాల ఎమోషన్స్ ఎక్కువగా చూపిస్తాం. మేం దాదాపు 800 మంది ఆర్మీ కుటుంబాలను ప్రత్యక్షంగా కలిశాం. రెండున్నరేళ్లుగా ఈ స్క్రిప్ట్ మీద పని చేస్తూనే ఉన్నాం. అందరినీ ఆకట్టుకునేలా మాసుప్రీమ్ వారియర్స్‌ను ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తామని అన్నారు.

# అందరం బాగుండాలనే ధోరణిలో యూనియన్స్ వ్యవహరించాలి




టాలీవుడ్ లో ప్రస్తుతం నెలకొన్న సమ్మె పరిస్థితుల నేపథ్యంలో రైజింగ్ ప్రొడ్యూసర్స్ చిత్ర నిర్మాణం లోతాము ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ఈ ప్రెస్ మీట్ లో నిర్మాతలు ఎస్ కేఎన్, ధీరజ్, రాజేశ్ దండా, ప్రైమ్ షో చైతన్య, ఛాయ్ బిస్కట్ శరత్, అనురాగ్, మధుర శ్రీధర్, మహేశ్వర్ రెడ్డి, రాకేశ్ వర్రె, తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లోనిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ, చిన్న నిర్మాతలు బాగుంటేనే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న మా లాంటి నిర్మాతలకు 30శాతం వేతనాలు పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె మరింత ఇబ్బందిపెడుతోంది. మా సినిమా దీపాళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. ఇప్పుడు సమ్మె వల్ల షూటింగ్ ఆపేయాల్సి వచ్చింది. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఒకచిన్న సీన్ చేయాలనుకుని జెనరేటర్ పెట్టాలన్నా యూనియన్ పర్మిషన్ కావాలి. హీరో, ఫ్రెండ్ సీన్ కోసం మేకప్, కాస్ట్యూమ్స్, వాళ్లకు వడ్డించే ప్రొడక్షన్..ఇలా 80 మందిని పెట్టుకోవాలి. చిన్న నిర్మాతకు ఇంతమందిని పెట్టుకోవడా పెనుభారంగా మారింది. వాస్తవానికి అక్కడ పనిచేసేది ఆరుగురు మాత్రమే. మిగతా వాళ్లకు పేమెంట్స్ ఇవ్వాలి. ఇంత మందిని మా నెత్తిన రుద్దడం ఏంటనేది పెద్ద ప్రశ్నగా మారింది. అన్నారు. నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ చిత్ర నిర్మాణం భారంగా మారుతోంది. రెండు కోట్ల రూపాయల్లో చేయాల్సిన సినిమాకు నాలుగైదు రెట్ల ఖర్చు అవుతోంది.ఒక సెట్ కోసమో, ఇంకో క్వాలిటీ కోసమే మేము పెట్టాల్సిన ఖర్చు ఇలా వృథా అవుతోంది. ఈ బంద్ ల వల్ల ఎవరికీ ఉపయోగం లేదుఅన్నారు.నిర్మాతరాకేశ్ వర్రె మాట్లాడుతూ నేను గతంలో ఒక సినిమాను లోకల్ టాలెంట్, యూనియన్ కార్మికులను కలిపి చేస్తే కోటిన్నర అయ్యింది. ఇప్పుడు మొత్తం యూనియన్ కార్మికులతో చేస్తే 8 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. చిన్న సినిమాకు అసలు బిజినెస్ లేదు. అలాంటి టైమ్ లో నాకు 8 కోట్ల బిజినెస్ ఎలా అవుతుంది. నష్టం నాకు వస్తుంది. ఒక ప్రొడ్యూసర్ నష్టపోతే ఆదుకునేందుకు ఎవరూ రారు. అన్నారు. మీరు డిమాండ్స్ మాత్రమే చేసి హక్కులు మర్చిపోతే ఎలా. మీరు మారకుంటే మా బడ్జెట్ లో వచ్చేవాళ్లతో సినిమాలు నిర్మించుకుంటాం. సినిమాకు మాకు కంఫర్ట్ కాదు ప్యాషన్. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా మాలాంటి చిన్న నిర్మాతలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా. అందరూ బాగుండాలి అని అనుకోవాలి గానీ మేము మాత్రమే బాగుండాలని యూనియన్స్ వాళ్లు ఆలోచించడం సరికాదు. ఏ హీరో కూడా మాకింత ఇవ్వకుంటే షూటింగ్స్ బంద్ అనడం లేదు. పరిస్థితి అర్థం చేసుకుని సినిమాలు చేస్తున్నారు. యూనియన్స్ కూడా ఇది మన ఇండస్ట్రీ మన ప్రొడ్యూసర్స్ అనే భావనతో పనిచేయాలని అన్నారు .

# "స్త్రీ శక్తి" మహిళ ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీ శక్తిపేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది. తిరుమల- తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది.

బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయాణికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అలానే బస్టాండ్ లో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు. ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

# తెలంగాణలో బిజెపిని ఎవరు పట్టించుకుంటారు?

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు11,ప్రభాతవార్త:** బిజెపిది పైకి జాతీయవాదం లోపల అంతా మతతత్వం, అధికారతత్వమని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం సిఎల్‌పి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని ఈ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన ఒక్క బిజెపి నాయకుడిని చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ దేశ రక్షణ కోసం మూడుసార్లు యుద్ధం చేసిన గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని ఆయన గుర్తుచేశారు. అమెరికాను కూడా ఉక్కు మహిళ ఇందిరాగాంధీ లెక్క చేయలేదని వివరిం చారు. దేశమంతా యుద్ధం చేయండని మీ వెంట మేం ఉంటామంటే చేతులెత్తిసిన చరిత్ర మోడీదని అపహాస్యం చేశారు. ట్రంప్ చెప్పాడని యుద్ధం ఆపేసి దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని దుయ్యబట్టారు. తెలంగాణ బిసిలకు ఓ న్యాయం, బిహార్ బిసిలకు ఓ న్యాయమా, ఎందుకు గవర్నర్ న్యాయసమీక్షకు పంపారు రామచంద్రరావు ముందు తెలంగాణ బిసిలకు సమాధానం చెప్పు అని ఆయన ప్రశ్నించారు. రామచంద్రరావు ఎంత హడావిడి చేసినా తెలంగాణ ప్రజలు బిజెపి నమ్మరని ఆయన అన్నారు. కేంద్రంలో 400 సీట్లు గెలుస్తామని చివరకు 240 సీట్లకు పరిమిత మయ్యారని ఆయన విమర్శించారు. బిజెపి పని కేంద్రంలోనే అయిపోయింది ఇక తెలంగాణలో ఎవరు పట్టించుకోరని ఆయన అన్నారు.

# రేవంత్‌రెడ్డిపై కేసు దాఖలు చేసిన పిటిషనర్‌కు సుప్రీం అక్షింతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయి అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషనర్ పెద్దిరాజును ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపైనా పిటిషనర్ పెద్దిరాజు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. కాగా సోమవారం విచారణ సందర్భంగా పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ధర్మాసనం తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలుచేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ 4వారాలకు వాయిదా వేసింది.




సోమవారం ధర్నాచౌక్‌వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వివిధ బ్యాంకుల పెన్షనర్లు

# పెన్షన్ అప్‌డేషన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ నాయకులు డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** గత 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ అప్‌డేషన్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా బ్యాంక్ పెన్షనర్స్ అండ్ రిటైరీస్ కాన్‌ఫెడరేషన్ ఏ.పీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్‌బీఐ నుండి ఏ.రమేష్‌బాబు, సిండికేట్ బ్యాంకు నుంచి కే.సురేష్‌బాబు, ఇండియన్ బ్యాంకు నుంచి కే.సూర్యనారాయణమూర్తి, ఎస్‌బీహెచ్‌కు చెందిన ఎం.చక్రపాణి, రోహిణిరావు, ఉప్పు సుధాకర్, కెనరా బ్యాంక్ నుంచి సీఎస్ఆర్ ఆంజనేయులు, ఫెడరల్ బ్యాంకు నుంచి టివి సుబ్బారావు, సెంట్రల్ బ్యాంక్ నుంచి కే.మధుసూదన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ రిటైరయిన వారి కోసం 4.5 లక్షల కార్పస్ ఫండ్ అందుబాటులో ఉంది కాబట్టి, పెన్షన్ రెగ్యులేషన్ 35(1)లో పేర్కొన్న విధంగా పెన్షన్ అప్‌డేషన్ చేసినందువల్ల బ్యాంకులపై కానీ, ప్రభుత్వం పైన కానీ ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుననుసరించి, స్పెషల్ అలవెన్స్‌ను మూల వేతనంగా పరిగణించాలని, పదవీ విరమణ చేసిన వారి ఆరోగ్య భీమా ప్రీమియం మొత్తం బ్యాంకులే భరించాలని డిమాండ్ చేశారు.

# ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఎల్ఐసీ ఉద్యోగుల మద్దతు

**హైదరాబాద్ (ముషీరాబాద్),ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగుల సమ్మెలకు ఎల్ఐసీ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సోమవారం ఎల్ఐసీ, సికింద్రాబాద్ డివిజన్, ఐసీఈయూ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఐడీబీఐ ఉద్యోగుల ఒక్కరోజు సమ్మెకు సంఘీభావంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేంద్ర ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఐడీబీఐ బ్యాంకును ప్రైవేట్ పరం చేసే విధానాన్ని అన్ని ఉద్యోగ సంస్థలు ఖండిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసియూ అధ్యక్షులు ఎస్. గుణశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్.సి. అనూరాధ, చంద్రశేకర్, ప్రభాకర్, కౌశిక్, జావేద్, హిమబిందు పాల్గొన్నారు.

# ఐటిపి సేవలను ప్రారంభించిన పోస్టల్ శాఖ

**హైదరాబాద్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంట్ సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఐటిపి (ఇంటర్నేషనల్ ట్రాక్ ప్యాక్డ్ సర్వీసెస్) పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఈ సేవలతో ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో ఉండే భారతీయులతో పాటు ఆయా దేశాల్లో ఉండే వారికి వేగంగా సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ సేవలతో ఇకామర్స్ ఎగుమతిదారుల అవసరాలకు అనుగుణంగా, సరిహద్దు లావాదేవీల కోసం రూపొందించబడిన ఒక ప్రత్యేక పరిష్కారమని అదే సమయంలో వ్యక్తిగత కస్టమర్లకు కూడా సమానంగా తమ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. మొదటి దశలో చైనా, హాకాంగ్, జపాన్, మలేసియా, సింగపూర్, కెనడా, జర్మని, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో పాటు యుఎస్ఏ, గ్రేట్‌బ్రిట్ వంటి అగ్రదేశాలకు కూడా ఐటిపి సేవలు అందించవచ్చని తెలిపింది. ఈ సేవల్లో వెయిట్ లిమిట్ ఉటుందని, 2 కేజీల నుంచి 5కేజీల వరకు బరువుకు సంబంధించిన పార్సిల్స్ మాత్రమే అంగీకరించనున్నట్లు పేర్కొంది. తమ పార్సిల్స్‌లను ఎక్కడిక్కడే ట్రాక్ చేసుకునే సుదపాయం కూడా ఉంటుందని తెలిపింది. పార్సిల్ సర్వీసులను వేగవంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, తెలిపింది. ఈ సేవలను వినియోగించుకునేందుకు 18 శాతం జిఎస్టీ కూడా వసూలు చేస్తున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

# క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్

## 650 పాయింట్లకే పంట రుణం
## మూడేళ్ల రికవరీ ట్రాక్ తప్పనిసరి
## రైతులకు మంజూరు కాని లోన్లు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. పంటల పెట్టుబడులకు అవసరమైన రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. నిబంధనల పేరుతో కొర్రి వేసి రుణాలు ఇవ్వకుండా బ్యాంకులను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పంట రుణాలను మంజూరు చేయాలంటే సిబిఎల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిఐబిఐఎల్) స్కోరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. అందులో మంచి పాయింట్లు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు రైతాంగాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్త తున్నాయి. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 650 నుండి 700 పాయింట్లు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకు అధికా రులు చెబుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సిబిల్ స్కోర్‌తో ప్రధానంగా చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులు పంట రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తు న్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలా మందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది.

దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయిం చుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్టర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతులపేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారం తా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదే విధంగా ఈఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడి పోయింది.

దీంతో లక్ష లాదిమందిచిన్న, సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగాతేలారు. బంగారం తాక ట్టుపెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్‌పరిగణనలోకి తీసుకుంటుండడంతో రైతుల్లో కలవరం మొదలైంది.

# ప్రజాస్వామ్యానికి బ్యూరోక్రసీ కీలకం

## సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక అభ్యర్థులు: డిప్యూటీ సీఎం విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలనీ సూచించారు. హైదరాబాద్‌లో సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన 178 మందికి లక్ష రూపాయలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ వనరులు అతి ముఖ్యమైనవి, వాటిని సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారన్నారు. సివిల్స్ సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అలాగే సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయంతో పాటు, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా, వీరిలో 10 మంది సివిల్ సర్వీస్ కి ఎంపికయ్యారన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశ ముంటుందని తెలిపారు. నిబద్ధత సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, సింగరేణి సిఎండి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలుచెల్లించలేని స్థితిలో ప్రభుత్వం:ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహదీపట్నం), ఆగస్టు 11 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయలు కూడా చెల్లించలేని అసమర్థ పాలన కొనసాగుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఘాటుగా విమర్శించారు. ఇలాంటి అసమర్థ పాలన ఉన్నా ఒకటే, పోయినా ఒకటే అన్నారు. సోమవారం బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రైవేటు యూనివర్సిటీలలో బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణలో 14.లక్షల మంది కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలు ఏకంగా రూ.6.వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఉపయోగపడే ఈ స్కాలర్‌షిప్ విధానంను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. విద్య రాజ్యాంగబద్దమైన హక్కు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు లక్షల కోట్ల అప్పులు చేస్తూ, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్ బకాయిల కోసం ఎందుకు అప్పులు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20.నెలలవుతున్నా 20 రూపాయలు కూడా స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేయలే దన్నారు. బడ్జెట్ లో రూ.5.వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. స్కాలర్ షిప్‌లను విడుదల చేయకపోతే లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్కారు స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మంజూరు చేయాలని, లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో విద్యార్థి సంఘం నాయకులు నందగో పాల్, మణికంఠ, శివ, ప్రీతం, నిఖిల్, ధనూష్‌తో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# కెసిఆర్ కుటుంబం ఏ క్షుద్రపూజలు చేసిందో ఎస్‌ఎల్‌బిసి కూలింది

## ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో అరెస్టులు ఉంటాయనుకోవద్దు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని క్షుద్రపూజలు చేసినట్టున్నాడని అందుకే ఎస్.ఎల్.బి.సి కూలిపోయిందని రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన చెందారు. సోమవారం సచివాలయంలో విలేఖరులతో చిట్‌చాట్‌లో వెంకటరెడ్డి మాట్లాడుతూ మా జిల్లా మాజీ మంత్రికి షాబాద్‌లో 80 ఎకరాల ఫామ్ హౌస్ ఉందని ఆరోపించారు. బిఆర్‌ఎస్ అగ్రనేతల బినామీలు ఫోన్ ఎత్తడంలేదని అన్నారు. బిఆర్‌ఎస్‌లో వాళ్లకు వాళ్లే కొట్టుకుంటున్నారని ఆయన అన్నారు. నేను ఏడుసార్లు ఎన్నికల్లో పోటీచేసి ఆరుసార్లు గెలిచా అని ఆయన వివరించారు. నా అఫిడవిట్ లో ఎలాంటి తప్పులు లేవు. ఆంధ్రప్రదేశ్ రాజకీయం వేరు తెలంగాణలో రాజకీయం వేరు అని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను చూసి తెలంగాణలో అరెస్టులు ఉంటాయని అనుకోవద్దు అని ఆయన చెప్పారు. చింతల్ టూ హాయత్ నగర్ డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ధన్యవాదాలు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 96శాతం భూసేకరణ పూర్తిచేశాముఒక్క రీజినల్ రింగ్ రోడ్డుపైన 20నుంచి 30 మీటింగ్స్ పెట్టామని చెప్పారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఏ పార్టీ వారు అయినా అపాయింట్మెంట్ అడగ్గానే గడ్కరీ ఇస్తున్నారు. గతంలో ఆర్ అండ్ బి మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఢిల్లీ ఎక్కడ ఉందో తెలియదు. ప్రశాంత్ రెడ్డికి అధికారులు తెలియదు ఎవరూ తెలియదుసెక్రటేరియట్ కట్టి రూ.350 కోట్లు బకాయిలు మా మీద పెట్టారు. 32 జిల్లాల్లో కలెక్టర్ ఆఫీసులు కట్టామని బిఆర్‌ఎస్ గొప్పలు చెప్తుంది.

32 కలెక్టర్ ఆఫీసుల నిర్మాణానికి చేసిన అప్పులు ఇప్పుడు క్లియర్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరం చేశామని కెటిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారుకానీ ఉప్పల్ నుంచి నారపల్లి రోడ్డు 8కిలోమీటర్లు 2017 నుంచి ఇప్పటివరకు పూర్తికాలేదని అపహాస్యం చేశారు.

# ఫసల్ బీమాకు రూ.3,200 కోట్లు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివారజ్ చౌహాన్ దీనికి సంబంధించిన నిధులను సోమవారం విడుదల చేశారు. ఈ సారి మొత్తం రూ.3,200 కోట్లు 30 లక్షల మంది రైతులకు జమ చేస్తోంది. ఈపథకంలో అతిపెద్ద లబ్ధిదారులు మధ్యప్రదేశ్ రైతులే ఉన్నారు. వారికీ రూ.1,156 కోట్లు జమ చేసింది. అలాగే రాజస్థాన్ రైతులకు రూ.1,121 కోట్లు, ఛత్తీస్‌గఢ్ రైతులకు రూ.150 కోట్ల నిధులు విడుదలయ్యాయి. మిగతా రాష్ట్రాల రైతులకు కలిపి రూ.773 కోట్లు విడుదల చేసింది. కాగా వర్షాభావం, వరదలు, తుఫానులు, కరువు, తెగుళ్ల వంటి కారణాలతో పంటలు నష్టపోయినప్పుడు ఈ బీమా వర్తిస్తుంది. అంతేకాదు, పంట కోయగానే పొలంలో ఆరబెడుతున్న సమయంలో జరిగిన నష్టానికి కూడా ఈ పథకం రక్షణ ఇస్తుంది. అధికారులు నష్టాన్ని అంచనా వేసి, 15 రోజులలోపే క్లెయిమ్ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ఇక 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను ప్రారంభించింది. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు వంటి కారణాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ఆదుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ పథకంలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. ఖరీఫ్ పంటలకు కేవలం రూ.2, రబీ పంటలకు రూ.1.5 , వాణిజ్య పంటలకు రూ.5 మాత్రమే. మిగతా ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తాయి. దీని వల్ల రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది.

# 14 నుండి ఖనిజ బ్లాకుల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ఖనిజాల బ్లాక్‌ల క్వారీ రీజుల మంజూరుకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ రెండో విడత వేలానికి ఏర్పాట్లు చేస్తోంది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 34 చిన్న తరహా ఖనిజాల బ్లాక్‌ల లీజుకు వేలం జరగనుంది. ఈ నెల 14 నుండి 22వ తేదీ వరకూ ఈ రెండో విడత వేలం జరగనున్నాయి. వేలం ప్రక్రియ ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తవుతుందని గనులు, భూగర్భ శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి ఇప్పటికే గత నెల 17వ తేదీన నోటిఫికేషన్ సైతం విడుదల చేసింది. కాగా ఈ ఏడాది జరిగిన తొలివిడ వేలంలో దాదాపు 187.5 ఎకరాల విస్తీర్ణంలోని 256 ఖనిజాల బ్లాక్‌లను వేలం వేసింది. ఇందులో 19 బ్లాక్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 56 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.

# బియ్యం సేకరణకు ఒప్పుకోని ఎఫ్‌సిఐ

## గోదాములు ఖాళీగాలేవన్న సాకుతో తిప్పిపంపుతున్న సిఎంఆర్ బియ్యం

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తెలంగాణలో బియ్యం సేకరణకు మోకాలడ్డుపెడుతోంది. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ దిగుమతికి గోదాములు ఖాళీలేవని అధికారులు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన సిఎంఆర్ బియ్యం ఇచ్చేందుకు దిగుమతి కావటం లేదు. మిల్లుల ఆవరణలో ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే నాణ్యత తగ్గుతుంది. నిల్వలు వెనక్కి తీసుకోవాలని అధికారులపై మిల్లర్లు ఇప్పుడు ఒత్తిడి పెంచుతున్నారు. లేదా వెంటనే బియ్యం దిగుమతి చేసుకోవాలి. ఎఫ్‌సిఐ తెలంగాణలో తన సొంత గోదాములతోపాటు ఎస్‌డబ్ల్యుసి, సెంట్రల్ వేర్‌హౌజ్‌గిడ్డంగులు ఇతర ప్రైవేటు అద్దెగిడ్డంగుల్లో సుమారు ఇప్పటికే 22లక్షలమెట్రిక్‌టన్నుల ధాన్యం నిల్వ చేశామని ఇక తెలంగాణలో మిల్లర్ల నుంచి ధాన్యం కొనుగోలు చేయలేమని చేతులు ఎత్తేయడంతో రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు, రాష్ట్రప్రభుత్వం గగ్గోలు పడుతోన్నది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లుల్లో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పౌరసరఫరాల సంస్థ గోదాములు బియ్యం బస్తాలతో పూర్తిగా నిండిపోయాయి. ఎఫ్‌సిఐ తెలంగాణ బాయిల్డ్ రైస్‌ను సేకరించకుండా ఉండటానికే ఇక్కడి గోదాముల్లో నిండిన స్టాక్‌ను ఇతర ప్రాంతాలకు తరలించడంలేదని కొంత మంది రైస్‌మిల్లర్లు ఆరోపిస్తున్నారు. కేంద్రప్రభుత్వరంగ సంస్థ ఎఫ్‌సిఐ సిఎంఆర్ బియ్యం సేకరణ చేయకుండా ఉండేందుకు మే31తో ముగి సిన గడువును ఉద్దేశ్యపూర్వకంగా పెంచడంలేదని తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి గడచిన మే 31వ తేదీతో సిఎంఆర్ బియ్యం అప్పగించే గడువు ముగి సింది. ఇంకా మిల్లర్లు రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం ఖరీఫ్ బియ్యం అప్పగించాలి. కేంద్రం ఇప్పటివరకు గడువు పొడిగించలేదు. దీంతో గత ఖరీఫ్ సీజన్ కు సంబం ధించిన బియ్యం దిగుమతి చేసుకునే అవకాశం లేదు. ఇక రబీకి సంబంధించిన బియ్యం అప్పగించేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నా గోదాములు ఖాళీ లేవు. ఎఫ్‌సిఐకి తెలంగాణ వ్యాప్తంగా ఆరు నుంచి ఏడు లక్షల మె.ట ఆహార ఉత్పత్తులను నిల్వచేసే సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు పరిమితమైన స్థాయిలోనే ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగి ఉంది. మిర్యాలగూడలో 90వేల మె.టన్నులు, నల్లగొడలలో 60వేల మె.ట. చర్లపల్లిలో లక్షా 25వేలమె.ట. నసత్‌నగర్‌లో 65వేలమె.ట, వరంగల్‌లో 1,10,000 మె.ట, జమ్మికుంటలో 62వేలమె.ట, పెద్దపల్లిలో 16వేలమె.ట. మంచిర్యాలలో 30వేల మె.ట సామర్థ్యం కలిగిన సొంత గిడ్డంగులు ఉన్నాయి. సొంతగిడ్డంగులతో పాటు అద్దెగిడ్డంగులలో రాష్ట్రవాప్తంగా సరుకు నింపి ఉంచారు. ఆ సరుకు ఉండగా మేం వేరే సరుకు తీసుకోమని ఎఫ్‌సిఐ అధికారులు పంపుతున్నారు. మిల్లర్లు మాత్రం ఎఫ్‌సిఐ ప్రతి నిల్వలను లాట్లుగా చేసి నిల్వచేస్తారని ఒక్కోలాటులో రెండు నుంచి మూడు ఎస్‌కెల బియ్యం ఖాళీలు ఉన్నప్పటికి లాట్లు అన్ని నిండి ఉన్నాయని చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆరు ఎస్‌కెల బియ్యం నిల్వ చేస్తే ఒక లాటుగా చూపుతారు. ఎస్‌కెకు 290మె.ట బియ్యం ఉంటాయి. బాయిల్డ్ రైస్‌ను తెలంగాణ నుంచి సేకరణ చేయవద్దనే ఇక్కడి సరుకు పొరుగు రాష్ట్రాలకు పంపడంలేదని తెలుస్తోంది. అదే విధంగా మహారాష్ట్ర, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో తమిళనాడు, కేరళలో వరిపంట దిగుబడి పెరడంతో తెలంగాణ బాయిల్డ్‌రైస్‌కు దేశంలో డిమాండ్ తగ్గింది. దీనితో సిఎంఆర్ బియ్యం సేకరణ గడువు ముగిసినా మళ్లీ పెంచకుండా బియ్యం తీసుకోకుండా మోకాలడ్డు పెడుతున్నారని వ్యాపారులు అంటున్నారు.



ఆట

# ప్రపంచ క్రీడల్లో.. స్వర్ణ పోరుకు నమ్రతా

## భారత్‌కు తొలి వుషు పతకం ఖాయం




న్యూఢిల్లీ: ప్రపంచ క్రీడలు-2025లో మహిళల సాండా 52 కిలోల విభాగంలో భారత్‌కు చెందిన నమ్రతా బాత్రా ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. చైనాలోని చెంగ్డులో సోమవారం జరిగిన టోర్నీలో నమ్రత ఫిలిప్పీన్స్‌కు చెందిన క్రిజాన్ ఫెయిత్ కొల్లాడోను 2-0 తేడాతో ఓడించి, వుషు క్రీడలో భారతదేశానికి తొలి ప్రపంచ క్రీడల పతకాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో, నమ్రత కనీసం ఒక రజతం అయినా గెలుచుకుంటుంది. ఫైనల్స్‌కు చేరుకోవడంతో మంగళవారం స్వర్ణం కోసం పోరాడుతుంది. ఆమె ఫైనల్లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందిన మెంగ్యూ చెన్‌తో తలపడనుంది. గత నెలలో జరిగిన మాస్కో స్టార్ ఇంటర్నేషనల్ వుషు ఛాంపియన్‌షిప్‌లో నమ్రతా బాత్రా స్వర్ణం సాధించింది. అంతకు ముందు పురుషుల కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రిషబ్ యాదవ్ కాంస్యం సాధించి, ఈ క్రీడల్లో భారతదేశానికి తొలి వ్యక్తిగత పతకం సాధించాడు.

### ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్‌కు కాంస్య పతకం

## ఆరో స్థానంలో పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** అండర్20 ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళలు కాంస్య పతకం గెలుచుకున్నారు. పురుషుల విభాగం అండర్ 20లో భారత జట్టు ఆరో స్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కాంస్య పతక పోరులో భూమిక శుక్లా నేతృత్వంలోని భారత మహిళల జట్టు 12-5 తేడాతో ఉజ్బెకిస్తాన్‌ను ఓడించింది. సెమీఫైనల్లో చైనా చేతిలో 7-28 తేడాతో ఓడిపోయిన భారత్, కాంస్య పతక పోరులోకి అడుగుపెట్టింది. అంతకుముందు, భారత మహిళల జట్టు మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒక ఓటమితో పూల్ డిలో రెండవ స్థానంలో నిలిచింది. కజకిస్తాన్ (17-10), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (31-7) లను ఓడించారు. అదే సమయంలో పూల్ మ్యాచ్‌లలో హాంకాంగ్ చేతిలో 7-31 తేడాతో ఓడిపోయారు.



టోర్నమెంట్‌లో భారతదేశం తరపున స్టార్ ప్లేయర్‌గా కెప్టెన్ శుక్లా నిలిచింది. కాగా భారత పురుషుల జట్టు ఈ పోటీలో ఆరో స్థానంలో నిలిచింది. ఐదవ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేతిలో 19-21 తేడాతో ఓడిపోయింది. అంతకుముందు ఐదవ, ఎనిమిదవ స్థానం వర్గీకరణ మ్యాచ్‌లో కజకిస్తాన్‌ను 24-19 తేడాతో ఓడించి ఐదవ స్థానం కోసం పోరాడే హక్కులను పొందారు. సుమిత్ కుమార్ రాయ్ నేతృత్వంలోని భారత పురుషుల జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క విజయం, రెండు ఓటములతో పూల్ ఎ లో మూడవ స్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో నాలుగు ప్రయత్నాలు చేసిన గోల్డాన్ కుమార్ భారతదేశం తరపున అత్యుత్తమ ప్రదర్శనకారుడిగా నిలిచాడు.




### రోహిత్, కోహ్లీకి

# బిగ్ షాక్

## వన్డే భవిష్యత్ ప్రశ్నార్థకం

## ప్రపంచకప్‌కు కండిషన్లు అప్లై

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెట్‌దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చినతర్వాత వారిద్దరూ వన్డేల్లో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వన్డే ప్రపంచ కప్‌లో ఆడదామని ఎదురు చూస్తున్న రోహిత్, కోహ్లీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో షాక్‌ఇచ్చింది. 2027 ప్రపంచకప్ ఆడాలంటే రోహిత్,కోహ్లీ తప్పకుండా దేశవాళీక్రికెట్ ఆడాలని షరతు పెట్టినట్లు తెలుస్తోంది. వన్డే జట్టులో తామిద్దరూ ఆడాలంటే తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలంటూ సెలక్టర్లు సూచించినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో ప్రారంభం కానున్న విజయ్ హాజారే ట్రోఫీ(దేశవాళీవన్డేటోర్నీ)లో కోహ్లీ, రోహిత్ తప్పకపాల్గొనాలి. ఈటోర్నీలో ఆడకపోతే టీమ్‌ఇండియాలోకి రావడానికి అవకాశాలు మూసుకుపోయినట్లే.ఇప్పటికే వీరిద్దరూ టెస్టులు, టీ20లకు దూరమవ్వడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ గణనీయంగా తగ్గనుంది. ఈ క్రమంలో వారిద్దరి ఫిట్‌నెస్, ఫామ్‌ను అంచనా కోసం దేశవాళీ క్రికెట్ తప్పనిసరి అని సెలక్టర్లు భావిస్తున్నారు. ఇటీవలే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌లో ఒకరు మాట్లాడుతూ "2027 వరల్డ్ కప్ కోసం మేము రూపొందిస్తున్న ప్రణాళికల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు" అని వ్యాఖ్యానించారు. అయితే ఇటీవలే జరిగిన ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పాల్గొనేందుకు సిద్ధమైనా, వారిద్దరినీ జట్టులో నుంచి తప్పిస్తున్నట్లు సెలక్టర్లు ముందే తెలియజేసిన తరుణంలో వారిద్దరూ టెస్టులనుంచి తప్పుకోవాల్సి వచ్చింది.తాజాగా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విజయవంతం అవ్వడం, జట్టులో కుర్రాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో వన్డేటీమ్‌లోనూ మార్పులకు ఇదే కీలకమైన సమయమని సెలక్టర్లు నమ్ముతున్నారు.గిల్‌ను భవిష్యత్తులో అన్ని ఫార్మాట్లకు సారథిగా చేయాలనే ఆలోచన కూడాఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ కోహ్లీకి, రోహిత్‌కి చివరిది కానున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారు దేశవాళీ క్రికెట్‌కు తిరిగి రావడం అసాధ్యమనేది స్పష్టమవుతోంది.

# హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ గ్రూప్ సూపర్ చార్జర్స్ ఓటమి

## 5 వికెట్ల తేడాతో ట్రెండ్ రాకెట్స్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్-2025లో కావ్యా మారన్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ తొలి ఓటమిని ఎదుర్కొంది. ట్రెంట్ రాకెట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సూపర్ ఛార్జర్స్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ ఛార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (45), గ్రహం క్లార్క్ (36) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, మిగలిన ఆటగాళ్లలో మాథ్యూ పాట్స్ (12 నాటౌట్), మొహమ్మద్ అమిర్ (11 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జాక్ క్రాలే (2), డేవిడ్ మలాన్ (4), మైఖేల్ పెప్పర్ (6), డాన్ లారెన్స్ (2), ఇమాద్ వసీం (0), టామ్ లాస్ (4), ఆదిల్ రషీద్ (0) దారుణంగా విఫలమయ్యారు. ట్రెంట్ రాకెట్స్ బౌలర్లలో అకీల్ హొసేన్, సామ్ కుక్, రెహాన్ అహ్మద్, మార్కస్ స్టోయినిస్ తలో 2 వికెట్లు తీయగా, ఫెర్గూసన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన రాకెట్స్ 96 బంతుల్లో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. టామ్ బాంటన్ (37), రెహాన్ అహ్మద్ (31)తో రాణించి రాకెట్స్‌ను గెలిపించారు. మిగిలన ఆటగాళ్లలో జో రూట్ 20, మ్యాక్స్ హోల్డన్ 8, మార్కస్ స్టోయినిస్ 8 (నాటౌట్), ఆడమ్ హోస్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం 3, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీశారు.



# పాకిస్థాన్‌కు పరాభవం

## 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విక్టరీ

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసింది. ట్రినిడాడ్‌లో సోమవారం జరిగిన రెండవ వన్డే మ్యాచ్ వర్షం కారణంగా కుదించబడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పాక్‌ను ఓడించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 33.2 ఓవర్లలో 184/5 స్కోరు చేసింది. వర్షం అంతరాయంతో పాక్ ఇన్నింగ్స్ 37 ఓవర్లలో 171/7తో ముగిసిన తర్వాత, డక్‌వర్త్ లూయిస్ సెర్న్ పద్ధతి ప్రకారం ఆతిథ్య జట్టు 35 ఓవర్లలో 181 పరుగుల సవరించిన లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్ ఏడు ఓవర్లలో 3/23 వికెట్లు తీసుకున్నాడు. 18 ఓవర్ల తర్వాత 101-3తో ఉన్న వెస్టిండీస్ 24 ఓవర్లలో 111-5కి పడిపోయింది. రూథర్‌ఫోర్డ్ 33 బంతుల్లో మూడు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. చేజ్, గ్రీవ్స్ (31 బంతుల్లో 26) ఆరో వికెట్‌కు 77 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాగా వెస్టిండీస్ ముందుగా బౌలింగ్ ఎంచుకోగా హసన్ నవాజ్ పాకిస్తాన్ తరఫున కీలక పాత్ర పోషించాడు. వన్డే ఓపెనర్‌లో 63 పరుగులతో అజేయంగా నిలిచిన తర్వాత 30 బంతుల్లో 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకు ముందు హసన్ ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు ఉన్నాయి. వాటిలో 2 వర్షం తర్వాత పాక్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఉన్నాయి. హుస్సేన్ 32 బంతుల్లో 31 పరుగులు చేశాడు. కానీ మిగిలిన పాక్ బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 16 పరుగులు చేసి గుడకేష్ మోటీ చేతిలో ఎల్‌బిడబ్ల్యూగా చిక్కుకున్నాడు. అంతకు ముందు జరిగిన తొలి వన్డేలో పాకిస్తాన్ ఐదు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది.





# వాణిజ్యం

### భారతీయ కరెన్సీల్లోనే

# అంతర్జాతీయ చెల్లింపులు!

## సర్క్యులర్ జారీచేసిన రిజర్వు బ్యాంకు

**ముంబయి, ఆగస్టు 11:** డాలర్‌ను బలహీనపరిస్తే ఉపేక్షించదిలేదంటూ ట్రంప్ హెచ్చరికలు చేస్తున్న వేళ ఆర్‌బిఐ కీలక నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీల్లో భారతీయ కరెన్సీల్లోనే చెల్లింపులు ప్రోత్సహించేందుకు తమ ముందస్తు అనుమతి లేకుండానే భారత అధీకృత బ్యాంకులు విదేశా బ్యాంకుల్లో స్పెషల్‌రూపీ వ్రాస్ట్రో ఖాతాలను ప్రారంభించవచ్చని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సర్క్యులర్‌కూడా జారీచేసింది.



రూపాయి కరెన్సీలో వాణిజ్యలావాదేవీల సెటిల్మెంట్‌ను వేగవంతంచేసేందుకు ఆర్‌బిఐ ఈ ఆదేశాలు జారీచేసింది. ఈ అంశంపై గతంలో జారీచేసిన మార్గదర్శకాలకు తాజా ఆదేశాలు పొడిగింపు అని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా మార్గదర్శకాలప్రకారం ఇకపై ఎగుమతి దిగుమతులకు చెల్లింపులను రూపాయిల్లోచేయడం సులువవుతుంది. దేశాలమధ్య కరెన్సీ ఎక్స్ఛేంజి రేటు మార్కెట్ పరిస్థితులను అనుసరించి నిర్ణయిస్తారు. గతంలో బ్యాంకులు ఆర్‌బిఐనుంచి ముందుగా అనుమతులు తీసుకున్నాకే వాస్ట్రో ఖాతాలు ప్రారంభించాల్సి వచ్చేది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈవిధానాన్ని ఆర్బీఐ ఇపుడు సవరించింది. చైనా రష్యాలు ఇప్పటికే తమ దేశ కరెన్సీలతో వాణిజ్య లావాదేవీలుచేస్తున్నాయి. బ్రిక్స్‌కూటమి దేశాలకోసం ఒక ఉమ్మడి కరెన్సీ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిపైనే ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. బ్రిక్స్ ప్రత్యేకకరెన్సీ తెస్తే ఆదేశాల దిగుమతులపై 100శాతం సుంకాలు విధిస్తామని ట్రంప ప్రకటించారు. రష్యాచమురు కొంటున్నదని భారత్‌పై ఏకంగా సుంకాలను 50శాతానికి పెంచినసంగతి తెలిసిందే.



# కనీస నిల్వలపై బ్యాంకులదే విచక్షణాధికారం

## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

**ముంబయి, ఆగస్టు 11:** బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వుబ్యాంక్ గవర్నర్‌సంజయ్ మల్హోత్రా స్పందించారు. కనీస నిల్వ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. ఆర్బీఐ నియంత్రణ ఏదీ ఉండదని అన్నారు. కనిసనిల్వ పరిమితిని ఐసిఐసిఐబ్యాంకు గరిష్టంగా 50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే.

దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నవేళ గుజరాత్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ గవర్నర్ కనీస సగటు బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనేది ఆర్‌బిఐ బ్యాంకులకే వదిలేసిందన్నారు.

కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తే మరికొన్ని రూ.2వేలు కొన్ని కనీస నిల్వ నిబంధనను ఎత్తివేసాయన్నారు. ఈ అంశం ఆర్బీఐ పరిధిలోనికి రాదని సంజయ్‌మల్హోత్రా తెలిపారు. పదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాథరుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు తొలగించాయి. ఐసిఐసిఐబ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వమొత్తం భారీగాపెంచేసింది. 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచినవారికే ఇది వర్తించనున్నది. మెట్రో అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదారులు కనీసం రూ.50వేలు నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10వేలుగా ఉండేది.

ఇపుడు ఐదురెట్లుపెంచింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వమొత్తం రూ.5వేలనుంచి రూ.25వేలు, గ్రామీణ ఖాతాదారులకు రూ.2500 నుంచి రూ.10వేలవరకూ సవరించింది. కనీస నిల్వలేనిపక్షంలో ఛార్జీలు నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై ఆరుశాతం లేదా రూ.500 ఏది తక్కువయితే అది చెల్లించాలని ఐసిఐసిఐ బ్యాంకుప్రకటించింది.


# నోయిడాలో టెస్లా రెండో షోరూమ్!




**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** అమెరికాకుచెందిన ఎలక్ట్రిక్‌కార్ల తయారీసంస్థ టెస్లా భారత్‌లోమరో షోరూం తెరిచింది. దేశరాజధాని ఢిల్లీలోని ఏరోసిటీ, వరల్డ్‌మార్క్2లో తన రెండోషోరూమ్ సోమవారం ప్రారంభించింది. 8200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తషోరూమ్‌నుఅ ందుబాటులోకి తెచ్చారు. ఈ షోరూమ్‌కు సమీపంలోనే విమానాశ్రయం,రాయబార కార్యాలయాలు, కార్పొరేట్ ఆఫీసులు ఉండటంతో ఎక్కువమంది కస్టమర్లకు చేరువకావచ్చని కంపెనీ అంచనావేస్తోంది. కస్టమలర్లకు అనుకూలమైన ప్రదేశంలో ఉండటంవల్ల టేస్లాబేస్‌మెంట్ పార్కింగ్‌లో నాలుగు వి4 సూపర్‌ఛార్జర్లను ఏర్పాటుచేసింది. సాకేత్ నోయిడా ఆరిజన్ తదితర ప్రాంతాల్లో ఈసూరన ఛజాజర్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ముంబయిలో తొలిషోరూమ్ షురూచేసిన టెస్లా మొదటిసూపర్ ఛార్జర్‌స్టేషన్‌కూడా ప్రారంభించింది. హైదరాబాద్;పూణె, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ వంటి ఎనిమిది నగరాల్లోను ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తుంది. వి4 సూపర్‌ఛార్జర్ అనేది డీసీ ఛార్జింగ్ సదుపాయంతో వస్తుంది. ఇక్కడ కారుకు ఛార్జింగ్‌చేయడానికి కిలోవాట్‌కు రూ.24 వసూలుచేస్తారు. 11 కిలోవాట్‌స్పీడ్ ఉన్న ఏసీ చార్జింగ్‌కు కిలోవాట్‌ధర రూ.11గా నిర్ణయించారు. ఈ వి4 సూపర్‌ఛార్జర్ కొత్తగా లాంచ్‌చేసిన టెస్లా మోడల్ వైకారుకు కేవలం 15నిమిషాలపాటుఛార్జిచేస్తే 267 కిలోమీటర్లు వెళ్లవచ్చు. రెండు వేరియంట్లు భారత్ మార్కెట్‌కు తెచ్చిన టెస్లా ప్రారంభ ధర 59.89 లక్షలు, లాంగ్‌రేంజ్ మోడల్‌ధర రూ.67.89 లక్షలుగా కంపెనీ వెల్లడించింది. ఒక్కసారి ఛార్జింగ్‌చేస్తే 500 నుంచి 600 కిలోమీటర్లవరకూ వెళ్లేవీలుంటుంది.

# చైనాచిప్స్ ఎగుమతుల్లో అమెరికాకు లాభాల వాటా!

## ఎన్విడియా, ఎఎండి కంపెనీలతో అమెరికా ఒప్పందం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికానుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్‌చిప్‌లను ఎగుమతిచేసే పరంగా మరో ముందుడుగువేసింది.చైనా విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు వాటా చెల్లించేందుకు అమెరికన్ చిప్ కంపెనీలు ఎన్విడియా, ఎఎండిలు అంగీకరించాయి. దీనితో చిప్ ఎగుమతులు మళ్లీ ప్రారంభం అవుతునానయి. భనరదతా కారణాలుచూపిస్తూ చిప్ ఎగుమతులు అమెరికా నిలిపివేసింది. ప్రతిగా చైనా అరుదైన ఖనిజాల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఈక్రమంలో లాభాల్లో వాటాతీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికాప్రభుత్వం అంగీకరించింది. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతిచేయడంపై అమెరికా బైడెన్ హయాంలో ఆంక్షలు విధించింది.చైనా మార్కెట్‌కోసం ఎన్విడియా అత్యాధునికి హెచ్20 చిప్‌లు రూపొందించింది. ట్రంప్ వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంవల్ల ఎగుమతులు నిలిపివేసారు. దీనితోచైనాలో ఎన్విడియా విక్రయించే హెచ్20 ఎఐచిప్స్ ఎఎండి విక్రయించే ఎంఐ 308 చిప్స్‌పై వచ్చేలాభాల్లో 15శాతం వాటాను అమెరికాకు చెల్లించేందుకు అంగీకరించాయి. చైనాకు చిప్‌లు ఎగుమతిచేసేందుక లైసెన్స్‌పొందిన ఉత్పత్తులకు మాత్రమే లాభాల్లో వాటాచెల్లించేవిధంగా ఇరుకంపెనీలు ఒప్పందంచేసాయి. రెండు కంపెనీలు తమ సేల్‌రికార్డులుభద్రపరచడంతోపాటు వాటిని అమెరికా అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మొత్తం చిప్ రీసెర్చి టెక్నాలజీ సెక్యూరిటీకి వినియోగిస్తారు. అత్యాదునికచిప్‌లను చైనా మిలిటరీ అవసరాలకు వినియోగిస్తుందన్న భయం అమెరికాను వెంటాడుతోంది. అందుకే ఆంక్షలు విధించింది. మరోవైపు రెండుదేశాలమధ్య ట్యారిఫ్ వార్‌కు 90 రోజులు బ్రేక్ పడింది. అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు సడలించగాచిప్ ఎగుమతులకు ట్రంప్ సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. పిఎస్‌యు బ్యాంకులు, ఆటో, రియాల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్, ఎస్‌బిఐ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 750కిపైగా పాయింట్లు లాభపడగా నిఫ్టీ 200 పాయింట్ల లాభంతో మళ్లీ 25,550 ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. సెన్సెక్స్ ఉదయం 79,885.36 పాయింట్లవద్ద స్వల్పలాభాల్లోప్రారంభం కాగా క్రమంగా భారీ లాభాల్లోకి మళ్లింది. ఇంట్రాడేలో 80,636.05 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకిన సూచీ చివరికి 746.29 పాయింట్ల లాభంతో 80,604.08వద్ద ముగిసింది. నిఫ్టీ 221.75 పాయింట్ల లాభంతో 24,585.05 వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువ 87.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, భారతీయ ఎయిర్‌టెల్, మారుసుజుకి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లోముగిసాయి. టాటా మోటార్స్, ఎటెర్నల్, ట్రెంట్ ఎస్‌బిఐ అల్ట్రాటెక్‌సిమెంట్‌షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 66 డాలర్లవద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 3362.26 డాలర్లవద్దకొనసాగింది.



# రూ.18వేల కోట్ల ఎఫ్‌పిఐల విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** అమెరికా భారత్ వాణిజ్య ఉద్రిక్తతలు ఈక్విటీలపై ప్రభావంపడుతున్నాయి. కార్పొరేట్‌ఫలితాలుకూడా నిరాశకలిగిస్తున్నాయి. తొలిత్రైమాసికంలో కంపెనీలు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ఫారెక్స్ మార్కెట్‌లోరూపాయి క్షీణించడం వంటి పరిణామాలు విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లను నిధుల విత్‌డ్రాకు పురిగొలుపుతోంది. ఫలితంగా ఎఫ్‌పిఐలు ఆగస్టునెలలో ఇప్పటివరకూ అంటే కేవలం ఆరుట్రేడింగ్ సెషన్లలో రూ.18వేలకోట్లమేరకు ఈక్విటీలు విక్రయించారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకూ తరలించుకుపోయిన నిధులు పరిమాణం రూ.1.13 లక్షలకోట్లకు చేరింది.

డిపాజిటరీలవద్ద ఉన్న సమాచారం ప్రకారం జులై నెలలో ఇన్వెస్టర్లు నికరంగా రూ.17,741 కోట్లు విత్‌డ్రాచేసారు. ఈనెల 8 తేదీనాటికే నికరంగా రూ.17,924 కోట్లువిత్‌డ్రాచేసారు. మార్చినుంచి జూన్‌నెలలమధ్యకాలంలో వారు రూ.38,673 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతంఎ ఫ్‌పిఐల సెంటిమెంట్ చాలా బలహీనంగా ఉంది. వారు ఏమాత్రం రిస్క్‌భరించేస్థితిలో లేరని ఏంజెల్‌వన్ సీనియర్ ఫండమెంటల్ ఆర్థికవేత్త వకర్‌జావేద్‌ఖాన్ అన్నారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా 50శాతం సుంకాలు విధించడం సెంటిమెంట్‌పై ప్రభావం చూపిందనప్నారు. అమెరికా ట్రెజరీ రాబడులు మెరుగుపడటం విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోందని ఖాన్ వెల్లడించారు. ఈపరిస్థితుల్లోనే భారత్‌పే పబ్లిక్ ఇష్యూను వాయిదావేసింది. 19న రెండు కంపెనీలు ఐపిఓలు జారీచేస్తున్నాయి. షిప్పింగ్, లాజిస్టిక్ సొల్యూషన్లు అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, సూపర్‌మార్కెట్ రిటైల్ ఈనెల 19న పబ్లిక్ ఇష్యూలు జారీచేయనున్నాయి. 21న రెండు ఇష్యూలు ముగుస్తాయి. ఇష్యూలో ధరల శ్రేణిని రెండుకంపెనీలు నిర్ణయించనున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.